بِسۡمِ اللّٰہِ الرَّحۡمٰنِ الرَّحِیۡمِ　　نَحۡمَدُہٗ وَنُصَلِّیۡ عَلٰی رَسُوۡلِہِ الۡکَرِیۡمِ　　وَعَلٰی عَبۡدِہِ الۡمَسِیۡحِ الۡمَوۡعُوۡدِ

وَلَقَدۡ نَصَرَکُمُ اللّٰہُ بِبَدۡرٍ وَّاَنۡتُمۡ اَذِلَّۃٌ

బదర్

(Telugu)వార పత్రిక ఖాదియాన్

Weekly BADAR Qadian

సంపుటి: 11　　www.akhbarbadr.in　　సంచిక: 19-20

సంపాదకులు: హాఫిజ్ సయ్యద్ రసూల్ నియాజ్,
ఉపసంపాదకులు: ముహమ్మద్ అక్బర్.

## పవిత్ర ఖుర్ఆన్ బోధనలు

وَعَدَ اللّٰہُ الَّذِیۡنَ اٰمَنُوۡا مِنۡکُمۡ وَ عَمِلُوا الصّٰلِحٰتِ لَیَسۡتَخۡلِفَنَّہُمۡ فِی الۡاَرۡضِ کَمَا اسۡتَخۡلَفَ الَّذِیۡنَ مِنۡ قَبۡلِہِمۡ ۪ وَ لَیُمَکِّنَنَّ لَہُمۡ دِیۡنَہُمُ الَّذِی ارۡتَضٰی لَہُمۡ وَ لَیُبَدِّلَنَّہُمۡ مِّنۡۢ بَعۡدِ خَوۡفِہِمۡ اَمۡنًا ؕ یَعۡبُدُوۡنَنِیۡ لَا یُشۡرِکُوۡنَ بِیۡ شَیۡئًا ؕ وَ مَنۡ کَفَرَ بَعۡدَ ذٰلِکَ فَاُولٰٓئِکَ ہُمُ الۡفٰسِقُوۡنَ

అనువాదం: మీలో విశ్వాసము నవలంభించి సత్కర్మలు చేయువారితో అల్లాహ్ ఇట్లు ధృడ వాగ్ధానము చేసియున్నాడు. వారికి పూర్వమున్న వారిలో నుండి ఉత్తరాధి కారులుగా (ఖలీఫా) చేసినట్లు వారిని తప్పక భూమిపై అతడు ఉత్తరాధి కారులు గా చేయును. వారి కొరకు అల్లాహ్ వారి ధర్మముగా ఎన్నుకొనిన దానిని తప్పక వైభవము నొసంగెను. వారి భయస్థితి తరువాత తప్పక వారిని శాంతియుత స్థితి లో మార్చి వేయును. వారు నన్ను ఆరాధిం తురు. నాకు ఎవరిని భాగస్వామిగా చేయరు. దీని తరువాత కూడ ఎవరైన కృతఘ్నత తెల్పినచో వీరే అవిధేయత తెల్పువారు. (అన్నూర్ :56)

తేది: 07-14 మే 2026 క్రీ, శ. 07-14 హిజ్రత్ 1405 హి, శ. 19-26 జుల్ ఖాయిదా 1447 హి,ఖ.

ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ప్రవచనాలు:

# ప్రవక్తుత్వ విధానంలో ఖిలాఫత్ పరంపర.

عَنۡ حُذَیۡفَةَ رَضِیَ اللّٰہُ عَنۡہُ قَالَ: قَالَ رَسُوۡلُ اللّٰہِ صَلَّی اللّٰہُ عَلَیۡہِ وَسَلَّمَ تَکُوۡنُ النُّبُوَّةُ فِیۡکُمۡ مَاشَآءَ اللّٰہُ اَنۡ تَکُوۡنَ ثُمَّ یَرۡفَعُہَا اللّٰہُ تَعَالٰی ثُمَّ تَکُوۡنُ خِلَافَةٌ عَلٰی مِنۡہَاجِ النُّبُوَّةِ مَاشَآءَ اللّٰہُ اَنۡ تَکُوۡنَ ثُمَّ یَرۡفَعُہَا اللّٰہُ تَعَالٰی ثُمَّ تَکُوۡنُ مُلۡکًا عَاضًّا فَتَکُوۡنُ مَاشَآءَ اللّٰہُ اَنۡ تَکُوۡنَ ثُمَّ یَرۡفَعُہَا اللّٰہُ تَعَالٰی ثُمَّ تَکُوۡنُ مُلۡکًا جَبۡرِیَّةً فَیَکُوۡنُ مَاشَآءَ اللّٰہُ اَنۡ تَکُوۡنَ ثُمَّ یَرۡفَعُہَا اللّٰہُ تَعَالٰی ثُمَّ تَکُوۡنُ خِلَافَةٌ عَلٰی مِنۡہَاجِ النُّبُوَّةِ ثُمَّ سَکَتَ۔

(مسند احمد بن حنبل جلد 4 صفحہ 273۔ مشکوۃ باب الانذار والتحذیر)

అనువాదం: హజ్రత్ హుజైఫా రజియల్లాహు అన్హు ఇలా పేర్కొన్నారు. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా తెలిపారు. అల్లాహ్ కోరుకున్నంత కాలం మీలో ప్రవక్తుత్వం కొనసాగుతుంది. ఆ తరువాత అతడు దానిని తీసివేయును. ఆపై ప్రవక్తుత్వ మార్గంలో కొనసాగునట్టి ఖిలాఫత్ వ్యవస్థను ప్రారంభించును. అల్లాహ్ కోరినప్పుడు అట్టి అనుగ్రహంను కూడ తీసుకొనును. ఆ తరువాత బాధించునట్టి రాజుల పరంపర కొనసాగును. అల్లాహ్ కోరునంత కాలం ఈ పరంపర కొనసాగును. ఈ కాలం ముగిసిన తరువాత ఇంతకు మించి దౌర్జన్యం చేయునట్టి రాజుల కాలం ప్రారంభమవును. అల్లాహ్ కోరునంత కాలం ఈ పాలన కొనసాగును. ఆ తరువాత అతడు ఇట్టి దౌర్జన్యపూరిత పాలనను అంతమొందించును. ఆ తరువాత మరల ప్రవక్తుత్వ మార్గంలో కొనసాగునట్టి ఖిలాఫత్ వ్యవస్థ ప్రారంభించబడును. ఇలా తెల్పిన తరువాత ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం మౌనంగా ఉండిపోయారు.

ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారు హజ్రత్ హుజైఫా బిన్ యమాన్ రజియల్లాహ్ అన్హును ఉద్దేశించి ఇలా తెలిపారు:

اِنۡ رَاَیۡتَ یَوۡمَئِذٍ خَلِیۡفَةَ اللّٰہِ فِی الۡاَرۡضِ فَالۡزَمۡہُ وَاِنۡ نُہِکَ جِسۡمَکَ وَاُخِذَ مَالُکَ۔

అనగా: ఒకవేళ నీవు అల్లాహ్ ఖలీఫాను ఈ భూమండలంపై చూసినట్లయితే వారితో పటిష్టమైన అనుబంధాన్ని పెంచుకొనుము. ఇందుకై నీ శరీరంను కుల్లపొడిచిన, నీ సంపదను దోచుకున్న (అనుబంధాన్ని తెంచుకోకుము).

(ముస్నద్ అహ్మద్ బిన్ హంబల్, హుజైఫా బిన్ యమాన్, హదీస్ 22916)

## “మీరు రెండవ శక్తిని చూడటము కూడా అనివార్యము. దాని రాక మీ కొరకు చాలా ఉత్త మమైనది. ఎందుకనగా అది శాశ్వతమైనది.

(ఉపదేశములు: హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం)

సయ్యదినా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇలా తెలిపారు:

“ఉత్తరాధికారిని ఖలీఫా అంటారు. కావున ఎవరైతే సందేశహరుల మహత్యములను తమలో కల్గియుంటారో భావరీత్యా వారే సందేశహరుల ఉత్తరాధికారులని పిలువబడుతుంటారు. అందుకే ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం దుష్ట చక్రవర్తుల కొరకు ఖలీఫా అనే పదాన్ని ఆపాదించడానికి ఇష్టపడలేదు. ఎందుకనగా ఖలీఫా వాస్తవానికి ప్రవక్తకు ప్రతిరూపంగా నిలుస్తారు. ఏ మానవునికి కూడ శాశ్వితమైన జీవితం లేదు. కావున ప్రపంచ మానవ జాతిలోనే అత్యంత ఉత్తముడు, ఉన్నతుడైన ప్రవక్తుత్వ ఉనికిని ప్రతిరూపంలో శాశ్వితముగా, ప్రళయదినము వరకు కొనసాగించాలని అల్లాహ్ తాలా సంకల్పించాడు. ఈ ఉద్దేశంతోనే అల్లాహ్ తాలా ఖిలాఫత్ పరంపరను ఏర్పాటు చేశాడు. తద్వారా ప్రపంచం ఎన్నడు, ఏ కాలంలోను ప్రవక్తుత్వ శుభములను కోల్పోకూడదని అల్లాహ్ తాలా ఆశించాడు. ”

(షహాదతుల్ ఖుర్ఆన్, రూహాని ఖజాయిన్, సంపుటి 6, పేజి 353)

“మీరు రెండవ శక్తిని చూడటము కూడా అనివార్యము. దాని రాక మీ కొరకు చాలా ఉత్త మమైనది. ఎందుకనగా అది శాశ్వతమైనది. ప్రళయదినము వరకు ఉండునది. నేను వెళ్ళేవరకు ఆ రెండవ శక్తి వెలువడదు. నేను వెళ్ళిన తరువాత అల్లాహ్ ఆ ద్వితీయ సృష్టిని మీ కొరకు పంపిస్తాడు. నేను వెళ్ళిన తరువాత అల్లాహ్ ఆ ద్వితీయ సృష్టిని మీ కొరకు పంపిస్తాడు. అది ఎల్లప్పుడు మీతో ఉండును. ఈ దైవ వాగ్దానము బరాహీనే అహ్మదియ్య లో గలదు. ఆ వాగ్దానము నాకు సంబంధించినది కాదు, మీకు సంబంధించిన వాగ్దానమది. నేను నీ అనుయాయులు గల ఈ సంఘాన్ని ప్రళయ దినము వరకు ఇతరులపై ఆధిక్యత ప్రసాదిస్తానని అల్లాహ్ తెలిపెను. కావున మీపై నా ఎడబాటు దినము తప్పక వచ్చును. ఆ తరువాత శాశ్వత వాగ్దాన దినము వెలువడును. మన అల్లాహ్ సత్య వాగ్దానాలు చేయువాడు. విశ్వసవంతుడు మరియు సత్యమైన అల్లాహ్. అతడు అన్ని వాగ్దానములను నెరవేర్చును. ఇవి ప్రపంచ అంతిమ దినములు, ఎన్నో ఆపదలు సంభవించు సమయమిది అయినను దేవుడు చేసిన వాగ్దానములన్నియు పూర్తి అయ్యే వరకు ఈ ప్రపంచము ఉండును. ” నేను అల్లాహ్ తాలా వైపు నుండి ఒక శక్తి రూపంలో అవతరించాను. మరియు నేను అల్లాహ్ వైపు నుండి శరీర ఆకృతి దాల్చిన ఒక దైవ శక్తిని. నా తరువాత మరికొందరు అవతరించుదురు. వారు ద్వితీయ శక్తిని ప్రదర్శింతురు.”

(అల్ వసియ్యత్ పేజి :8)

### అహ్మదియ్యా వార్తలు

సయ్యద్నా హజ్రత్ అమీరుల్ మోమినీన్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారు అల్లాహ్ దయతో క్షేమంగా ఉన్నారు.

(అల్ హందులిల్లాహ్)

జమాఅత్ సభ్యులు హుజూరె అన్వర్ కొరకు ప్రత్యేముగా దుఆలు చేయగలరు. అల్లాహ్ తాలా హుజూర్ అన్వర్‌కు ఆరోగ్య వంతమైన, చురుకైన సుదీర్ఘ జీవితంను ప్రసాదించుగాకా!. ఉన్నత ఆశయ సాధనాలను సమకూర్చు గాకా!,అనుక్షణం హుజూర్‌ను రక్షించుచూ దైవదూతలతో సహాయ, సహకారములు అందించుగాక!

*(ఆమీన్).*

జమీల్ అహ్మద్ నాసిర్, ప్రింటర్ పబ్లిషర్ గారు ఫజ్లె ఉమర్ ప్రింటింగ్ ప్రెస్ ఖాదియాన్‌లో ముద్రించి అఖ్బారె బదర్ ఖాదియాన్ కార్యాలయము నుండి ప్రచురించిరి. ప్రోపరైటర్, నిగ్రాన్ బదర్ బోర్డ్ ఖాదియాన్

సంపాదకీయం: لَآ اِلٰہَ اِلَّا اللّٰہُ مُحَمَّدٌ رَّسُوْلُ اللّٰہِ

# ప్రపంచ జాతులన్నింటిని ఒకే సమాజంగా తీర్చిదిద్దునట్టి ఏకైక వ్యవస్థ అహ్మదియ్య ఖిలాఫత్ పరంపర.

హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం జుమా అధ్యాయపు వ ఆఖరీన మిన్‌హుం లమ్మా యల్‌హఖూ బిహిం అనే సూక్తిని విశ్లేషిస్తూ ఇలా తెలిపారు. ముస్లిం సమాజం చెల్లాచెదురవుతుంది, విశ్వాసం కృతికా నక్షత్రం వద్దకు చేరుకుంటుంది. ఆ తరువాత ఫారసి వంశానికి చెందిన వారి ద్వార మరల సమాజం ఏకమవుతుంది అని తెలిపారు. మరొక చోట ఇలా తెలిపారు. ఈ సమాజంలో ప్రవక్తుత్వం తరువాత ఖిలాఫత్ వ్యవస్థ ప్రారంభమవుతుంది. ఆ తరువాత రాజరిక పాలన వలన బాధించబడడం, చెల్లాచెదురవడం, హింసాత్మాక ఘటనలు చోటు చేసుకోవడం, మారణహోమం జరగడం వంటివాటి తరువాత చివరికి ప్రవక్తుత్వ మార్గంలో కొనసాగునట్టి ఖిలాఫత్ పరంపర పున: ప్రారంభమవుతుంది.

(మిష్కాత్ బాబ్ ఇంజార్ వ తన్‌జీర్)

జుమా అధ్యాయపు సూక్తి, ఖుర్‌ఆన్ మరియు అహ్‌దీస్‌లను అధ్యాయణం చేసినచో, తెలియునదేమనగా, ఒకానొక కాలంలో విశ్వాసం ఈ ప్రపంచం నుండి కనుమరుగై కృతికా నక్షత్రం వద్దకు వెళ్ళిపోతుంది. ఆ కాలం ముసల్మానుల కొరకు చాలా భయంకరముగా ఉంటుంది. దజ్జాల్ మరియు యాజూజ్‌చ మాజూజ్‌లు కూడ పుట్టుకొస్తాయి. నలువైపుల నుండి ముసల్మానులపై దాడులు జరుగుతూ ఉంటాయి. విభేదాల వలన ముసల్మానులు బలహీనపడుతారు. అన్ని జాతుల వరకు ఇస్లాంను అణిచివేయుటకు వ్యూహాలు రచించెదరు. అట్టి సమయంలో ఖడ్గం ద్వారా ఇస్లాంను కాపాడడం సమంజసం కాదని హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం తెలిపారు. మరల ఇలా తెలిపారు. ఆ కాలంలో ఇమాం మహ్ది అవతరించెదరు. విల్లులు, బాణాలు లేకుండానే ఇస్లాం వైభవాన్ని ఆధ్యాత్మికతో కూడిన ఖడ్గము ద్వారా నిరూపిస్తూ అన్ని మతాలపై ఆధిక్యతను సాధించెదరు. హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం అవతరణను గూర్చి భవిష్యవాణి చేస్తూ వయజ ఉల్ హర్బ్ అని పేర్కొన్నారు. అనగా మసీహ్ మౌవూద్ అవతరించెదరు. యుద్ధాలను అంతమొందించెదరు.

హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి పైన తెల్పబడిన భవిష్యవాణిని చూసినచో, అల్లాహ్ తాలా కేవలం తన అనుగ్రహంతో హజ్రత్ మిర్జా గులాం అహ్మద్ ఖాదియాని అలైహిస్సలాంను మసీహ్ మౌవూద్ గా అవతరింప జేశాడు. ప్రవక్త (స) ఇలా తెలిపారు.

" ఇస్లాం ధర్మ విజయం నిర్ణయాత్మక వాదనలు, ప్రకాశవంతమైన నిదర్శనాలతో ఈ భవదీయుడి ద్వార విధిగావించబడింది. అది జీవిత కాలంలో లేదా మృతి తరువాతనైన పూర్తిగావించబడును."

**(బరాహీనే అహ్మదియ్య, పేజి 498, 499. అనుబంధానికి అనుబంధం. సేకరణ: తఫ్సీర్ హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం సంపుటి 3, ఫతహ్ అధ్యాయం. హువల్లజి అర్‌సల రసూలహు బిల్ హుదా... సూక్తిని అనుసరించి).**

1905లో హుజూర్ (అ) రచించిన వసియ్యత్ అనే సంచికలో ఇట్టి విజయానికి తమరి మరణం తరువాత ప్రారంభమవునట్టి అహ్మదియ్య ఖిలాఫత్ వ్యవస్థను వైభవంతమైన ఆధారంగా పేర్కొన్నారు. హుజూర్ (అ) ఇలా పేర్కొన్నారు:

"మీరు రెండవ శక్తిని చూడటము కూడా అనివార్యము. దాని రాక మీ కొరకు చాలా ఉత్త మమైనది. ఎందుకనగా అది శాశ్వతమైనది. ప్రళయదినము వరకు ఉండునది. నేను వెళ్ళేవరకు ఆ రెండవ శక్తి వెలువడదు. నేను వెళ్ళిన తరువాత అల్లాహ్ ఆ ద్వితీయ సృష్టిని మీ కొరకు పంపిస్తాడు. నేను వెళ్ళిన తరువాత అల్లాహ్ ఆ ద్వితీయ సృష్టిని మీ కొరకు పంపిస్తాడు. అది ఎల్లప్పుడు మీతో ఉండును. ఈ దైవ వాగ్దానము బరాహీనే అహ్మదియ్య లో గలదు. ఆ వాగ్దానము నాకు సంబంధించినది కాదు, మీకు సంబంధించిన వాగ్దానమది. నేను నీ అనుయాయులు గల ఈ సంఘాన్ని ప్రళయ దినము వరకు ఇతరులపై ఆధిక్యత ప్రసాదిస్తానని అల్లాహ్ తెలిపెను. కావున మీపై నా ఎడబాటు దినము తప్పక వచ్చును. ఆ తరువాత శాశ్వత వాగ్దాన దినము వెలువడును. మన అల్లాహ్ సత్య వాగ్దానాలు చేయువాడు. విశ్వసవంతుడు మరియు సత్యమైన అల్లాహ్. అతడు అన్ని వాగ్దానములను నెరవేర్చును. ఇవి ప్రపంచ అంతిమ దినములు, ఎన్నో ఆపదలు సంభవించు సమయమిది అయినను దేవుడు చేసిన వాగ్దానములన్నియు పూర్తి అయ్యే వరకు ఈ ప్రపంచము ఉండును. " నేను అల్లాహ్ తాలా వైపు నుండి ఒక శక్తి రూపంలో అవతరించాను. మరియు నేను అల్లాహ్ వైపు నుండి శరీర ఆకృతి దాల్చిన ఒక దైవ శక్తిని. నా తరువాత మరికొందరు అవతరించుదురు. వారు ద్వితీయ శక్తిని ప్రదర్శింతురు."

**(అల్ వసియ్యత్ పేజి :8)**

మరల ఇలా తెలిపారు: అతడు ఈ సంఘాన్ని సంపూర్ణ అభివృద్ధి చేయును. కొంత నా హస్తాల మీదుగా, మరికొంత నా తరువాత. అల్లాహ్ సాంప్రదాయమిది. మానవున్ని భూమిపై పుట్టించినప్పటి నుండి అతడు తన సందేశహరులకు, ప్రవక్తలకు సహాయం చేస్తూ, వారికి విజయాన్ని చేకూరుస్తాడనే ఈ సాంప్రదాయాన్ని నిరంతరం కొనసాగిస్తూ వచ్చాడు. దీనిని గూర్చి ఈ విధముగా ఉపదేశిస్తున్నాడు. **కతబల్లాహుల అఘ్లిబన్న అనా వ రుసులీ** ఈ విజయమేమనగా, అల్లాహు తాలా తర్కము ఈ భూమిపై పూర్తి కావాలని, దానిని ఎవరు ఎదుర్కొకూడదని ప్రవక్తలు, సందేశహరులు అభిప్రాయపడుతుంటారో అదే విధముగా అల్లాహ్ గొప్ప చిహ్నాముల ద్వారా వారి నిజాయితిని బహిర్గత పరుచును. ఏ యదార్థమునైతే వారు ప్రపంచములో వ్యాపింపజేయ దలిచారో దాని భీజము వారి హస్తములతో విత్తడం జరుగుతుంది. కాని వారి హస్తములతో దానిని సంపూర్ణం చేయడు. అపజయ భయాన్ని కల్గించు సమయంలో వారికి మరణమిచ్చి విరోధులకు పరిహసించుటకు, వేళాకోళానికి, నిందించుటకు, దూషించుటకు అవకాశమును కల్పించును. వారు పరిహసించిన తరువాతతన శక్తి రెండవ హస్తమును ప్రదర్శించి అసంపూర్ణ లక్ష్యాలను సంపూర్ణ స్థాయిలో అభివృద్ధి పరుచు సామాగ్రిని కల్పిస్తాడు. (అల్ వసియ్యత్)

ఈ విజయాన్ని గూర్చి హుజూర్ (అ) ఒక సమయాన్ని కూడ నిర్ధేశించారు. హుజూర్ (అ) ఇలా తెలిపారు:

" నేటి నుండి మూడవ శతాబ్ధం పూర్తి గావడానికి ముందే ఏసుక్రీస్తూ కోసం ఎదురు చూడునట్టి ముసల్మానులు, క్రైస్తవులు తీవ్రమైన నిరాశ, నిస్పృహలకు గురై అట్టి తప్పుడు అభిమతాన్ని వదిలి వేయుదురు. అప్పుడు ప్రపంచం మొత్తం మీద ఒకే ధర్మం, ఒక ప్రవక్త కొనియాడబడుదురు. నేను కేవలం విత్తడానికి వచ్చాను. కావున నా హస్తముల ద్వారా ఆ విత్తనాన్ని విత్తడం జరిగింది. ఇక అది పెరుగుతుంది, ఫలిస్తుంది. దాని ఎదుగుదలను అడ్డుకొనువారు ఎవరు ఉండరు."

(తజ్‌కురతుష్షాహాదతైన్, రూహాని ఖజాయిన్ సంపుటి 20, పేజి 67)

హజ్రత్ అఖ్దస్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం మృతి చెందిన తరువాత అల్లాహ్ తాలా తన వాగ్దానం ప్రకారం, 27 మే 1908న అహ్మదియ్య జమాఅత్‌లో ఖిలాఫత్ వ్యవస్థను ప్రారంభించాడు. హజ్రత్ అఖ్దస్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి ప్రథమ ఖలీఫాగా హజ్రత్ మౌలాన నూరొద్దీన్ సాహెబ్ రజియల్లాహు అన్‌హు ఖలీఫతుల్ మసీహ్ అవ్వల్ గారు ఖిలాఫత్ బాధ్యతలను చేపట్టారు. వారు ఖిలాఫత్ బాధ్యతలను చేపట్టిన రోజు నుండే నిరంతరంగా ఇస్లాం విజయపు సంకేతాలు బహిర్గతమవడం ప్రారంభమైనాయి. వారి ద్వార జమాఅత్ మరల ఒక సమాజంగా ఒక హారంలోనే ఇమిడిపోయింది. సామాజిక ఐక్యత మరియు జమాఅత్ ప్రగతికి మూలం ఖిలాఫత్ వ్యవస్థ. ఇట్టి ఖిలాఫత్ పటిష్టత మరియు ఇస్లాం సుస్థిరత కొరకు వారు రజి ఖిలాఫత్‌ను సుస్థిరం మరియు పటిష్టం చేస్తూ జమాఅత్ మరియు జమాఅత్ యేతరుల ముందు ఒక సీసపు గోడవలే నిలబడ్డారు.

ఖిలాఫత్ సుస్థిరత, ఖిలాఫత్ పటిష్టతయే జమాఅత్ సుస్థిరత, జమాఅత్ పటిష్టత మరియు ఇస్లాం పటిష్టత, విజయానికి ఆధారం అనే విషయాన్ని హజ్రత్ అఖ్దస్ ఖలీఫతుల్ మసీహ్ అవ్వల్ రజియల్లాహ్ అన్‌హు గారు బాగా అర్థం చేసుకున్నారు. ఖిలాఫత్ ద్వారనే జమాఅత్ సభ్యులకు శిక్షణ మరియు ఇస్లాం ప్రచార వ్యాప్తి కొనసాగుతుందని గ్రహించారు.

అల్‌హందులిల్లాహ్! అహ్మదియ్య ఖిలాఫత్ స్థాపించబడి నేటికి 118 సంవత్సరాలు అవుతుంది. జమాఅత్ ఇంత త్వరగా అభివృద్ధి చెందడం, తక్కువ సమయంలోనే విస్తారముగా వ్యాప్తి చెందడం అనేది కేవలం ప్రవక్తుత్వ విధానంలో కొనసాగునట్టి ఖిలాఫత్ యొక్క అనుగ్రహం వలనే సాధ్యమనే విషయాన్ని జమాఅత్ సభ్యులు మరియు అన్యులు కూడ గ్రహించారు. ఖిలాఫత్‌ను స్థాపించు సమయంలో ఖిలాఫత్ వ్యవస్థను తిరస్కరించినవారు, వ్యతిరేకించిన వారు నేడు హజ్రత్ అఖ్దస్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి ఇస్లాం విజయపు వాగ్దానంను పూర్తి చేయడంను ప్రక్కన పెట్టినచో నేడు వారికి తమ ఉనికిని కాపాడుకోవడమే కష్టతరంగా ఉన్నది.

మరోవైపు అహ్మదియ్య జమాఅత్ ఖిలాఫత్ నీడలో నేడు ప్రపంచంలోని 200లకు పైబడిన దేశాలలో వ్యాపించింది. హజ్రత్ అఖ్దస్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం కాలంలో చల్లబడిన జమాఅత్ విత్తనాలు అహ్మదియ్య ఖిలాఫత్ కాలంలో విస్తరిస్తూ నేడు ఆసియా, ఆఫ్రికా, యూరప్, అమెరికా ఖండాలతో పాటు ఇతర దీవులలో కూడ విస్తరించి, హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి తీయని చెలిమగా మారి ఆధ్యాత్మిక దప్పికుల దాహాన్ని తీరుస్తుంది. ఖాదియాన్‌కు చెందిన మస్జిద్ అఖ్సా నుండి హజ్రత్ ఖలీఫతుల్ మసీహుల్ అవ్వల్ రజి గారు ప్రారంభించిన ఖుర్‌ఆన్ బోధనల పర్వం నేడు ఎం.టి.ఏ ద్వార ప్రపంచ వ్యాప్తముగా వ్యాపిస్తున్నది. ప్రపంచం మొత్తం ఖుర్‌ఆన్ కరీం అనువాదంల నుండి ప్రయోజనం పొందుతున్నది. ప్రపంచంలోని 70కు పైబడిన భాషలలో ఖుర్‌ఆన్ కరీం అనువదించ బడింది. ప్రపంచీకులు వీటితో ప్రయోజనాలను పొందుతున్నారు.

హజ్రత్ అఖ్దస్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారు 1906వ సం॥లో మదర్స అహ్మదియ్యను ప్రారంభించారు. నేడు అహ్మదియ్య ఖిలాఫత్ కాలంలో జామిఅ అహ్మదియ్య పేరుతో అట్టి విద్యా సంస్థ శాఖలు ప్రపంచ వ్యాప్తముగా విస్తరించాయి. వేలాది మంది ముస్లిం ముబల్లిఘ్‌లు రాత్రింభవళ్ళు జీవితాన్ని ప్రసాదించు ఇస్లాం బోధనలను ప్రపంచ వ్యాప్తముగా విస్తరింపజేయుటలో నిమగ్నమై ఉన్నారు. (8వ పేజిలో చదువుము)

# జుమా ప్రసంగము

**“వేసవి కాలానికి ఆధ్యాత్మిక ఎదుగుదలతో కూడా ఒక ప్రత్యేక సంబంధం ఉందని నేను భావిస్తున్నాను. మహా ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం)ను చూడండి, సర్వోన్నత అల్లాహ్ వారిని మక్కా వంటి నగరంలో జన్మనింపజేశాడు. ఆ తర్వాత ఆ వేసవి కాలంలో వారు ఒంటరిగా హిరా గుహకు వెళ్లి సర్వోన్నత అల్లాహ్‌ను ఆరాధించేవారు. అది ఎంత అసాధారణమైన సమయమై ఉండాలి!. వారే తనతో పాటు ఒక నీటి సంచిని తీసుకువెళ్ళేవారు.**

---

**ఒక వ్యక్తి దైవ మార్గంలో తనపై మరణాన్ని మరియు వినాశనాన్ని తెచ్చుకునేంత వరకు, పరలోకం నుండి ఎటువంటి శ్రద్ధ చూపబడదు. అయితే, ఒక వ్యక్తి దైవాన్ని కనుగొనడం కోసం తన శాయశక్తులా ప్రయత్నించి, తనపై ‘మృత్యువును’ తెచ్చుకున్నాడని దేవుడు గమనించినప్పుడు, ఆయన అట్టి వ్యక్తిపై ప్రత్యక్షమై, అతన్ని ఆశీర్వదించి, తన శక్తి ప్రదర్శనతో అతన్ని ఉన్నత స్థితికి చేర్చుతాడు.”**

---

**మహా ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం) సర్వశక్తిమంతుడైన అల్లాహ్ పట్ల ఎంతటి బలమైన ప్రేమను కలిగి ఉన్నారంటే, తన అల్లాహ్ ప్రస్తావన రాగానే వారిలో అపారమైన అభిరుచి ప్రజ్వరిల్లేది. వారు సర్వశక్తిమంతుడైన అల్లాహ్ పట్ల అంతటి శాశ్వతమైన ప్రేమను కలిగి ఉన్నారు. ఆరోగ్యంగా ఉన్నప్పుడు మరియు అనారోగ్యంగా ఉన్నప్పుడు కూడా, అల్లాహ్ స్మరణే వారికి జీవనాధారం. మరియు ఇదే స్ఫూర్తిని వారు (స) తన ప్రజలలో మరియు తన ఉమ్మత్‌లో పెంపొందించాలని ఆకాంక్షించారు, వారు కూడా ఈ మార్గాన్ని అనుసరించాలని కోరుకున్నారు.**

---

**ఈ రోజు, జమాత్-ఎ-అహ్మదీయ బంగ్లాదేశ్ తమ జల్సా సాలానను నిర్వహిస్తోంది. వారి కోసం కూడా ప్రార్థించండి, సర్వశక్తిమంతుడైన అల్లాహ్ వారందరినీ తన రక్షణలో ఉంచాలని, మరియు వారి జల్సా శాంతియుతంగా, విజయవంతంగా జరగాలని దుఆ చేయగలరు.**

**సయ్యద్నా అమీరుల్ మోమినీన్ హజ్రత్ మిర్జా మస్రూర్ అహ్మద్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ క్రీ.శ 16 జనవరి 2026 ( 16 సులహ్ 1404 హి.శ) తేదిన మస్జిద్ ముబారక్ ఇస్లామాబాద్‌లో ప్రసంగించిన జుమా ఖుత్బా.**

أَشْهَدُ أَنْ لَّا إِلٰهَ إِلَّا اللّٰهُ وَحْدَهُ لَا شَرِيكَ لَهُ وَأَشْهَدُ أَنَّ مُحَمَّدًا عَبْدُهُ وَرَسُولُهُ

أَمَّا بَعْدُ فَأَعُوذُ بِاللّٰهِ مِنَ الشَّيْطٰنِ الرَّجِيمِ - بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيمِ

اَلْحَمْدُ لِلّٰهِ رَبِّ الْعٰلَمِيْنَ۔ اَلرَّحْمٰنِ الرَّحِيْمِ۔ مٰلِكِ يَوْمِ الدِّيْنِ۔

اِيَّاكَ نَعْبُدُ وَاِيَّاكَ نَسْتَعِيْنُ۔ اِهْدِنَا الصِّرَاطَ الْمُسْتَقِيْمَ۔

صِرَاطَ الَّذِيْنَ اَنْعَمْتَ عَلَيْهِمْ غَيْرِ الْمَغْضُوْبِ عَلَيْهِمْ وَلَا الضَّآلِّيْنَ۔

నా గత జుమా ప్రసంగాలలో ఒకదానిలో, అల్లాహ్ పట్ల దైవ ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం) గారి ప్రేమకు సంబంధించిన వారి జీవితంలోని ఒక అంశాన్ని నేను ప్రస్తావించాను. ఈ రోజు నేను దాని గురించి మరింత వివరంగా ప్రస్తావించెదను.

యవ్వనంలో మరియు ప్రవక్తగా ప్రకటించుకోవడానికి ముందు కూడా, ప్రవక్త(స)లోని దైవ ప్రేమ తీవ్రత ఎంతగా ఉండేదంటే, దాని కారణంగా ప్రవక్త (స) అశాంతికి గురై ఒక గుహలోకి వెళ్లి, తన ఆరాధ్య దైవాన్ని మనస్ఫూర్తిగా ప్రార్థించే పనిలో నిమగ్నమయ్యేవారు.

ఈ భక్తిని గురించి హజ్రత్ అఖ్దస్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇలా పేర్కొన్నారు:

“వేసవి కాలానికి ఆధ్యాత్మిక ఎదుగుదలతో కూడా ఒక ప్రత్యేక సంబంధం ఉందని నేను భావిస్తున్నాను. మహా ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం)ను చూడండి, సర్వోన్నత అల్లాహ్ వారిని మక్కా వంటి నగరంలో జన్మనింపజేశాడు. ఆ తర్వాత ఆ వేసవి కాలంలో వారు ఒంటరిగా హిరా గుహకు వెళ్లి సర్వోన్నత అల్లాహ్‌ను ఆరాధించేవారు. అది ఎంత అసాధారణమైన సమయమై ఉండాలి!. వారే తనతో పాటు ఒక నీటి సంచిని తీసుకువెళ్ళేవారు.

ఇక్కడ ముఖ్యమైన విషయం ఏమిటంటే, సర్వోన్నత అల్లాహ్ పట్ల ప్రేమ మరియు అనురాగం పెరిగినప్పుడు, ప్రపంచం మరియు ప్రపంచంలోని ప్రజల పట్ల అయిష్టత మరియు విముఖత ఏర్పడతాయి. ఏకాంతం మరియు ఒంటరితనం పట్ల సహజమైన ఇష్టం ఏర్పడుతుంది. మహా ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం) పరిస్థితి కూడా ఇలాగే ఉండేది. సర్వోన్నత అల్లాహ్ ప్రేమలో వారు (స) ఎంతగా లీనమయ్యారంటే, అట్టి ఏకాంతంలో మాత్రమే వారు సంపూర్ణ ఆనందం మరియు సంతోషంను పొందేవారు.

విశ్రాంతి మరియు సౌకర్యాలకు ఎలాంటి మార్గాలు అందుబాటులో లేని, కనీసం అక్కడికి ప్రయాణించడానికి కూడా భయపడే ప్రదేశంలో వారు (స) చాలా రాత్రులు ఒంటరిగా గడిపారు. దీనితో ప్రవక్త (స) ఎంతటి ధైర్యవంతులో మరియు సాహసవంతులో తెలుస్తుంది.” సర్వశక్తిమంతుడైన అల్లాహ్‌తో సంబంధం బలంగా ఉన్నప్పుడు, ధైర్యం కూడా వస్తుంది; అందుకే విశ్వాసి ఎన్నడూ పిరికివాడు కాడు. లోక ప్రజలు పిరికివారు; వారిలో నిజమైన ధైర్యం ఉండదు.”

సర్వశక్తిమంతుడైన అల్లాహ్‌తో అంతటి బలమైన సంబంధం ఏర్పడుతుంది మరియు ఏకాంతాన్ని, ఒంటరితనాన్ని అంతగా ఇష్టపడుతారనే విషయాలను విన్నప్పుడు, కొంతమంది ఈ ప్రవక్తలకు, సందేశహరులకు భార్యలు, పిల్లలు ఎందుకు ఉన్నారు? అని అభ్యంతరాలు లేవనెత్తుతారు. వారు అంతగా ఏకాంతాన్ని ఇష్టపడితే, వారికి భార్యలు, పిల్లలు ఎందుకు ఉన్నారు? వారు ఎందుకు వివాహం చేసుకుంటారు, “ వారు బజార్లలో నడుస్తుంటారు, తింటూ, తాగుతూ ఉంటారు కదా?. పవిత్ర ఖురాన్‌లో కూడా ఈ విషయం ప్రస్తావించబడింది. అయితే, దురదృష్టవశాత్తు, అలా అభ్యంతరాలు లేవనెత్తే వారు ఒక విషయాన్ని గ్రహించరు. అదేమిటంటే, వారి పరిస్థితి ఒకరి ఇంటికి భిక్షాటన కోసం వెళ్ళే వ్యక్తి లాంటిది. లేదా కేవలం పరామర్శించడానికి వెళ్ళే స్నేహితుని లాంటిది. ఇప్పుడు, అతని స్నేహితుడు తన స్నేహితుని ముందు పులావ్ (మసాలా అన్నం వంటకం) మొదలైనవి వడ్డించినచో, అందుకు అతన్ని ఎలా నిందించగలరు?. ఇద్దరు వ్యక్తులు వెళ్తున్నారు. ఒకరు భిక్షాటన కోసం, మరొకరు స్నేహితునిగా. ఆతిథ్యం ఇచ్చే వ్యక్తి, అతను తన స్నేహితుడు కాబట్టి, అతని పట్ల ఆతిథ్యం చూపిస్తే, ఇందుకు అతన్ని ఎలా నిందించగలరు?. అంటే, తన స్నేహితుడిని చూడటానికి వెళ్ళిన వ్యక్తి తప్పు ఇక్కడ ఏమిలేదు. స్నేహితుడు భోజనం చేసినప్పుడు ఆ స్నేహితుడు ఉప్పొంగిపోతాడు. అయితే, బిచ్చగాడికి మాత్రం పాత రొట్టె ముక్క మాత్రమే ఇస్తాడు. ఇంకా ఎక్కువసేపు ఉంటే బయటకు గెంటేస్తారు. ఇక్కడ రెండు రకాల ప్రవర్తనలు ఉన్నాయి. బిచ్చగాడి పట్ల, స్నేహితుడి పట్ల వేర్వేరుగా ప్రవర్తిస్తారు. నిజానికి స్నేహితుడి పట్ల అలా ప్రవర్తించరు. అతడిని బయటకు గెంటివేయరు. నిజానికి, స్నేహితుడు ఎక్కువసేపు ఉండి, తిని, తాగితే ఆతిథేయుడు ఎక్కువగా సంతోషిస్తాడు. అయినప్పటికీ, బిచ్చగాడి పట్ల, స్నేహితుడి పట్ల వేర్వేరుగా ప్రవర్తిస్తారు. స్నేహితుడిని ఆదరంగా ఆహ్వానించి, ఆతిథ్యం ఇస్తారు, అయితే బిచ్చగాడికి ఏదో ఒకటి ఇచ్చి పంపించేస్తారు.”

మరల హుజూర్ (అ) ఇలా అన్నారు: “నిజానికి అల్లాహ్ ప్రవక్తల విషయంలోనూ, ఆయన నియమించిన వారి విషయంలోనూ ఇలాగే ఉంటుంది. వారి ముందు జరిగేదంతా వారి మనోవాంచిత కోరికల ఫలితం వలన కాదు. వారు సర్వోన్నతుడైన అల్లాహ్ స్మరణలో నిమగ్నమై ఉండటంలోనే సర్వ సుఖాన్ని, సౌఖ్యాన్ని పొందుతారు. వాస్తవానికి వారు ఏకాంతాన్ని ఇష్టపడతారు, అక్కడ వారు తమ మనో కోరికలను, ఆకాంక్షలను తమ ఆరాధ్యదైవానికి తెలియజేస్తారు మరియు ఆ స్థితిలో తమను ఎవరూ చూడకూడదని కోరుకుంటారు. అంతేకాకుండా, ఈ సంబంధాలు వారి పరిపూర్ణత కోసమే ఏర్పడుతాయి.

**(మల్ఫూజాత్, సంపుటి 7, పుటలు 407-408, 1984ముద్రణ)**

అంటే, సర్వోన్నతుడైన అల్లాహ్‌తో వారి ప్రేమ సంబంధం అత్యున్నత ప్రమాణాన్ని సాధించడం వైపు నిర్దేశించబడింది.

హిరా గుహలో అల్లాహ్ ఆరాధనను వివరిస్తూ, దైవ ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం) స్వయంగా ఆమెకు తెలియజేసిన ఒక హదీసును హజ్రత్ ఆయిషా (రజి) చాలా వివరంగా వివరించారు. హజ్రత్ ఆయిషా (రజి) ఇలా వివరిస్తున్నారు:

“అల్లాహ్ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం గారికి దివ్యవాణి మొట్ట మొదటి సారిగా నిద్రలో వచ్చే నిజమైన కలల ద్వారా అవతరించింది. ప్రవక్త (స)కు వచ్చిన ప్రతి కల, తెల్లవారుజామున ఎంతో స్పష్టతతో నిజమయ్యేది. చాలా సత్యమైన కలలు వచ్చేవి. మరియు అవి వెంటనే నెరవేరేవి. ఆ తర్వాత, వారికి ఏకాంతం పట్ల ప్రేమ ఏర్పడింది, అలా వారు (స) హిరా గుహలో ఒంటరిగా ఉంటూ, అక్కడ ఆరాధనలో నిమగ్నమయ్యేవారు. ఈ ఆరాధన అనేక రాత్రుల పాటు కొనసాగేది. దానిని పూర్తి చేసిన తర్వాతే వారు (స) తన కుటుంబం వద్దకు తిరిగి వెళ్లవలసిన అవసరం ఏర్పడేది. ఈ ప్రయోజనం కోసం, వారు (స) తనతో పాటు ఆహార సామాగ్రిని (అంటే ఆహారం మరియు ఇతర అవసరాలు) తీసుకువెళ్లేవారు. ఆ తర్వాత వారు (స) హజ్రత్ ఖదీజా (రజి) వద్దకు తిరిగి వెళ్లి, అదే సంఖ్యలో రాత్రుల కోసం మరింత సామాగ్రిని తీసుకువెళ్లేవారు. చివరకు, వారు (స) హిరా గుహలో ఉన్నప్పుడు సత్యం ప్రవక్త (స) వద్దకు వచ్చింది. ఒక దేవదూత వారి వద్దకు వచ్చి, ‘పఠించు’ అని పలికాడు. అందుకు వారు (స) ఇలా బదులిచ్చారు: ‘నేను పఠించలేను. నాకు చదవడం రాదు.” అల్లాహ్ ప్రవక్త (స.అ.స) ఇలా చెప్పేవారని, హజ్రత్ ఆయిషా (ర.అ) ఉల్లేఖించారు “ఆ దేవదూత నన్ను పట్టుకుని, నా శక్తి పూర్తిగా క్షీణించేంత గట్టిగా నన్ను నొక్కిపట్టాడు. ఆపై నన్ను విడిచిపెట్టి,

మళ్ళీ 'చదువు' అని అన్నాడు. ప్రవక్త (స) 'నేను చదవలేను. నాకు చదవడం రాదు.' అని మరల బదులిచ్చారు. ఆ దేవదూత నన్ను మళ్ళీ పట్టుకుని, రెండవసారి మరింత బలవంతంగా నొక్కిపట్టాడు. ఎంతలా అంటే, నేను స్పృహ కోల్పోయేంత వరకు. ఆపై నన్ను విడిచిపెట్టి, 'చదువు' అని అన్నాడు. అప్పుడు కూడ 'నాకు చదవడం రాదు.' అని సమాధానం ఇచ్చారు. అప్పుడు ఆ దేవదూత నన్ను మూడవసారి పట్టుకుని, బలవంతంగా నొక్కిపట్టి, ఆపై విడిచిపెట్టి ఇలా పలికాడు:

اِقۡرَاۡ بِاسۡمِ رَبِّکَ الَّذِیۡ خَلَقَ - خَلَقَ الۡاِنۡسَانَ مِنۡ عَلَقٍ - اِقۡرَاۡ وَرَبُّکَ الۡاَکۡرَمُ - (العلق:2-4)

"మిమ్ము సృష్టించిన మీ ప్రభువు పేరుతో పఠించుము. ఆయన మానవున్ని రక్తపు ముద్ద నుండి సృష్టించాడు. పఠించుము! నీ ప్రభువు అత్యంత ఉదారవంతుడు.'

(అలఖ్: 2-4)

"ఈ సూక్తులను తనతో తీసుకుని, అల్లాహ్ ప్రవక్త (స.అ.స) హిరా గుహ నుండి తిరిగి వచ్చారు." వారు (స) ఇంటివద్ద ఉన్నటు వంటటి హజ్రత్ ఖదీజా (ర.అ) వద్దకు చేరుకున్నప్పుడు, వారి (స) హృదయం వణికిపోసాగింది. దైవ ప్రవక్త (స.అ.స) హజ్రత్ ఖదీజా (రజి)తో ఇలా అన్నారు: ' నాపై దుప్పటిని కప్పు, నాపై దుప్పటిని కప్పు.' దాంతో ఖదీజా (రజి) ఒక దుప్పటిని ప్రవక్త (స)పై కప్పింది. ఆ తరువాత ప్రవక్త (స) భయం కూడ తగ్గిపోయింది. అప్పుడు ప్రవక్త (స) ఆ సంఘటన మొత్తాన్ని హజ్రత్ ఖదీజా (రజి)కు వివరించి, 'నా ప్రాణాల గురించి నాకు భయంగా ఉంది' అని అన్నారు."హజ్రత్ ఖదీజా (ర.అ) ఇలా బదులిచ్చారు: 'అస్సలు భయపడకండి! అల్లాహ్ సాక్షిగా చెబుతున్నాను, అల్లాహ్ మిమ్మల్ని ఎన్నటికీ వృధా కానివ్వడు. మీరు బంధుత్వాలను కలుపుతారు, బలహీనుల భారాలను మోస్తారు, కనుమరుగైన సద్గుణాలను ఆచరిస్తారు, అతిథులకు ఆదరణ చూపిస్తారు, మరియు సత్యం కోసం కష్టకాలాల్లో ప్రజలకు సహాయం చేస్తారు." కష్టాలు ఎదురైనా ప్రవక్త (స) ఎల్లప్పుడూ సత్యానికే కట్టుబడి ఉండేవారు. "ఆ తర్వాత, హజ్రత్ ఖదీజ (రజి) ప్రవక్త (స)ను తన పిన్నాన్న అసద్ బిన్ అబ్దుల్ ఉజ్జా కుమారుడైన వరాఖ బిన్ నౌఫల్ వద్దకు తీసుకువెళ్లారు. వరాఖ అజ్ఞాన యుగంలో క్రైస్తవ మతాన్ని స్వీకరించారు మరియు ఆయనకు హీబ్రూ చదవడం, వ్రాయడం వచ్చు. అల్లాహ్ తలచినదంతా ఆయన సువార్త నుండి హీబ్రూలో వ్రాసేవారు. ఆయన బాగా వృద్ధుడయ్యారు మరియు కంటిచూపు కోల్పోయారు. "హజ్రత్ ఖదీజ (రజి) ఆయనతో, 'ఓ నా పిన్నాన్న కుమారుడా, నీ మేనల్లుడు చెప్పేది విను' అని అన్నారు. వరాఖ ప్రవక్త (స)ను, 'ఓ నా మేనల్లుడా!, నీవు ఏమి చూసావు?' అని అడిగాడు. అల్లాహ్ ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం) తాను చూసినదంతా ఆయనకు తెలియజేశారు. వరాఖ ప్రవక్త (స)తో, 'అల్లాహ్ మూసా వద్దకు పంపిన ధర్మవాహకుడు ఇతనే. నేను యవ్వనంలో ఉండి ఉంటే ఎంత బాగుండేది; మీ ప్రజలు మిమ్మల్ని బహిష్కరించే సమయాన్ని చూడటానికి నేను జీవించి ఉంటే ఎంత బాగుండేది' అని అన్నారు." అందుకు అల్లాహ్ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం, "వారు నన్ను బహిష్కరిస్తారా?" అని అడిగారు. అందుకు అతడు ఇలా జవాబిచ్చారు, 'అవును. మీరు తెచ్చినటువంటి సందేశాన్ని గతంలో ఎవరు తీసుకవచ్చినా వారిని వ్యతిరేకించేవారు. ఒకవేళ నేను నీ సమయాన్ని చూసేంత వరకు జీవించి ఉంటే, నేను మీకు పూర్తి సంకల్పంతో మద్దతు ఇస్తాను.' "దీని తరువాత కొద్దికాలానికే, వరాఖ గడిచిపోయాడు, మరియు కొంతకాలం పాటు దైవవాణి అవతరణ నిలిచిపోయింది."

**(సహీహ్ అల్-బుఖారీ అనువాదం, సంపుటి 1, పేజీలు 5-7 కితాబ్ బదవుల్ వహీ, బాబ్ కైఫా కానా బదఉల్ వహీ ఇలా రసూలిల్లాహి సల్లల్లాహు అలైహి వసల్లమ, హదీస్ 3, నిజారాత్ ఇషాత్, రబ్వా)**

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇలా పేర్కొన్నారు:

"వాస్తవానికి, పవిత్ర ఖురాన్ బోధనల ఆధారంగా, నేను ఈ విషయాన్ని ఈ క్రింది విధంగా అర్థం చేసుకున్నాను. ఒకవైపు, సర్వోన్నతుడైన అల్లాహ్ తన దయ, కరుణ, ఆధరణ మరియు అనుగ్రహ గుణాలను వివరిస్తూ, తనను తాను రహ్మాన్ కరుణామయుడు అని వర్ణించుకున్నాడు. మరోవైపు, ఆయన ఇలా సెలవిచ్చారు:

అన్ ల్లయిస లిల్ ఇన్సాని ఇల్లా మా సాఅ (అన్నజమ్: 40)

అనగా "మరియు మానవుడు తాను చేసిన కృషి ఫలితాన్ని మాత్రమే పొందుతాడు.' మరియు వల్లజీన జాహదు ఫీనా ల నహ్దియన్నహుం సుబులునా (అన్కబూత్:70) "మరియు మమ్మల్ని చేరుకోవడానికి ఎవరు కృషి చేస్తారో ఎవరు శ్రమిస్తారో, మేము నిశ్చయంగా వారిని మా మార్గాల వైపు నడిపిస్తాము." మరల హుజూర్ (అ) ఇలా తెలిపారు. తద్వారా, సర్వశక్తిమంతుడైన అల్లాహ్ "తన అనుగ్రహాలను మానవుని కృషి మరియు శ్రమపై ఆధారపడేలా చేశాడు. అనగా ఇలా ప్రయత్నించినప్పుడే , కృషి చేసినప్పుడే ప్రయోజనం చేకూరుతుంది. అంతేకాకుండా, మనకు గొప్ప మరియు ఉదాత్తమైన ఆదర్శంగా సహచరుల (సహాబా) ప్రవర్తన కూడా ఉంది. ఆ సహచరుల జీవితాలను పరిశీలించి, వాటిపై లోతుగా ఆలోచించండి. కేవలం నిత్య ప్రార్థనలు చేయడం ద్వారానే వారు ఆ ఉన్నత స్థానాలను పొందారా? నిశ్చయంగా కాదు! నిజానికి వారు, దైవ ప్రసన్నతను పొందడం కోసం, వారు తమ సొంత ప్రాణాలను కూడా లెక్కచేయలేదు; గొర్రెలు మరియు మేకల వలె దైవ మార్గంలో తమ ప్రాణాలను బలిదానం చేశారు. అప్పుడే వారు ఆ ఉన్నత స్థితిని పొందగలిగారు.

దైవ ప్రవక్త (స.అ.స) సాన్నిధ్యంలో, ఆ సహచరులు దైవ ప్రేమను పొందడానికి తీవ్రంగా కృషి చేశారు. ఇందుకోసం వారు అన్ని రకాల త్యాగాలకు సిద్ధపడ్డారు, మరియు నిజంగానే వారు గొప్ప త్యాగాలు చేశారు. తద్వారా వారు అటువంటి ఉన్నత స్థానాన్ని పొందారు. దానిని చూసి సర్వశక్తిమంతుడైన అల్లాహ్ వారి పట్ల ప్రసన్నుడయ్యాడు.

హుజూర్ (అ) మరల ఇలా పేర్కొన్నారు:

"నేను చూసినదేమనగా, చాలా మంది ప్రజలు తమ గురువు నుండి ఏదో ఒక మాయా ఊదు ద్వారా తక్షణమే అట్టి ఉన్నత స్థానాలు తమకు లభిస్తాయని, తద్వారా స్వర్గ సింహాసనాన్ని అధిరోహించవచ్చని ఆశిస్తారు. హుజూర్ (అ) ఇలా పేర్కొన్నారు: "మన మహనీయ ప్రవక్త (స) కంటే గొప్పవారు ఎవరైన ఉండగలరా? వారు మానవులలో మరియు దూతలలోనూ, ప్రవక్తలలోనూ ఉత్తముడు. వారు (స) తమ ఊదులతో ఆ కార్యాలను చేయనప్పుడు, ఇంకెవరు అలా చేయగలరు? హిరా గుహలో ప్రవక్త (స) పడిన శ్రమనంతటినీ పరిగణించండి. వారు తమ ప్రార్థనలలో మరియు విన్నపాలలో ఎంత సమయం గడిపారో ఆ దేవునికి మాత్రమే తెలుసు. వారు (స) ఆత్మశుద్ధి కోసం అన్ని రకాల శ్రమలను, కష్టాలను సహించారు. అప్పుడే సర్వశక్తిమంతుడైన దేవుని అనుగ్రహం వారిపై అవతరించింది.

"నిజానికి, ఈ విషయం యొక్క సారాంశం ఏమిటంటే, ఒక వ్యక్తి దైవ మార్గంలో తనపై మరణాన్ని మరియు వినాశనాన్ని తెచ్చుకునేంత వరకు, పరలోకం నుండి ఎటువంటి శ్రద్ధ చూపబడదు. అయితే, ఒక వ్యక్తి దైవాన్ని కనుగొనడం కోసం తన శాయశక్తులా ప్రయత్నించి, తనపై 'మృత్యువును' తెచ్చుకున్నాడని దేవుడు గమణించినప్పుడు, ఆయన అట్టి వ్యక్తిపై ప్రత్యక్షమై, అతన్ని ఆశీర్వదించి, తన శక్తి ప్రదర్శనతో అతన్ని ఉన్నత స్థితికి చేర్చుతాడు."

(మల్ఫూజాత్, సంపుటి 10, పేజీలు 256-257)

ఆ తర్వాత మరోచోట ఇలా పేర్కొన్నారు:

"ప్రవక్తల స్వభావం ఏమిటంటే, వారు కీర్తిని కోరుకోరు. ఏ ప్రవక్త కూడా ఎప్పుడూ కీర్తిని కోరుకోలేదు. మన మహనీయ ప్రవక్త (స) కూడా ఏకాంతాన్ని, ఒంటరి తనాన్ని ఇష్టపడేవారు. ఆరాధన నిమిత్తం, వారు(స) జనాలకు దూరంగా ఒక ఏకాంత గుహలోకి వెళ్ళేవారు, అదే హిరా గుహ. ఈ గుహ ఎంత భయంకరంగా ఉండేదంటే, ఏ మానవుడూ దానిలోకి ప్రవేశించడానికి సాహసించలేడు, కానీ భయం వల్ల ఎవరూ అక్కడికి రారని వారు (స) దానిని ఎంచుకున్నారు. వారు (స) సంపూర్ణ ఏకాంతాన్ని కోరుకున్నారు. వారికి కీర్తి అంటే అస్సలు ఇష్టం లేదు." కానీ దేవుని ఆజ్ఞ ఇలా వచ్చింది: యా అయ్యుహల్ ముద్దసిర్ ఖుమ్ ఫఅన్జిర్ (ముదస్సిర్ 2-3) "అనగా, 'ఓ దుప్పటి కప్పుకున్నవాడా! లేచి నిలబడు, ప్రజలను హెచ్చరించు." "ఈ ఆజ్ఞలో ఒక నిర్బంధం కనిపిస్తుంది. ఈ కారణంగానే, 'నీవు ఎంతగానో ఇష్టపడే ఏకాంతాన్ని తప్పక విడిచిపెట్టాలి' అనే నిర్బంధంతో కూడిన ఆదేశం ఇవ్వబడింది." (మల్ఫూజాత్, 1984, సంపుటి 7, పుట 44)

ఈ విధంగా, సర్వశక్తిమంతుడైన అల్లాహ్ పట్ల వారికి ఉన్న ప్రేమ తారస్థాయికి చేరినప్పుడు, అలాగే వారు చేసిన కృషి కూడా అత్యున్నత స్థాయికి చేరుకున్నప్పుడు, అల్లాహ్ తఆలా తన అంతిమ ధర్మాన్ని వ్యాప్తి చేయడానికి వారిని ఈ లోకంలోకి పంపాడు.

మరల ఇలా పేర్కొన్నారు: ఇది సర్వశక్తిమంతుడైన అల్లాహ్ పట్ల ఉన్న ప్రేమ మరియు ఆరాధన మాత్రమే కాదు, అదొక తీవ్రమైన కృషి కూడా; ఆ కృషి ఫలితంగానే అల్లాహ్ తఆలా వారికి అసంఖ్యాకమైన అనుగ్రహాలను ప్రసాదించాడు. ప్రతి మానవుడు కూడా, తన స్థాయికి తగినట్లుగా, స్వయంగా కృషి చేసి శ్రమించేంత వరకు, సర్వశక్తిమంతుడైన అల్లాహ్ సాన్నిధ్యాన్ని చేరుకోవడంలో ఇబ్బందులను ఎదుర్కొంటాడు.

సర్వశక్తిమంతుడైన అల్లాహ్ పట్ల ఉన్న ప్రేమలో, మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం గారి ప్రార్థనల స్థితి ఎలా ఉండేదనగా, ముతర్రిఫ్ తన తండ్రి నుండి ఇలా ఉల్లేఖించారు: "నేను మహా ప్రవక్త (స.అ.వ) వారి వద్దకు వెళ్ళినప్పుడు, వారు (స) ప్రార్థన చేసుకుంటున్నారు. ఆ సమయంలో వారి యద నుండి దేగులు ఉడుకుతున్న శబ్దం వంటి ధ్వని వచ్చేది."

(సునన్-నిసాయి, కితాబుల్-సహ్, బాబుల్-బుకా' ఫీ స్సలాత్, హదీస్ 1215)

వారు (స) అంత తీవ్రంగా ఏడుస్తూ, విలపిస్తూ ఉండేవారు. ఫలితముగా, దేగులలో నీళ్ళు మరుగుతున్నట్లుగా అనిపించేది.

అదేవిధంగా, ఒక ఉల్లేఖనంలో హజ్రత్ ఆయిషా (రజి) ఇలా వివరించారు. దీనిని నేను గత జుమా ప్రసంగంలో ఇప్పటికే ప్రస్తావించాను. వారు (స) ఎంతగా ఆరాధన చేసేవారంటే మరియు నమాజ్ కోసం నిలబడేవారంటే, ప్రవక్త (స) పాదాలు వాచిపోయేవి.

(సహీ బుఖారీ, కితాబుతఫ్సీర్, సూరా-ఫతహ్ యొక్క తఫ్సీర్, బాబ్ ఖౌలుహు లియఘ్ఫిరు లకల్లాహు మా తఖద్దమా...', హదీస్ 4837)

హజ్రత్ ముస్లేహ్-ఎ-మౌవూద్ రజి, హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లంకు అల్లాహ్ పట్ల ఉన్న ప్రేమ మరియు ఆరాధన గురించి ప్రస్తావిస్తూ ఒక చోట ఇలా పేర్కొన్నారు.

మహా ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం) జీవితం గురించి నేను గత జుమా ప్రసంగంలో కూడా ఈ చిన్న భాగాన్ని ఇంతకు ముందు ప్రస్తావించాను, కానీ దీనికి సంబంధించి మరికొంత వివరాలు ఉన్నాయి, వాటిని కూడా నేను ప్రస్తావిస్తాను. తద్వార సర్వశక్తిమంతుడైన అల్లాహ్ పట్ల మహా ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం) ఉన్నటు వంటి ప్రేమ మరియు అభిమానానికి మరింత స్పష్టత లభిస్తుంది. హజ్రత్ ముస్లేహ్-ఎ-మౌవూద్ రజి ఇలా వ్రాశారు: హజ్రత్ ఆయిషా (రజి) ఇలా తెలిపారు. అల్లాహ్ ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం) తుది క్షణాలపై ఉన్నప్పుడు, తీవ్రమైన బలహీనత కారణంగా, వారు (స) నమాజ్‌ను చదివించలేక పోయారు. అందువల్ల, వారు (స) హజ్రత్ అబూ బకర్ రజి ను నమాజ్ చదివించమని

ఆదేశించారు. హజ్రత్ అబూ బకర్ రజి నమాజ్ చదివించడం ప్రారంభించినప్పుడు, అల్లాహ్ ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం) కొంత మెరుగ్గా భావించి, నమాజ్‌లో చేరడానికి తన ఇంటి నుండి బయలుదేరారు. హజ్రత్ ఆయిషా (రజి) ఇలా వివరించారు. హజ్రత్ అబూబకర్ రజిను నమాజ్ చదివించమని ఆదేశించిన తరువాత, మహా ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం) కొంచెం మెరుగ్గా భావించి నప్పుడు, వారు నమాజ్‌కు వెళ్ళడానికి కొంతమంది మనుషుల సహాయం తీసుకున్నారు. ఆ దృశ్యం ఇప్పటికీ తన కళ్ళ ముందు మెరుస్తుందని ఆమె వివరిస్తారు: తీవ్రమైన బాధ కారణంగా మహా ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం) దారిలో తమ పాదాలను ఈడ్చుకుంటూ వెళ్ళారు. వారు (స) మసీదుకు చేరుకున్నప్పుడు, హజ్రత్ అబూబకర్ రజి వెనుకకు రావడానికి సంకల్పించుకున్నారు. మహా ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం) వారి సంకల్పాన్ని గ్రహించి, నమాజ్ చదివించడను కొనసాగించుము అని సైగ చేశారు. ఆ తరువాత మహా ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం)ను హజ్రత్ అబూబకర్ వద్దకు తీసుకువచ్చారు, ప్రవక్త (స) వారి రజి పక్కన కూర్చున్నారు. ఆ తర్వాత, మహా ప్రవక్త (స.అ.స) తమ ప్రార్థనను ప్రారంభించారు. హజ్రత్ అబూబకర్ ప్రవక్త (స)ను అనుసరించగా, మిగిలిన నమాజ్ చదివేవారు హజ్రత్ అబూబకర్ (ర.అ)ను అనుసరించారు.

ఈ హదీస్ స్పష్టం చేసేదేమిటంటే, ప్రవక్త (స) అనారోగ్యం ఎంత తీవ్రమైనప్పటికీ, అల్లాహ్ ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం) అల్లాహ్ స్మరణను ఎన్నడూ నిర్లక్ష్యం చేయలేదు. తరచుగా, ప్రజలు చిన్న చిన్న అనారోగ్యాల కారణంగా అన్ని రకాల నమాజ్‌లను వదిలివేయడాన్ని చూస్తుంటాము. సామూహిక ప్రార్థనలు మరియు ఇతర అంశాలకు సంబంధించిన షరతులు కూడ సాధారణంగా నిర్లక్ష్యం చేయబడతాయి. కానీ మహా ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం) గారి పరిస్థితి ఏ విధముగా ఉందనగా, చిన్న అనారోగ్య సమస్యలు అటుంచి, చివరికి వారి మరణానికి దారి తీసిన ఆ అనారోగ్యంలో కూడా, వారు (స) పదేపదే స్పృహ కోల్పోతూ, కనీసం నిలబడలేని స్థితిలో ఉన్నప్పటికీ, నమాజ్ సమయం కాగానే, వారు (స) నిశ్శబ్దంగా ఇంట్లో ఉండలేకపోయారు. ఆ క్షణంలో, అంతటి తీవ్రమైన అనారోగ్యంతో ఉన్నప్పటికీ, ప్రవక్త (స) ఇద్దరు వ్యక్తుల భుజాలపై ఆనుకుని, తడబడుతున్న అడుగులతో సామూహిక ప్రార్థనలకు హాజరయ్యారు. పైకి చూస్తే ఇది ఒక చిన్న విషయంగా అనిపించవచ్చు, కానీ మహా ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం) బాధపడుతున్న అనారోగ్యం యొక్క తీవ్రతను, ఆపై ఇద్దరు వ్యక్తుల సహాయంతో మసీదుకు రావడానికి వారిని ప్రేరేపించిన ఆరాధన పట్ల ఉన్న ప్రగాఢమైన ఉత్సాహాన్ని చూడండి, అప్పుడు ఈ సంఘటన ఒక సాధారణమైనది కాదని మీరు గ్రహిస్తారు. అంతేకాదు, అది వారి (స) హృదయంలో వెల్లివిరిసిన అచంచలమైన ఆరాధన తపనను ప్రతిబింబించే అద్దం వంటిది. అల్లాహ్ ఆరాధనే వారికి జీవనాధారమని, అది లేకుండా వారు జీవితంలో నిజమైన ఆనందాన్ని పొందలేరని గ్రహణశక్తి ఉన్న ప్రతి ఒక్కరూ గ్రహించగలరు. అందుకే వారు (స) ఖుర్రతు అయినీ ఫి స్సలాత్ అనగా "నా కళ్ళకు చల్లదనం నమాజులోనే ఉంది" అని చెప్పడం ద్వారా సూచించారు.

షరియా ప్రకారం, వారు (స) మసీదుకు వెళ్ళడానికి గానీ, సామూహిక నమాజ్ చేయడానికి గానీ ఎటువంటి నిర్బంధం లేదు, ఎందుకంటే ఇస్లామీయ చట్టం అనారోగ్యంతో ఉన్నవారిని అటువంటి షరతులను పాటించమని బలవంతం చేయదు. ఎవరైనా అనారోగ్యంతో ఉంటే, వారు ఇంట్లోనే నమాజ్ చేసుకోవచ్చు. కానీ ఇది ప్రేమతో కూడిన షరియా. ఒకవైపు ఇస్లామీయ షరియా యొక్క ఆజ్ఞ ఉంటే, మహా ప్రవక్త (స) షరియాను ఆచరించిన తీరు మాత్రం దైవభక్తిపై ఉన్న ప్రగాఢమైన ప్రేమపై ఆధారపడి ఉంది. అవి షరియా యొక్క నియమాలు, కానీ ఇవి దైవిక ప్రేమకు సంబంధించిన విషయాలు. ఇవి కేవలం నియమాలను అధిగమించిన ప్రేమ యొక్క ఆదేశాలు, వీటి నుండి ప్రేమ మరియు విశ్వాసం ధారగా ప్రవహిస్తున్నాయి.

నిస్సందేహంగా, మహా ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం) తన నమాజ్‌ను ఇంట్లో చేసుకోవడానికి షరియా అనుమతించింది. కానీ, అల్లాహ్ స్మరణ పట్ల వారికి ఉన్న ప్రేమ మాత్రం, ఏది ఏమైనప్పటికీ, అల్లాహ్ స్మరణను దాని అన్ని షరతులతో సహా నెరవేర్చాలని మరియు తన అల్లాహ్ స్మరించాలని ప్రవక్త (స)ను ప్రేరేపించింది. అనారోగ్య స్థితిలోనే వారి (స) ప్రగాఢమైన ప్రేమ మరియు విధేయత ఈ స్థాయిలో ఉన్నప్పుడు, వారు (స) ఆరోగ్యంగా ఉన్నప్పుడు పరిస్థితి ఎలా ఉండేదో ఊహించవచ్చు. తన నిజమైన అల్లాహ్ స్మరణలో వారు ఎంతటి తీవ్రమైన అభిరుచితో నిమగ్నమై ఉంటారో ఎవరైనా ఊహించవచ్చు.

మహా ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం) సర్వశక్తిమంతుడైన అల్లాహ్ పట్ల ఎంతటి బలమైన ప్రేమను కలిగి ఉన్నారంటే, తన అల్లాహ్ ప్రస్తావన రాగానే వారిలో అపారమైన అభిరుచి ప్రజ్వరిల్లేది. వారు సర్వశక్తిమంతుడైన అల్లాహ్ పట్ల అంతటి శాశ్వతమైన ప్రేమను కలిగి ఉన్నారు. ఆరోగ్యంగా ఉన్నప్పుడు మరియు అనారోగ్యంగా ఉన్నప్పుడు కూడా, అల్లాహ్ స్మరణే వారికి జీవనాధారం. మరియు ఇదే స్ఫూర్తిని వారు (స) తన ప్రజలలో మరియు తన ఉమ్మత్‌లో పెంపొందించాలని ఆకాంక్షించారు, వారు కూడా ఈ మార్గాన్ని అనుసరించాలని కోరుకున్నారు.

గత ప్రసంగంలో, నేను మహా ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం) జీవితంలోని కొన్ని అంశాలకు సంబంధించిన ఒక సంక్షిప్త హదీసును ప్రస్తావించాను. మళ్ళీ ప్రస్తావించాల్సిన కొన్ని వివరాలు ఉన్నాయి; ఆ కారణంగా, నేను వాటిని ప్రస్తావించుతున్నాను. ఒక సందర్భంలో, మహా ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం) ఒక విషయాన్ని పరిష్కరించడానికి బనూ అమర్ బిన్ ఔఫ్ వద్దకు వెళ్లారు. వారి మధ్య ఒక తగాదా మరియు వివాదం జరుగుతోంది, కాబట్టి మహా ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం) ఆ వాదనను పరిష్కరించడానికి వెళ్లారు. ఇది జరుగుతుండగా, నమాజ్ సమయం ఆసన్నమయింది, మరియు ముఅజ్జిన్ అజాన్ ఇచ్చాడు. ఆ ముఅజ్జిన్ అప్పుడు హజ్రత్ అబూబకర్ రజి వద్దకు వెళ్లి, మీరు ప్రజలకు నమాజ్ చదివించుతారా? నేను ఇఖామత్ ఇస్తానని అన్నాడు. హజ్రత్ అబూబకర్ రజి సరే అని సమాధానమిచ్చారు. అలా హజ్రత్ అబూబకర్ రజి నమాజ్ చేయడానికి నిలబడ్డారు. ఇంతలోనే, మహా ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం) కూడా వచ్చారు. ప్రజలు నమాజ్‌లో నిమగ్నమై ఉన్నారు. ఈ సమయంలో, మహా ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం) ఒక వైపు నుండి ముందుకు వచ్చి, మొదటి వరుసలో నిలబడ్డారు. ప్రవక్త (స) వచ్చిన విషయం తెలియగానే, హజ్రత్ అబూబకర్ రజికు తెలియాలనే ఉద్దేశ్యంతో ప్రజలు చప్పట్లు కొట్టడం ప్రారంభించారు. అయితే, హజ్రత్ అబూ బకర్ రజి నమాజ్ సమయంలో తన దృష్టిని మరే ఇతర దిశకు మళ్లించలేదు. వారు నమాజ్ మరియు ఆరాధనలో పూర్తిగా లీనమై ఉండేవారు, అందువల్ల వారి దృష్టి మరలలేదు. కొంతసేపు చప్పట్లు కొనసాగిన తరువాత, హజ్రత్ అబూబకర్ రజి అప్రమత్తమై, మహా ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం) వచ్చారని గ్రహించారు. మహా ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం) వారిని ఉన్నచోటనే ఉండమని సూచించారు. దీనికి, హజ్రత్ అబూబకర్ రజి తన చేతులు పైకెత్తి, ఈ గౌరవానికి సర్వశక్తిమంతుడైన అల్లాహ్‌కు కృతజ్ఞతలు మరియు స్తోత్రాలు అర్పించారు. అనంతరం, వారు వెనక్కి వచ్చి వరుసలో చేరారు. మరియు మహా ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం) ముందుకు వచ్చి నమాజ్ చదివించారు.

నమాజు పూర్తి చేసిన తర్వాత, మహా ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం) ఇలా అన్నారు, "ఓ అబూబకర్! నేను నీకు ఆదేశించినప్పుడు, నమాజ్ చదివించకుండా నిన్ను నిరోధించింది ఏమిటి?" అని అడిగారు. అందుకు హజ్రత్ అబూబకర్ రజి ఇలా సమాధానమిచ్చారు. నేను ఇంతకు ముందే చెప్పినట్లుగా " అతను అల్లాహ్ ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం) ముందు నిలబడి నమాజ్ చదివించడానికి, అబూ ఖహాఫా కుమారునికి ఏ హోదా ఉంది?. "

అప్పుడు మహా ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం) ప్రజల వైపు తిరిగి ఇలా అన్నారు, "మీరు ఎడతెరిపి లేకుండా చప్పట్లు కొడుతూ గందరగోళం సృష్టించడం నేను గమనించాను. నమాజ్ సమయంలో ఏదైనా జరిగితే, 'సుబ్‌హానల్లాహ్' అని పలకాలి. ఎందుకంటే, అలా పలికినప్పుడు అందరి దృష్టి వారి వైపు మళ్లుతుంది. ఇక చప్పట్లు కొట్టడం అనేది స్త్రీలు చేసే పని."

హజ్రత్ ముస్లేహ్-ఎ-మౌవూద్ రజి ఇలా వ్రాశారు: "ఈ హదీసు నుండి ఇంకా అనేక పాఠాలు నేర్చుకోవచ్చు అయినప్పటికీ, ఈ సమయంలో నేను మీ దృష్టిని కేవలం ఒక విషయం వైపు మాత్రమే ఆకర్షించాలనుకుంటున్నాను. అదేమిటంటే, మహా ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం) తమ జీవితాంతం, ప్రజలు నిరంతరం సర్వశక్తిమంతుడైన అల్లాహ్‌ను స్మరించుకోవడంలో నిమగ్నమై ఉండేలా చేయడానికి, సాధ్యమైన అన్ని విధాలుగా తమ శాయశక్తులా ప్రయత్నించారు.

వారు (స) స్వయంగా అల్లాహ్ స్మరణలో ఏ విధంగా నిమగ్నమయ్యారనే విషయం ఇప్పటికే వివరించబడింది. అయినప్పటికీ, ప్రతి వ్యక్తి నాలుకపై ఈ పదాలే ఉండాలని వారు (స) ఆకాంక్షించారని ఈ హదీసు తెలియజేస్తుంది."

మనం ఆత్మపరిశీలన చేసుకోవాలి. మహా ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం) తమ సమాజం నుండి ఆశించిన విధంగా, మనం కూడా సర్వశక్తిమంతుడైన అల్లాహ్ నామమును మన హృదయాలలో ఎల్లప్పుడూ స్మరించుకుంటున్నామా? మన హృదయాలలో అటువంటి వేదన, చింత ఉన్నాయా? లేక మనం కేవలం మన ప్రాపంచిక లక్ష్యాల కోసం మాత్రమే ప్రార్థన మరియు సర్వశక్తిమంతుడైన అల్లాహ్ స్మరణ వైపు మొగ్గు చూపి, సాధారణ పరిస్థితులలో వాటిని మరచిపోతున్నామా?.

మరల ఇలా వ్రాశారు: "ప్రజలు సర్వశక్తిమంతుడైన అల్లాహ్‌ను తరచుగా స్మరించాలని మహా ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం) ఆకాంక్షించారని చూపించే అనేక సంఘటనలు ఉన్నాయి. అందువల్ల, తుమ్మినప్పుడు, భోజనం ప్రారంభించేటప్పుడు మరియు ముగించిన తరువాత, నిద్రపోయే మరియు మేల్కొనే సమయంలో, నమాజ్ తరువాత, ఏదైనా ముఖ్యమైన పనిని ప్రారంభించే ముందు, వజూ (శుద్ధి) చేసుకునేటప్పుడు, సంక్షిప్తంగా చెప్పాలంటే, చాలా పనులలో ప్రవక్త (స) ప్రజలను సర్వశక్తిమంతుడైన అల్లాహ్ స్మరణ వైపు మళ్ళించేవారు. దీనిని బట్టి, వారు (స) స్వయంగా దైవ స్మరణలో నిమగ్నమై ఉండటమే కాకుండా, ఇతరులు కూడా అదే విధంగా దైవ స్మరణలో నిమగ్నమై ఉండాలని ఆకాంక్షించారని రుజువవుతుంది. ఇది ప్రవక్త (స) ప్రేమ పరిపూర్ణతకు నిదర్శనం."

హజ్రత్ ముస్లేహ్-ఎ-మౌవూద్ రజి ఇలా వ్రాశారు: "కొద్దిపాటి ఆరాధన చేసిన తరువాత అహంకారులుగా మారే చాలా మందిని నేను చూశాను. కొన్ని రోజుల నమాజ్‌లు లేదా ఆరాధన కార్యకలాపాలలో నిమగ్నమైన తరువాత, వారు తమను తాము నిరుపేద ఫిర్ఔన్ లేదా పుణ్యాత్ముల గర్వంగా భావించడం ప్రారంభిస్తారు. మరియు ప్రపంచం మరియు దానిలోని సమస్తం వారి దృష్టిలో నీచమైనవిగా మారతాయి." వారు గొప్ప గొప్ప వ్యక్తుల నిజ స్వరూపాన్ని కూడా గుర్తించలేరు. ఇక సాధారణ మానవుల సంగతి చెప్పనక్కర్లేదు, వారు సర్వశక్తిమంతుడైన అల్లాహ్‌కే తామే ఒక మేలు చేశామని కూడా చెప్పుకుంటారు. తాము చేసిన ఆరాధనలు, సర్వశక్తిమంతుడైన అల్లాహ్‌కు చేసిన ఒక మేలు లాంటివని,

మరియు ఆయన తమకు రుణపడి ఉన్నాడని వారు ఊహించుకుంటారు. దేవుడు కాపాడుగాక. ఎందుకంటే, ఒకవేళ వారు ఆయనను ఆరాధించకపోయి ఉంటే, ఆయన ఇంకేం చేసి ఉండేవాడు?. ఇంతటి తీవ్రస్థాయికి చేరని వారిలో కూడా, 'దేవుడు మనకోసం ఏమి చేస్తున్నాడు?' అని అనే స్థాయికి చేరకపోయినప్పటికీ, తమ ఆరాధన కార్యాల ఫలితంగా కొంత అహంకారాన్ని పెంచుకునే వారు చాలామంది ఉన్నారు. ఆరాధనలో నిమగ్నమైన తర్వాత కూడా, వినయ స్థితిలో స్థిరంగా నిలిచి ఉండేవారు చాలా కొద్దిమందే ఉన్నారు. నిజానికి, తమ ఆరాధనలో ఉన్నప్పటికీ వినయాన్ని నిలుపుకునే ఈ సజ్జనుల సమూహమే నిజమైన సద్గుణవంతుల సమూహంగా ఉంటుంది. వారు వినయంగా ఉంటారు, తమ ఆరాధనను దాచిపెడతారు, మరియు సర్వశక్తిమంతుడైన అల్లాహ్ పట్ల తమ ప్రేమను కూడా దాచిపెడతారు. ఆరాధించే సామర్థ్యాన్ని దేవుడు తమకు ప్రసాదించడం కేవలం అల్లాహ్ అనుగ్రహంగానే భావిస్తారు. వాస్తవానికి, ఇదే నిజమైన సజ్జనుల సమూహం.

సత్కర్మలు అంటే ఏమిటి? ప్రజలు తరచుగా అడుగుతారు. ఈ ప్రశ్నను, ముఖ్యంగా ఈ రోజుల్లో, పిల్లలు మరియు యువత తరచుగా అడుగుతారు. సర్వశక్తిమంతుడైన అల్లాహ్ సంతోషంగా ఉన్నాడో లేదో ఎలా తెలుసుకోగలమని కూడా వారు అడుగుతారు. సర్వశక్తిమంతుడైన అల్లాహ్ సరిగ్గా ఈ విధంగానే సంతోషిస్తాడు. ఒక వ్యక్తి మంచి పనులు చేసినప్పుడు మరియు వాటిని కేవలం ఆయన సంతోషం కోసమే చేసినప్పుడు. ఒక వ్యక్తి తనను తాను పరీక్షించుకోగలడు. దీనికి బయటి న్యాయనిర్ణేతను నియమించాల్సిన అవసరం లేదు. తాను చేసే మంచి పనులు నిజంగా సర్వశక్తిమంతుడైన అల్లాహ్ కోసమేనా? కాదా? అని ఒక వ్యక్తి స్వయంగా గ్రహించగలడు. ఒకవేళ అవి ఆయన కోసమే అయితే, నిశ్చయంగా అవి ఆయనకు సంతోషాన్ని కలిగిస్తాయి.

మరల ఇలా వ్రాశారు, "ఈ ప్రమాణం ద్వారా, సజ్జనులలో అగ్రగణ్యులు మరియు ప్రవక్తల నాయకుడైన మహా ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం) గారి పరిస్థితి ఎలా ఉండి ఉంటుందో అర్థం చేసుకోవచ్చు. వారు (స) సకల సద్గుణాలకు ప్రతిరూపం మరియు సకల మంచితనానికి మూల కేంద్రం. ప్రవక్త (స) ఎన్నడూ గర్వం లేదా ఆత్మస్తుతి కోసం ఆరాధన చేయలేదు. నిజానికి, వారు (స) సర్వశక్తిమంతుడైన అల్లాహ్ పట్ల దాస్య విధులను ఎంత ఎక్కువగా నెరవేర్చారో, అంతే స్థాయిలో అల్లాహ్ పట్ల వారి అభిమాన ఆకాంక్ష తేజస్సు ప్రజ్వరిల్లింది. తన ఆరాధన కారణంగా సర్వశక్తిమంతుడైన అల్లాహ్ తనకు రుణపడి ఉన్నాడని భావించడానికి బదులుగా, ప్రవక్త (స) స్వయంగా వినయపూర్వకమైన కృతజ్ఞతా భావంతో నిండిపోయి ఇలా అన్నారు: 'ఓ అల్లాహ్!, నాకు లభించే ఆరాధన అవకాశం ఏదైనా కేవలం నీ అనుగ్రహం వలనే లభించింది." ప్రవక్త (స) ఆరాధన నిరంతరాయంగా సాగేది. వారు (స) కొంత సమయం ఆరాధనలో గడిపినప్పుడు, అలా చేయగల సామర్థ్యాన్ని తనకు ప్రసాదించడం సర్వశక్తిమంతుడైన అల్లాహ్ యొక్క గొప్ప అనుగ్రహమని, మరియు ఈ అనుగ్రహానికి కృతజ్ఞత తెలియజేయడం అవసరమని ప్రవక్త (స) ధ్యానించేవారు. ఈ కృతజ్ఞతా భావంతో నిండిపోయి, వారు (స) తదుపరి ఆరాధనలో నిమగ్నమయ్యేవారు మరియు దీనిని కూడా సర్వశక్తిమంతుడైన అల్లాహ్ యొక్క అనుగ్రహంగానే భావించేవారు. ఎందుకంటే, సర్వశక్తిమంతుడైన దేవుడు తన అనుగ్రహాన్ని ప్రసాదిస్తే తప్ప కృతజ్ఞతను వ్యక్తపరిచే సామర్థ్యం అందరికీ లభించదు. (మరో మాటలో చెప్పాలంటే, కృతజ్ఞతను వ్యక్తపరిచే అవకాశం కూడా అల్లాహ్ అనుగ్రహం వలనే లభిస్తుంది.) అప్పుడు, వారి ఉత్సాహం మరియు తపన మరింత బలంగా వ్యక్తమయ్యేవి, మరియు వారు (స) మరోసారి తన ప్రభువు ఆరాధనలో లీనమయ్యేవారు. ఈ విధంగా, ఈ దాస్య సంబంధం మరియు దానికి ప్రతిఫలంగా వారిపై అల్లాహ్ ప్రేమ కొనసాగుతూ వచ్చింది. మరియు అది ఎంతగా విస్తరించిందంటే, అనేక సందర్భాలలో, ఆరాధనలో ఎక్కువసేపు నిలబడటం వలన వారి (స) పాదాలు వాచిపోయేవి. సహచరులు ఇలా అడిగేవారు, 'ఓ అల్లాహ్ ప్రవక్తా!, మీ పాపాలు ఇప్పటికే క్షమించబడినప్పుడు, మీరు ఎందుకు ఇంత శ్రమకు గురవుతున్నారు?' దీనికి ప్రవక్త (స) ఇలా సమాధానమిచ్చేవారు, 'అలాంటప్పుడు నేను కృతజ్ఞతగల సేవకుడిగా ఉండకూడదా?"

"హజ్రత్ ముగీరా బిన్ షుఅబ రజి ఇలా వివరించారు. మహా ప్రవక్త (స) నమాజ్ కోసం నిలబడినప్పుడు, వారు చాలా సేపు నిలబడేవారు (ఈ హదీసు ఇంతకుముందు కూడా ప్రస్తావించబడింది), దానివల్ల వారి (స) పాదాలు, లేదా వారి(స) కాళ్ళు వాచిపోయేవి. ప్రజలు వారి (స)తో, 'మీరు ఈ విధంగా ఎందుకు శ్రమ పడుతున్నారు?' అని అడిగినప్పుడు, వారు (స), 'నేను కృతజ్ఞతగల సేవకుడిగా ఉండకూడదా?' అని జవాబిచ్చేవారు. "అల్లాహ్ ప్రమాణం!, సర్వశక్తిమంతుడైన అల్లాహ్ పట్ల వారి(స)కున్న ఈ ప్రేమ, భక్తి ఎంత గాఢమైనవి!. వారు (స) తన శారీరక స్థితిని కూడా పట్టించుకోనంతగా, సర్వశక్తిమంతుడైన అల్లాహ్ స్మరణలో లీనమై నిలబడేవారు.

రక్త ప్రసరణ వారి పాదాల వైపు జరిగి, అవి వాచిపోయేవి. అయినప్పటికీ, ఈ ప్రేమ వారి దృష్టిని ఆ అసౌకర్యం వైపు మరల్చనిచ్చేది కాదు. వారి చుట్టూ ఉన్నవారు, వారు (స) ఏమి చేస్తున్నారోనని ఆశ్చర్యంతో చూస్తూ ఉండేవారు. వారే స్వయంగా ప్రవక్త (స) తరపున నొప్పిని అనుభవిస్తూ, ఆ నొప్పిని ప్రవక్త (స) దృష్టికి తీసుకువస్తూ, 'మీరు ఎందుకు ఇలా చేస్తున్నారు? మిమ్మల్ని మీరు ఇంత కష్టానికి, ఇంత బాధకు ఎందుకు గురిచేసుకుంటున్నారు? ప్రతి ఒక్కరూ తమ ఆరోగ్యం, సౌకర్యం గురించి కూడా కొంతైనా శ్రద్ధ వహించాలి కదా' అని అనేవారు. "అయితే, ఇతరులను కలవరపరిచిన, తీవ్రంగా కదిలించిన ఆ బాధ వారిపై ఎలాంటి ప్రభావం చూపేదికాదు. తన ఆరాధనలను తగ్గించుకోవడానికో లేదా తన ప్రభువు స్మరణలో అంతసేపు నిలబడకూడదని నిశ్చయించుకోవడానికో బదులుగా, వారు (స) అటువంటి సూచనలను వ్యతిరేకించి, వారికి ఈ విధంగా సమాధానమిచ్చేవారు: 'నేను దేవునికి కృతజ్ఞతగల సేవకుడిగా ఉండకూడదా? ఆయన నాకు ఎన్నో వరాలు ప్రసాదిస్తున్నాడు, ఎంతో అనుగ్రహం ఇస్తున్నాడు, మరియు నాతో ఎంతో దయతో వ్యవహరిస్తున్నాడు. అలాంటప్పుడు ఆయన దయకు ప్రతిఫలంగా నేను ఆయన స్మరణలో నిమగ్నం కావడంను వీడి ఆయన ఆరాధనలో నిర్లక్ష్యం చూపడం ప్రారంభించవలెనా?"

"ఈ సమాధానం ఎటువంటి నిష్కపటత్వంతో, కృతజ్ఞతతో నిండి యున్నదో తెలియజేస్తూనే మరియు వారి స్వచ్ఛమైన హృదయం యొక్క భావోద్వేగాలను వెల్లడిస్తుంది. "దేవుని స్మరణ మరియు కీర్తన పట్ల ఇంతటి ప్రచండమైన అభిమానం మరెవరికైనా ఉందా?. మరెవరైనా ఇటువంటి ఉదాహరణను చూపగలరా?. ఏ ఇతర జాతికి చెందిన ఏ పుణ్యాత్ముడైనా వారి నిష్కపటత్వానికి సాటి రాగలరా? అయినప్పటికీ గమనించండి, వారు (స) స్వయంగా ఈ భక్తికి ప్రతిరూపంగా నిలుస్తూ, తమ సమాజీకుల (ఉమ్మత్) నుండి కూడా దానినే ఆశించారు."

మరల హజ్రత్ ముస్లెహ్-ఎ-మౌవూద్ రజి గారు కొనసాగిస్తూ ఇలా తెలిపారు: మహా ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం) తమ వివిధ బాధ్యతలలో ఎంతో చురుకుగా నిమగ్నమై ఉండేవారు. "వారు (స) కేవలం ఆరాధనకే పరిమితమై, ఇతర విధులను విడిచిపెట్టలేదు. అలాగే, వారు (స) రాత్రిపూట ఆరాధనలో నిలబడి, పగలంతా నిద్రపోయేవారు కాదు. ఎందుకంటే అలా జరిగిఉంటే, సర్వశక్తిమంతుడైన అల్లాహ్ నామాన్ని వ్యాప్తి చేయడానికి, అల్లాహ్ పట్ల విధేయత మరియు శరణాగతిని నెలకొల్పడానికి పగలంతా అంకితభావంతో ఉన్నప్పుడు కనిపించినంత గాఢమైన తపన మరియు తీవ్రత స్పష్టంగా కనిపించేవి కావు.... వారే స్వయంగా ఇమామ్‌గా ఐదు పూటల నమాజ్‌లు చదివించేవారు. సుదూర ప్రాంతాల నుండి వచ్చిన ప్రతినిధి బృందాలను, రాయబారులను వారే స్వయంగా కలుసుకుని, వారి అభ్యర్థనలకు సమాధానమిచ్చేవారు. వారే స్వయంగా సైనిక దండయాత్రలకు నాయకత్వం వహించారు. వారే సహచరులకు పవిత్ర ఖురాన్‌ను బోధించారు. వారే స్వయంగా న్యాయనిర్ణేతగా వ్యవహరిస్తూ, రోజంతా ప్రజల మధ్య తలెత్తే వివాదాలను పరిష్కరించారు. వారు రోజంతా సంపద మరియు ఖజానా వ్యవహారాలను నిర్వహించడం, రాజ్య పరిపాలనను పర్యవేక్షించడం, ఇస్లామీయ బోధనల అమలును నిర్ధారించడం, తన భార్యల హక్కులను నెరవేర్చడం, మరియు ఇంటి పనులలో కూడా పాల్గొనడం వంటివి చేసేవారు. అయినప్పటికీ, ఈ పనులన్నీ చేసిన తర్వాత, అలసటతో కుప్పకూలిపోయి సూర్యోదయం వరకు మంచంలోనే పడి ఉండటానికి బదులుగా, వారు పదేపదే మేల్కొనుచూ అల్లాహ్‌ను కీర్తించి, స్తుతించేవారు. అర్ధరాత్రి గడిచిన తరువాత, మేల్కొని వజూ (శుద్ధి) చేసుకొని, నలుదిక్కులా నిశ్శబ్దం, నిశ్చలత ఆవరించిన సమయంలో, తన ప్రభువు ఎదుట సంపూర్ణ వినయంతో, భక్తితో ఒంటరిగా నిలబడేవారు. వారు పవిత్ర ఖురాన్‌ను పఠిస్తూ, చాలా సేపు నమాజ్‌లో నిలబడే ఉండేవారు, ఎంతగా అంటే వారి పాదాలు వాచిపోయేవి. హజ్రత్ అబ్దుల్లా బిన్ మసూద్ రజి గారు ఇలా వివరించారు, 'ఒకసారి నేను మహా ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం) పక్కన నమాజులో నిలబడ్డాను, కానీ అది నాకు ఎంత కష్టంగా అనిపించిందంటే, నా కాళ్ళు నా శరీర బరువును మోయలేకపోయాయి, మరియు బలం లేకపోవడం వల్ల నేను ఇక నిలబడలేకపోయాను, నమాజ్‌ను మధ్యలోనే ఆపి పారిపోవాల్సి వస్తుందేమో అనిపించింది." ఇది మహా ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం) కంటే చాలా చిన్నవాడైన ఒక యువకుడి సాక్ష్యం. దీని ద్వారా మహా ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం) గారి భక్తి బలం మరియు తీవ్రతను మనం ఊహించవచ్చు. వారి వయసు పైబడినప్పటికీ మరియు రోజంతా ఇతర పనులతో తీరిక లేకుండా ఉన్నప్పటికీ, వారు చాలా సమయం వరకు ఆరాధనలో నిలబడేవారు. కాని యువకులు, అందులోనూ బలవంతులైన యువకులు కూడా వారితో పాటు నిలబడలేక అలసిపోయేవారు. ఈ ఆరాధనను ఇంత తీవ్రతతో ఎందుకు చేశారు? ఏ కారణం చేత వారు(స) ఈ కష్టాన్ని సహించారు? కేవలం వారు దైవానుగ్రహం గల వ్యక్తి కావడం వలనే. వారి హృదయం నిరంతరం దైవ స్మరణ వైపు ఆకర్షించబడి, ఎల్లప్పుడూ ఆయన స్మరణ వైపు ప్రేరేపించబడింది. వారి హృదయం సర్వశక్తిమంతుడైన అల్లాహ్ పట్ల ప్రేమతో పొంగిపోయింది.

(సిరతున్ నబీ(స), సంపుటి 1, పేజీలు 131-140 నుండి గ్రహించబడింది, హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజి)

అబూ సలమా బిన్ అబ్దుర్ రహ్మాన్ ఇలా వివరించారు. తాను ఒకసారి హజ్రత్ ఆయిషా(రజి)ను, మహా ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం) రమజాన్ మాసంలో ఎలా నమాజ్ చేసేవారని అడిగారు. రమజాన్ మళ్ళీ సమీపిస్తోంది, మరియు మనం రమజాన్‌లోనే కాకుండా దానికి ముందు కూడా ఆరాధనలో నిమగ్నమవ్వాలి. అయినప్పటికీ, హజ్రత్ ఆయిషా(రజి) ఇలా సమాధానమిచ్చారు, "అల్లాహ్ యొక్క సందేశహరుడు (సల్లల్లాహు అలైహి వసల్లం) రమజాన్‌లో గానీ లేదా మరే ఇతర మాసంలో గానీ,తహజ్జుద్ నమాజ్‌లో 11 రకాతుల కంటే ఎక్కువ ఎప్పుడూ చేయలేదు. వారి నమాజ్ ఎలా ఉండేది?. వారు (రజి) ఇలా చెప్పారు. "ప్రవక్త (స) 11 రకాతులకు మించి నమాజ్ చేసేవారు కాదు. వారు (స) నాలుగు రకాతులు చేసేవారు. వాటి అందం, నిడివి గురించి అడగవద్దు. ఆ తర్వాత మరో నాలుగు రకాతులు చేసేవారు. మళ్ళీ, వాటి అందం, నిడివి గురించి అడగవద్దు. ఆ తర్వాత, వారు (స) మూడు రకాతుల నమాజ్ చేసేవారు." మరల ఇలా అన్నారు: "నేను ఒకసారి ఇలా అడిగాను, 'ఓ అల్లాహ్ ప్రవక్తా! మీరు విత్ర్ నమాజు చేసే

ముందు నిద్రపోతారా?’ (అంటే, నాలుగు రకాతుల తర్వాత, చివరి మూడు రకాతుల ముందు కాసేపు విశ్రాంతి తీసుకుంటారా అని అర్థం). అందుకు మహా ప్రవక్త (స.అ.స) ఇలా సమాధానమిచ్చారు: ‘నా కళ్ళు నిద్రపోతాయి, కానీ నా హృదయం నిద్రపోదు. అది అల్లాహ్ ప్రేమలో మేల్కొనే ఉంటుంది.”

**(సహీ-బుఖారీ, కితాబుల్-మనాఖిబ్, బాబ్ కాన నబియ్యు తనాము ఐనుహు వ లా యనాము ఖల్బుహు, హదీసు 3569)**

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం గారు మహా ప్రవక్త (స.అ.స) జీవితాన్ని మరియు దేవునితో వారికున్న సాన్నిహిత్యాన్ని వివరిస్తూ ఇలా వ్రాశారు: “మరొక సందర్భంలో, మహా ప్రవక్త (స)కు దేవునితో ఉన్న సాన్నిహిత్యాన్ని వివరిస్తూ, పవిత్ర ఖురాన్ ఇలా చెబుతోంది:

قُلْ إِنَّ صَلَاتِي وَنُسُكِي وَمَحْيَايَ وَمَمَاتِي لِلَّهِ رَبِّ الْعَالَمِينَ-(الانعام:163) అనగా ఇలా చెప్పుము: ‘నా ప్రార్థన, నా త్యాగం, నా జీవితం మరియు నా మరణం ఇవన్నీ సకల లోకాల ప్రభువైన అల్లాహ్ కోసమే.” (అన్ఆమ్ :163) “మరో మాటలో చెప్పాలంటే, ప్రజలకు ఇలా ప్రకటించుము: ‘నా స్థితి ఎలా ఉన్నదనగా, నేను నా ఉనికిని పూర్తిగా విస్మరించి (నాలో నేను లీనమైపోయి), నా ఆరాధన అంతటినీ పూర్తిగా దేవునికే అంకితం చేశాను.’ ఒక వ్యక్తి పరిపూర్ణతను సాధించేంత వరకు, అతను దేవునిని స్వచ్ఛంగా ఆరాధించలేడనే వాస్తవాన్ని ఇది సూచిస్తుంది. అటువంటి వ్యక్తి యొక్క ఆరాధనలో కొంత భాగం దేవునికి అంకితమైతే, మరికొంత భాగం స్వార్థపూరిత ఉద్దేశాల నుండి ఉద్భవిస్తుంది. ఎందుకంటే, ఆరాధన యొక్క సారాంశం దేవుని కోసం గొప్పతనాన్ని, వైభవాన్ని ఆకాంక్షించడమే అయినప్పటికీ, అటువంటి వ్యక్తి మాత్రం తన సొంత గొప్పతనాన్ని, వైభవాన్ని కోరుకుంటాడు. అదే విధముగా, అతని ఆరాధనలో కొంత భాగం ప్రజల కోసం కూడా ఉంటుంది; ఎందుకంటే, కేవలం దేవునికి మాత్రమే చెందాల్సిన వైభవం, గొప్పతనం, శక్తి మరియు అధికారాన్ని అతను పాక్షికంగా దేవుని సృష్టికి కూడా ఆపాదిస్తాడు. కాబట్టి, అతను దేవునిని ఆరాధించినట్లే, తన సొంత అస్తిత్వాన్ని మరియు ఇతర సృష్టిని కూడా ఆరాధిస్తాడు. వాస్తవానికి, అతను తన ఆరాధనలో కొంత భాగాన్ని లౌకిక సాధనాలకు కూడా సమర్పిస్తాడు. ఎందుకంటే, దేవుని సంకల్పం మరియు నిర్ణయం ముందు, సృష్టి మరియు వినాశన ప్రక్రియలో ఈ లౌకిక సాధనాలు కూడా జోక్యం చేసుకుంటాయని అతను విశ్వసిస్తాడు.” అందువల్ల, అటువంటి వ్యక్తి సర్వశక్తిమంతుడైన దేవుని యొక్క నిజమైన ఆరాధకుడు కాలేడు, ఎందుకంటే అతను కొన్నిసార్లు దేవుని గొప్పతనాన్ని తనతో, మరికొన్నిసార్లు ఇతర సృష్టితో, ఇంకా కొన్నిసార్లు ప్రాపంచిక సాధనాలతో కూడా ముడిపెడతాడు. అందుకు భిన్నముగా నిజమైన ఆరాధకుడు అంటే తన గొప్పతనాన్ని, వైభవాన్ని మరియు అధికారాన్ని మరే ఇతర విషయానికి సంబంధం లేకుండా కేవలం దేవునికి మాత్రమే కేటాయించేవాడు. ఇదే దేవుని యొక్క నిజమైన ఏకత్వం మరియు ఒక వ్యక్తి యొక్క ఆరాధన అటువంటి స్థాయికి చేరుకున్నప్పుడు, అప్పుడే అతన్ని దేవుని యొక్క నిజమైన ఆరాధకుడు అని పిలవవచ్చు. అటువంటి వ్యక్తి తన నాలుకతో దేవుడు ఒక్కడే మరియు ఆయనకు భాగస్వామి లేడని అనగా లా ఇలాహా ఇల్లల్లాహు అని ఎలా ప్రకటిస్తాడో, అలాగే అతను ఆచరణలో, అంటే తన ఆరాధన ద్వారా దేవుని ఏకత్వానికి సాక్ష్యమిస్తాడు. పైన పేర్కొన్న వచనంలో ప్రస్తావించబడిన పరిపూర్ణత యొక్క ఉన్నత స్థాయి ఇదే. దీనిలో మహా ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం) తన ఆరాధన అంతా కేవలం దేవునికి మాత్రమేనని ప్రజలకు ప్రకటించమని ఆదేశించబడ్డారు. అంటే అతని ఆరాధనలో అతని అంతరాత్మకు, విస్తృత సృష్టికి మరియు ప్రాపంచిక సాధనాలకు ఎటువంటి భాగం లేదు. ఆ తర్వాత ఆ సూక్తి ఇలా చెబుతుంది: “నా బలి కూడా ప్రత్యేకంగా దేవునికి మాత్రమే అంకితం చేయబడింది, అలాగే నా జీవితం మరియు నా మరణం కూడా.” గుర్తుంచుకోండి, అరబిక్ నిఘంటువు ప్రకారం ‘నసికా’ అంటే ‘బలి’ అని, మరియు ఈ సూక్తిలో కనిపించే ‘నుసుక్’ అనే పదం దాని బహువచన రూపం అని తెలుస్తుంది. అంతేకాకుండా, ఈ పదానికి ఆరాధన అనే అర్థం కూడా ఉంది. అందువల్ల, ఇక్కడ ఉపయోగించిన పదం ఆరాధన మరియు బలి అనే రెండు అర్థాలకూ వర్తిస్తుంది. ఒక వ్యక్తి యొక్క అహం, విస్తృత సృష్టి, మరియు ప్రాపంచిక సాధనాలకు తావులేని పరిపూర్ణ ఆరాధన వాస్తవానికి ఒక బలి అని ఇది నిరూపిస్తుంది. అంతేకాకుండా, పరిపూర్ణ బలి అంటే నిజానికి పరిపూర్ణ ఆరాధన. ఆ తర్వాత ఆ సూక్తి ఇలా చెబుతుంది: ‘నా జీవితం మరియు నా మరణం రెండూ దేవుని కొరకే.’ ఈ చివరి పదబంధం ‘బలి’ అనే పదానికి ఒక వివరణ, తద్వారా మేక, ఆవు లేదా ఒంటెను వధించడం అని ఎవరూ తప్పుగా అర్థం చేసుకోకుండా ఉంటారు. అందువల్ల, ‘నా జీవితం, నా మరణం కేవలం దేవుని కోసమే’ అనే మాటలు, ఈ సందర్భంలో త్యాగం యొక్క అసలు ఉద్దేశ్యం ఒకరి ఆత్మను త్యాగం చేయడమేనని స్పష్టంగా అర్థమవుతుంది. ఖుర్బానీ లేదా త్యాగం అనే పదం ‘సామీప్యం’ అని అర్థం వచ్చే ‘ఖుర్బ్’ నుండి తీసుకోబడింది. శరీరానికి సంబంధించిన అన్ని కోరికలు, వాంఛలు నశించినప్పుడు దేవుని సామీప్యం లభిస్తుందనే వాస్తవాన్ని ఇది సూచిస్తుంది. సంక్షిప్తంగా, ఈ సూక్తి మహా ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం) దైవానికి ఎంత పరిపూర్ణంగా దగ్గరగా ఉన్నారో చెప్పడానికి ఒక గొప్ప నిదర్శనం. ఇది మహా ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం) దైవానికి ఎంత పరిపూర్ణంగా దగ్గరగా ఉన్నారో చెప్పడానికి బలమైన సాక్ష్యంగా నిలుస్తుంది. ఈ సూక్తి ప్రకారం, మహా ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం) దేవునిలో ఎంతగా లీనమైపోయారంటే, వారి జీవితంలోని ప్రతి శ్వాస, చివరికి వారి మరణం కూడా పూర్తిగా దేవునిదే అయిపోయింది. వారి అస్తిత్వంలో అహం, ఇతర సృష్టి, ప్రాపంచిక సాధనాలకు ఏమాత్రం స్థానం లేకుండా పోయింది. వారి ఆత్మ ఎంత నిష్కపటంగా దేవుని సన్నిధిలో సాష్టాంగం చేస్తుందంటే, అందులో దేవుడు తప్ప మరే ఇతర అంశం యొక్క స్వల్పమైన కల్తీ కూడా కనబడదు.

**(అస్మతుల్ అన్బియా అలైహిముస్సలాం, రూహాని ఖజాయిన్ సంపుటి 18, పుటలు 664-666)**

మరొక సందర్భంలో, హజ్రత్ అఖ్దస్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇలా పేర్కొన్నారు:

“అల్లాహ్ కొన్ని విషయాలను అనుమతించినప్పటికీ, ఒక వ్యక్తి తన జీవితం మొత్తాన్ని ఆ విషయాలకే అంకితం చేయాలని దీని అర్థం కాదు. తన దాసులను వర్ణిస్తూ, దేవుడు ఇలా సెలవిచ్చాడు: యబీతూన లి రబ్బిహిం సుజ్జదన్ వ ఖియామన్ (ఫుర్కాన్: 65) అనగా, వారు తమ ప్రభువు సన్నిధిలో సాష్టాంగపడుతూ, నిలబడి రాత్రులను గడుపుతారు. అనగా వారు తమ ప్రభువు కోసం రాత్రి మొత్తం సాష్టాంగపడుతూ మరియు ప్రార్థనలో నిలబడి గడుపుతారు. ఇప్పుడు దీనిని ఆలోచించండి. రేయింబవళ్లు తన భార్యల వ్యవహారాల్లోనే మునిగి తేలే ఒక వ్యక్తి, దేవుని చిత్తానికి అనుగుణంగా రాత్రివేళ ఆరాధనలో ఎలా గడపగలడు? ఎందుకంటే అటువంటి వ్యక్తి విషయంలో, అతను తన భార్యలను దేవునికి భాగస్వాములుగా చేస్తాడు. మహా ప్రవక్త (స) కు తొమ్మిది మంది భార్యలు ఉండేవారు, అయినప్పటికీ, వారు రాత్రులన్నీ దేవుని ఆరాధనలోనే గడిపేవారు. ఒక రాత్రి, మహా ప్రవక్త (స) తో గడిపే వంతు ఆయిషా సిద్దీఖ (రజి) గారిది. రాత్రి కొంత భాగం గడిచిన తర్వాత, ఆమె నిద్రలేచి చూసేసరికి మహా ప్రవక్త (స) అక్కడ లేరు. బహుశా ప్రవక్త (స) వేరే భార్య వద్దకు వెళ్లి ఉంటారని ఆమెకు ఒక ఆలోచన కలిగింది. ఆమె వెంటనే ప్రతి ఇంటిలోనూ వెతికారు, కానీ వారు ఎక్కడా కనిపించలేదు. చివరకు, ఆమె ప్రవక్త(స)ను శ్మశానవాటికలో, సాష్టాంగపడి ఏడుస్తూ ఉండగా చూశారు. మహా ప్రవక్త (స) తన ప్రాణసమానమైన, ప్రేమగల భార్యను వదిలిపెట్టి, మృతుల నివాసమైన శ్మశాన వాటికకు వెళ్లి అక్కడ ఎలా ఏడ్చారో గమనించండి. ఈ సందర్భంలో, మహా ప్రవక్త (స) తన భార్యలను కేవలం స్వసుఖం కోసమో లేదా కామవాంఛల తృప్తి కోసమో వివాహం చేసుకున్నారని చెప్పగలమా? (కొందరు విమర్శకులు ఆరోపించినట్లుగా). కాబట్టి, దేవుని ఉద్దేశం ఏమిటంటే, మీరు శారీరక వాంఛలకు లోబడి పోకూడదు; ఒక వ్యక్తికి ఒకటి కంటే ఎక్కువ మంది భార్యలు ఉండటం అనేది సంపూర్ణ ధార్మికతను సాధించడం కోసమైతే, మరియు నిజమైన, వాస్తవమైన అవసరం ఏర్పడినప్పుడు మాత్రమే బహుభార్యత్వం అనుమతించబడుతుందని బాగా గుర్తుంచుకోండి.” (మల్ఫూజాత్, 1984, సంపుటి 7, పుట 66)

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారు జమాత్ సభ్యులకు సాధారణంగా ఈ విధంగా సలహా ఇచ్చారు: ధర్మాన్ని దృష్టిలో ఉంచుకొని, అవసరం ఏర్పడితే, ఒక వ్యక్తి ఒకరి కంటే ఎక్కువ మంది భార్యలను కలిగి ఉండవచ్చు; అయితే, కేవలం వ్యక్తిగత కోరిక మరియు కామం కోసం ఒక వ్యక్తి వివాహం చేసుకోవడం లేదా ఒకరి కంటే ఎక్కువ మంది భార్యలను కలిగి ఉండటం జరగకూడదు. ఈ రోజుకీ, ఈ విషయంపై ఫిర్యాదులు అందుతూనే ఉన్నాయి. ఇస్లాం అటువంటి ప్రవర్తనను అనుమతించదు. ఆ అవసరం చట్టబద్ధమైనదిగా మరియు సమర్థనీయమైనదిగా ఉండాలి. ఈ కారణంగానే ఇస్లాంపై అభ్యంతరాలు లేవనెత్తబడుతున్నాయి, ఎందుకంటే చట్టవిరుద్ధంగా వివాహం చేసుకున్నవారు, ఇస్లాం అటువంటి వివాహాలను అనుమతిస్తుందనే అభ్యంతరాన్ని లేవనెత్తుతున్నారు. కానీ ముస్లింలు మరియు అభ్యంతరాలు లేవనెత్తేవారు ఇద్దరూ గుర్తుంచుకోవలసిన విషయం ఏమిటంటే, ఈ అనుమతికి కొన్ని షరతులు జతచేయబడి ఉన్నాయి మరియు వాటిని నెరవేర్చడం తప్పనిసరి.

మరో కథనంలో హజ్రత్ అనస్ రజి ఇలా వివరించారు: మహా ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం) ఇలా అన్నారు: ఈ హదీసును నేను గత ప్రసంగంలో కూడా ప్రస్తావించాను. “లౌకిక విషయాలలో, భార్యలు మరియు పరిమళం నాకు ప్రియమైనవిగా చేయబడ్డాయి, కానీ నేను అన్నిటికన్నా ఎక్కువగా ప్రేమించేది మరియు నా కన్నులకు ఆనందాన్ని కలిగించేది నమాజ్.” (సునన్ -నిసాయి, కితాబ్ ఇష్రాతున్నిసా, బాబ్ హుబ్బున్నిసా, హదీస్ 3391)

J.K WOOD WORKS Mob.9393727201
Spl.Capboard & Interior 7989385296
#8-125/A, Chandanagar, Hyderabad
దుఆ ఆశించువారు: SK Meera sb, Jagadth giri gutta, Hyderabad, (Telangana)


Love for All Hatred for None
99493-56387
Prop:Muhammad Saleem
MASROOR HOTEL
TEA, TIFFIN, MEALS, CHICKEN-BIRYANI, FAST-FOOD AVAILABLE HERE
Near Naidu Petrol Pump, Khammam Rd. Warangal (Telengana)
Mohammad Saleem (Naib Ameer Zila Jamat Ahmadiyya Warangal (Telengana)

నేను దీనిని మళ్ళీ ప్రస్తావిస్తున్నాను, ఎందుకంటే హజ్రత్ ముస్లేహ్-ఎ-మౌవూద్ రజి గారు దీనికి సంబంధించి ఇచ్చిన సవివరమైన వివరణ దొరికింది. వారు రజి ఇలా వివరించారు:" ఖుర్రతు అయినీ ఫిస్సలాత్ అనగా నా కనుల చల్లదనం ప్రార్థనలో ఉంచ బడింది.' ఇది కూడా, ఇతర మతాలతో పోలిస్తే ఇస్లాం కలిగి ఉన్న ఒక విశిష్టమైన గొప్పతనం.

ప్రపంచంలో ఏ జాతిలోనూ సలాత్ (నమాజ్) వలె ఆరాధనలో క్రమబద్ధత నెలకొల్పబడలేదు. గత మతాలన్నీ బాహ్య కదలికలకే ప్రాధాన్యత నిచ్చాయి, లేదా ఆరాధన సమయాల మధ్య చాలా ఎక్కువ వ్యవధి ఉండటం వల్ల ఆధ్యాత్మికత బలహీనపడింది. ఇస్లాం మాత్రమే గొప్ప మతం, దీని అనుచరులు రోజుకు ఐదుసార్లు ఆరాధన చేయాలని పిలుపునిస్తారు. ఐదు పూటల నమాజులు విధిగా చేయబడి నందున, వాటిని ఆచరించడం కూడా అవసరమనే వాస్తవాన్ని ప్రజలు గ్రహించాలి. తద్వారా ఆధ్యాత్మికత పరిరక్షించ బడుతుంది మరియు వ్యక్తి కేవలం లౌకిక విషయాలలోనే నిమగ్నమై ఉండకుండా ఉంటాడు. హజ్రత్ ముస్లేహ్-ఎ-మౌవూద్ రజి ఇలా వ్రాశారు, "క్రైస్తవులు మరియు హిందువులు వారానికి ఒకసారి ఆరాధనకు వెళ్తారు. వారిలో కొందరు పగలు మరియు రాత్రి ఆరాధన చేసే అవకాశం ఉంది, కానీ ఇక్కడ సామూహిక ఆరాధనను సూచిస్తుంది. రోజుకు చాలాసార్లు ఆరాధన చేయాలనే ఆజ్ఞను మహా ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం)కు మాత్రమే ఇచ్చారు. అంతేకాకుండా, 'సలాత్' అనే పదానికి ప్రార్థన అనే అర్థం కూడా ఉంది, మరియు ఈ విధంగా మహా ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం) ప్రార్థనకు గొప్ప ప్రాధాన్యత ఇచ్చారు. ఇతర మతాల ఆరాధన పద్ధతులలో, బాహ్య వ్యక్తీకరణలకు ప్రాధాన్యత ఇవ్వబడింది మరియు వివిధ మార్గాల ద్వారా ఆరాధనలో ఆనందాన్ని సృష్టించడానికి ప్రయత్నాలు జరిగాయి. ఉదాహరణకు, ఆర్యులు మరియు క్రైస్తవులు పాడుతారు మరియు సంగీతం వాయిస్తారు. కానీ మహా ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం) ఇలా అన్నారు, 'నాకు ఒక ఆరాధన రూపం ప్రసాదించబడింది, దానిలో నిజమైన ఆనందం ఉంది. ఆ ఆనందంతో మరే ఇతర మతం పోటీపడలేదు."

(సిరతున్నబీ (స), సంపుటి 2, పేజీ 263)

మొత్తానికి అది గానం మరియు సంగీతం కాదు, సర్వశక్తిమంతుడైన అల్లాహ్ యొక్క నిశ్శబ్ద ఆరాధన. ఆయన స్తోత్రాన్ని మరియు పవిత్రతను వివరించడం. ఆయన శ్రేష్ఠతలను కీర్తించడం. ఆ తర్వాత ఏడవడం మరియు ప్రార్థించడం. ఇవే నిజమైన మాధుర్యాన్ని కలిగిన ఆరాధనా రూపం. దీని ద్వారా సర్వశక్తిమంతుడైన అల్లాహ్ పట్ల ప్రేమ కూడా పెరుగుతుంది.

అందువల్ల, మహా ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం) గారి ఉన్నతమైన ఆదర్శాన్ని అనుసరించి, మన ప్రార్థనలలో మరియు ఆరాధనలో ఈ స్థాయిని సాధించడానికి మనం కృషి చేయాలి. అప్పుడే మనం నిజంగా ముస్లింలమని పిలవబడతాము.

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం హజ్రత్ మీర్ నాసిర్ నవాబ్ సాహిబ్‌కు ఒక లేఖ రాశారు, అందులో ఇలా పేర్కొన్నారు:

"మీ ఆచరణాత్మక మార్గం గురించి మీరు అడిగిన విషయానికి వస్తే, మీరు మహా ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం)ను నిజంగా అనుసరించడం పట్ల మొగ్గు చూపాలి. మహా ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం) అత్యధిక స్థాయిలో ప్రేమను చూపిన రెండు అంశాలు ఉన్నాయి. ఒకటి నమాజ్, మరొకటి జిహాద్. నమాజ్ విషయానికి వస్తే, మహా ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం) ఇలా అన్నారు: ఖుర్రతు అయినీ ఫిస్సలాతి అనగా 'కంటికి ఆనందాన్నిచ్చేది నమాజ్‌లో ఉంచ బడింది". జిహాద్ గురించి వారు (అ) ఇలా అన్నారు: 'సర్వశక్తిమంతుడైన అల్లాహ్ మార్గంలో నేను చంపబడాలని, తిరిగి బ్రతికించబడాలని, మళ్ళీ చంపబడాలని, తిరిగి బ్రతికించబడాలని, ఆపై మళ్ళీ చంపబడాలని నేను కోరుకుంటున్నాను."

ఇలా చెప్పిన తరువాత, హుజూర్ (అ) ఇలా అన్నారు: "నేటి యుగంలో, జిహాద్ ఒక ఆధ్యాత్మిక రూపాన్ని సంతరించుకుంది. మరియు ఈ రూపంలోని జిహాద్ అంటే ఇస్లాం సందేశాన్ని నిలబెట్టడానికి కృషి చేయడం. ప్రత్యర్థుల ఆరోపణలకు ప్రతిస్పందించడం. ఇస్లాం అనే సత్య ధర్మం యొక్క శ్రేష్ఠతలను ప్రపంచంలో వ్యాప్తి చేయడం. మరియు మహా ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం) యొక్క సత్యసంధతను ప్రపంచానికి తెలియజేయడం. సర్వశక్తిమంతుడైన అల్లాహ్ ప్రపంచంలో మరేదైనా రూపాన్ని వ్యక్తపరిచేంత వరకు ఇదే జిహాద్."

(మక్తుబాత్-ఎ-అహ్మద్, 2022, సంపుటి 3, పేజీ 9)

ఈ విధంగా, మనం మన ఆరాధన స్థాయిని మరియు సర్వశక్తిమంతుడైన అల్లాహ్ పట్ల మన ప్రేమను కూడా ఉన్నత స్థాయికి తీసుకువెళ్ళినప్పుడు మాత్రమే, కలంతో చేసే మన జిహాద్‌పైనా మరియు మన ప్రచార ప్రయత్నాలపైనా ఆశీస్సులు కురిపిస్తాయి. మనం ఈ జిహాద్‌లో పాల్గొనాలని కోరుకుంటే, సర్వశక్తిమంతుడైన అల్లాహ్ పట్ల ప్రేమను మరియు ప్రార్థనలను మనం తప్పక గుర్తుంచుకోవాలి. మన ఆరాధన కార్యాల పట్ల కూడా మనం శ్రద్ధ వహించాలి. మహా ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం) యొక్క ఆదర్శాన్ని అనుసరిస్తూ మనం మన ప్రయత్నాలను చేసినప్పుడే అవి ఆశీర్వదించబడతాయి. అలా చేయడానికి సర్వశక్తిమంతుడైన అల్లాహ్ మనకు సామర్థ్యాన్ని ప్రసాదించుగాకా!.

ఈ రోజు, జమాత్-ఎ-అహ్మదీయ బంగ్లాదేశ్ తమ జల్సా సాలానను నిర్వహిస్తోంది. ఆ ప్రాంతంలో తీవ్రమైన వ్యతిరేకత ఉంది. వారి కోసం కూడా ప్రార్థించండి, సర్వశక్తిమంతుడైన అల్లాహ్ వారందరినీ తన రక్షణలో ఉంచాలని, మరియు వారి జల్సా శాంతియుతంగా, విజయవంతంగా జరగాలని దుఆ చేయగలరు.

---

(2వ పేజి తరువాత) హజ్రత్ అఖ్దస్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి రచనల సంకలనమైన రూహానీ ఖజాయిన్, అహ్మదియ్యా ఖలీఫాల విజ్ఞాన సంపద, ఇతర జమాఅత్ సాహిత్యపు ప్రచురణల ప్రారంభం కూడ శుభప్రదమైన అహ్మదియ్య ఖలీఫాల కాలంలో వేగవంతముగా కొనసాగుతుంది. ఈ గ్రంథాలు ప్రపంచానికి చెందిన అనేక భాషలలో కూడ ప్రచురించబడ్డాయి. కేవలం గ్రంథాలను ప్రచురించడమే కాకుండా, ఖాదియాన్ నుండి వెలువడుతున్న పత్రికల వలే ప్రపంచంలోని ఇతర దేశాల నుండి కూడ జమాఅత్ పత్రికలు, సంచికల వంటి ప్రచురణ కూడ ప్రారంభించడమైనది. నేడు ప్రపంచంలోని అనేక దేశాలలో అనేక భాషలలో జమాఅత్ పత్రికలు ప్రచురించబడు తున్నాయి.

హజ్రత్ అఖ్దస్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారిపై "వసీ మకానక " అనే దైవవాణి అవతరించింది. ఫలితముగా అల్లాహ్ గృహాలు మరియు అతని పేద దాసుల గృహాల నిర్మాణ పరంపర ప్రారంభమైనది. ప్రపంచ వ్యాప్తముగా నేడు వేలాది సంఖ్యలో మస్జిద్‌లు నిర్మించబడ్డాయి. అదే విధముగా దైవదాసుల గృహాలు కూడ అధిక సంఖ్యలో నిర్మించబడ్డాయి.

ఇవియే గాకుండా, అహ్మదియ్య ఖిలాఫత్ ద్వార నిస్సహాయ మానవుల కొరకు ఆసుపత్రులను, పేద విద్యార్థుల శిక్షణ కొరకు పాఠశాలలను ప్రారంభించడం జరిగింది. ఇవి కూడ అహ్మదియ్య ఖిలాఫత్ యొక్క శుభములలో ఒకటి. నేడు హ్యూమానిటీ ఫస్ట్ శాఖ ద్వార ప్రపంచ వ్యాప్తముగా ఆపన్నహస్తాల వారికి, పేదలకు సేవచేయడం జరుగుతుంది. ప్రకృతి విపత్తుల సమయంలో వారికి సహాయంను అందించు కార్యక్రమాలు కూడ కొనసాగుతున్నాయి.

అహ్మదియ్య ఖిలాఫత్ ఈ అవసరాలన్నింటిని తీర్చుతూనే, జమాఅత్ ఆధ్యాత్మిక అభ్యున్నతి కొరకు రాత్రింభవళ్ళు కృషి చేస్తున్నది. ఐదు పూటల నమాజ్‌లను క్రమం తప్పకుండా చదివించడం, అల్లాహ్‌ను ఎల్లప్పుడు గుర్తు చేసుకోవాలని సూచించడం, నమాజ్ అర్థాన్ని గుర్తు చేయాలని తెల్పడం, బోధనలు, పాఠాల నిర్వహణలు, దుఆల వైపు ఆసక్తి కల్పించడం వంటి కార్యక్రమాలన్నియు ఖిలాఫత్ ఆధ్వర్యంలోనే నిర్వహించబడుతున్నాయి. అన్నింటికి మించిన మరొక విషయమేమనగా ప్రతి అహ్మదియ్య సభ్యుడు ఖిలాఫత్‌తో ముడిపడి ఉన్నాడు.

చివరిలో సమాజ ఐక్యతను గూర్చిన ప్రస్తావించడం తప్పనిసరి. ఈ భాగ్యం ఖిలాఫత్ ఆధ్వర్యంలో నేడు కేవలం అహ్మదియ్య జమాఅత్‌కే లభిస్తుంది. అనగా హజ్రత్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారి జుమా ప్రసంగాలు మార్గదర్శకాలు మరియు తేజస్సుతో నిండిన మినారలను పోలి ఉంటాయి. వీటి ద్వార జమాఅత్ సభ్యులు ఏకకాలంలో ప్రపంచ మొత్తం కేవలం ఐక్యతను ప్రదర్శించడమే కాకుండా ఆధ్యాత్మిక, ప్రాపంచిక ప్రయోజనాలను కూడ పొందుతున్నారు.

నేడు అహ్మదియ్య ఖిలాఫత్ ఇట్టి ఐక్యత వైపు ప్రపంచాన్ని ఆహ్వానిస్తున్నది. ప్రపంచీకులందరు విభేదాలను మర్చిపోయి ఏకేశ్వరుడైన అల్లాహ్ వైపు రండి! అని స్వాగతిస్తున్నది. ఏకేశ్వరుడైన అల్లాహ్ వైపు రావడంలోనే, మానవుల మధ్య న్యాయబద్ధముగా వ్యవహరించడంతోనే అసలైన శాంతి, సామరస్యతలు నెలకొంటాయని ప్రజల హృదయాలను నింపుతుంది. హజ్రత్ అఖ్దస్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారు రాత్రింభవళు ళ్ళ, ప్రపంచదేశాలకు, వాటి నాయకులకు నిజమైన శాంతిస్థాపన నిర్వాహణకు పిలుపు నిస్తున్నారు. జీవితాన్ని ప్రసాదించు ఈ అహ్మదియ్య ఖలీఫా పిలుపు ప్రపంచ ప్రజల హృదయాలపై త్వరగా ప్రభావం చూపేలా అల్లాహ్ అనుగ్రహించుగాకా!. ఎందుకనగా శాంతి, సౌభ్రాంతుత్వానికి ఇదొక్కటే మార్గం. అల్లాహ్ ఇందుకు అనుగ్రహించుగాకా!. (ఆమీన్)




| వర్తమాన ఖలీఫా వాఖ్యములు | "అల్లాహ్ మరియు అతని ప్రవక్త పట్ల సంపూర్ణ ప్రేమాభిమానాలు లేనంత వరకు ప్రాపంచిక ప్రేమ తగ్గదు, అదే విధముగా మరణించు సమయంలో మానవునికి మనశ్శాంతి లభించదు, మరణ సమయంలో కల్గె ఆందోళన కూడ దూరం కాదు. " (జుమా ప్రసంగం 14 సెప్టెంబర్ 2018) |
|---|---|

దుఆ ఆశించువారు: *Darga sb, jamat AhmadiyyaVizag (A.P)*

# జుమా ప్రసంగము

**ఈ రోజు, నేను హదీసుల నుండి కొన్ని ఆధారాలను, అలాగే ఆయన తీవ్ర శిష్యుడైన, హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి రచనల ఆధారముగా, మరియు మహా ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం) గారి హోదా, స్థాయిని మరియు అల్లాహ్ పట్ల ఆయనకున్న ప్రేమను ఎలా వర్ణించారో వివరిస్తాను.**

**"మానవునికి అనగా పరిపూర్ణ మానవునికి ప్రసాదించబడిన ఆ ఉన్నత స్థాయి కాంతి దేవదూతలలో, నక్షత్రాలలో, చంద్రునిలో, లేదా సూర్యునిలో లేదు; అది భూమిపై ఉన్న సముద్రాలలో మరియు నదులలో కూడా లేదు, కెంపులలో, పచ్చలలో, నీలమణులలో, వజ్రాలలో, లేదా ముత్యాలలో కూడా లేదు. సంక్షిప్తంగా చెప్పాలంటే, అది ఏ ప్రాపంచిక లేదా పరలోక సంబంధమైన వస్తువులోనూ లేదు. అది కేవలం మానవునిలో, అనగా పరిపూర్ణ మానవునిలో మాత్రమే ఉంది.**

**ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వసల్లం) అనే ఈ అరబ్ ప్రవక్త ఎంతటి ఉదాత్తమైనవాడో అని నేను ఎప్పుడూ ఆశ్చర్యపోతుంటాను. ఆయన ఉదాత్తత పరిమితిని ఎవరూ ఊహించలేరు, మరియు ఆయన ఆధ్యాత్మిక ప్రభావం పరిధిని అంచనా వేయడం మానవునికి సాధ్యం కాదు. ఆయన స్థాయికి లభించాల్సిన గుర్తింపు లభించక పోవడం విచారకరం.**

**దైవ ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం)ను విశ్వసించనివాడు లేదా మతభ్రష్టుడైనప్పటికీ, తౌహీద్‌లో స్థిరంగా ఉంటూ, దేవుడిని ఏ భాగస్వామి లేని ఏకైక వ్యక్తిగా భావిస్తే, అతడు మోక్షాన్ని పొందుతాడని, మరియు అతని అవిశ్వాసం లేదా మతభ్రష్టత్వం కారణంగా అతనికి ఎలాంటి హాని జరగదని నమ్మే వారు ... నిజానికి తౌహీద్ యొక్క నిజమైన అర్థం గురించి తెలియనివారే.**

**"నా వ్యక్తిగత అనుభవం ద్వారా నేను కూడా గమనించినదేమిటంటే, ప్రార్థనల ప్రభావం నీటి మరియు అగ్ని ప్రభావాల కంటే ఎంతో గొప్పది. వాస్తవానికి, సహజ కారణాల పరంపరలో ప్రార్థన వలె అత్యంత మహిమాన్వితమైన శక్తి కలిగినది మరొకటి ఏదీ లేదు."**

**సయ్యద్నా అమీరుల్ మోమినీన్ హజ్రత్ మిర్జా మస్రూర్ అహ్మద్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ క్రీ.శ 23 జనవరి 2026 ( 23 సులహ్ 1404 హి.శ) తేదిన మస్జిద్ ముబారక్ ఇస్లామాబాద్‌లో ప్రసంగించిన జుమా ఖుత్బా.**

أَشْهَدُ أَنْ لَّا إِلٰهَ إِلَّا اللّٰهُ وَحْدَهٗ لَا شَرِيْكَ لَهٗ وَأَشْهَدُ أَنَّ مُحَمَّدًا عَبْدُهٗ وَرَسُوْلُهٗ

أَمَّا بَعْدُ فَأَعُوْذُ بِاللّٰهِ مِنَ الشَّيْطٰنِ الرَّجِيْمِ - بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ

اَلْحَمْدُ لِلّٰهِ رَبِّ الْعَالَمِيْنَ ۔ اَلرَّحْمٰنِ الرَّحِيْمِ ۔ مٰلِكِ يَوْمِ الدِّيْنِ ۔

إِيَّاكَ نَعْبُدُ وَإِيَّاكَ نَسْتَعِيْنُ ۔ اِهْدِنَا الصِّرَاطَ الْمُسْتَقِيْمَ ۔

صِرَاطَ الَّذِيْنَ أَنْعَمْتَ عَلَيْهِمْ غَيْرِ الْمَغْضُوْبِ عَلَيْهِمْ وَلَا الضَّآلِّيْنَ ۔

' మహా ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం) గారి జీవితంలోని వివిధ అంశాలు ప్రస్తావించబడ్డాయి. గత ఉపన్యాసాలలో, అల్లాహ్ పట్ల ఆయనకున్న ప్రేమ గురించి ప్రస్తావించబడింది, మరియు ఈ రోజు కూడా నేను అదే విషయాన్ని మరింతగా చర్చిస్తాను. మహా ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం) వారు ఆరాధించిన విధానం మరియు సౌందర్యం గురించి గతంలో చర్చించబడింది. ఈ రోజు, నేను హదీసుల నుండి కొన్ని ఆధారాలను, అలాగే ఆయన తీవ్ర శిష్యుడైన, హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి రచనల ఆధారముగా, మరియు మహా ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం) గారి హోదా, స్థాయిని మరియు అల్లాహ్ పట్ల ఆయనకున్న ప్రేమను ఎలా వర్ణించారో వివరిస్తాను.

ఒక కథనంలో, హజ్రత్ హుజైఫ రజి ఇలా వివరించినట్లుగా నమోదు చేయబడింది: "ఒక రాత్రి, నేను దైవ ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం)తో కలిసి నమాజ్ చేశాను. ఆయన సూరా అల్-బఖరాతో ప్రారంభించారు. ఆయన 100 సూక్తుల తర్వాత రుకూలోకి వెళ్తారని నేను అనుకున్నాను, కానీ ఆయన కొనసాగించారు. ఆ తర్వాత, ఆయన ఆ అధ్యాయాన్ని పూర్తి చేశాక రుకూ'లోకి వెళ్తారని నేను అనుకున్నాను, కానీ ఆయన ఇంకా ముందుకు కొనసాగించారు. అప్పుడు ఆయన ఈ సమయంలో రుకూ'లోకి వెళ్తారని నేను అనుకున్నాను, కానీ ఆయన సూరా అన్-నిసాను పఠించడం ప్రారంభించారు, ఆ తర్వాత సూరా ఆల్-ఎ-ఇమ్రాన్‌ను కూడా పఠించడం మొదలుపెట్టారు. ఆయన చాలా మృదువైన స్వరంతో మరియు నెమ్మదిగా పఠించారు. ఆయన అల్లాహ్‌ను కీర్తించే సూక్తులను పఠించినప్పుడల్లా, ఆయనను కీర్తించేవారు. ఆయన నమాజ్‌లో కూడిన సూక్తులను పఠించినప్పుడల్లా, ఆయనదుఆ చేసేవారు. మరియు ఆయన సర్వశక్తిమంతుడైన అల్లాహ్ శరణు కోరే సూక్తులను పఠించినప్పుడల్లా, ఆయన శరణు కోరేవారు. ఆ తర్వాత ఆయన రుకూ'లోకి వెళ్లి ఇలా అన్నారు:

సుబ్‌హానరబ్బియల్ అజీమ్. అనగా "పవిత్రుడు నా ప్రభువు, అత్యంత గొప్పవాడు.' అతని రుకూ' అతని ఖియామ్ ఉన్నంత వరకు ఉంది.

"(ఇది చాలా పొడవైన రుకూ') అప్పుడు అతను ఇలా అన్నాడు:

సమియల్లాహు లిమన్ హమిదహ్ అనగా "అల్లాహ్ తనను స్తుతించే వానిని వింటాడు'. తర్వాత వారు చాలా సమయం పాటు తన రుకూ పొడవుతో సమానమైన ఖియామ్‌లో ఉన్నాడు. దీని తరువాత, ఆయన సజ్దా చేసి ఇలా అన్నారు: సుబ్‌హాన రబ్బి యల్ అలా. "నా ప్రభువు పవిత్రుడు, సర్వోన్నతుడు', మరియు ఆయన సజ్దా దాదాపు ఆయన ఖియామ్ (ప్రార్థన) నిడివికి సమానంగా ఉంది."

(సహీ ముస్లిం అనువాదం, కితాబ్ సలాతీల్-ముసాఫిరీనా వా ఖసర్, హదీస్ 1283, నూర్ ఫౌండేషన్, పేజీలు 270-271)

ఒక సందర్భంలో ఒక సహచరుడు సాక్ష్యమిచ్చిన ప్రకారం ప్రవక్త (స) నఫిల్ నమాజ్‌లు ఈ విధంగానే చేసేవారు.

అదేవిధంగా, హజ్రత్ ఆయిషా (ర.అ.) ఇలా వివరించారు: ఒక రాత్రి, దైవ ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం) ప్రార్థనలో నిలబడి పవిత్ర ఖురాన్‌లోని ఒకే ఒక్క రుకూను పఠించారు.

(సునన్-తిర్మిధి, అబ్వాబ్ అస్-సలాత్, హదీస్ 448)

అంటే, సూరా-ఫాతిహా తర్వాత, హుజూర్ (స) ఖియామ్ సమయంలో కేవలం ఒకే రుకును పఠించేవారు. ఒక కథనంలో, ఒక సహచరుడు ఆయన అనేక దీర్ఘ అధ్యాయాలను పఠించారని వివరించగా, ఈ కథనంలో ఆయన ఒకే రుకూ పఠించడం ద్వారా తన ఖియామ్‌ను పొడిగించుకున్నారని పేర్కొనబడింది. ఆయన ఖియామ్ ఎంత సుదీర్ఘంగా ఉండేదనే విషయానికి సంబంధించి, హజ్రత్ ఆయిషా (రజి) గారి పూర్వపు కథనం ఒకటి ఇప్పటికే ప్రస్తావించబడింది, మరియు నేను నా గత ఉపన్యాసాలలో దీని గురించి చర్చించాను, ఆయన ఖియామ్, రుకూ మరియు సజ్దా ఎంత సుదీర్ఘంగా మరియు ఎంత సుందరంగా ఉండేవంటే వాటిని వర్ణించడానికి మాటలు సరిపోవు.

(సహీ-బుఖారీ, కితాబ్ అస్-మనాఖిబ్, హదీస్ 3569)

అదేవిధంగా, హజ్రత్ అబూ జర్ రజి ఇలా వివరించారు: దైవ ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం) నమాజ్ కోసం నిలబడి, తెల్లవారుజాము వరకు ఒకే ఆయత్‌ను పదేపదే పఠిస్తూనే ఉన్నారు. ఆ సూక్తి ఇలా ఉంది:

**ఇన్ తుఅజ్జిబుహుం ఫ ఇన్నహుం ఇబాదుక వ ఇన్ తఘ్‌ఫిర్‌లహుం ఫ ఇన్నక అంతల్ అజీజుల్ హకీమ్.** (మాయిదా)

అనగా "నువ్వు వారిని శిక్షిస్తే, వారు నీ సేవకులు; మరియు మీరు వారిని క్షమించినట్లయితే, మీరు ఖచ్చితంగా పరాక్రమవంతులు, వివేకవంతులు."

(సునన్ ఇబ్న్ మాజా, కితాబ్ ఇఖామతి స్-సలాత్ వ స్-సున్నతి ఫీహా, హదీస్ 1350)

సర్వశక్తిమంతుడైన అల్లాహ్ పట్ల ఉన్న ప్రేమ కారణంగా మరియు సృష్టి పట్ల, దైవ సేవకుల పట్ల తన హృదయంలో ఉన్న కరుణ కారణంగా, ఆయన వారి క్షమాపణ కోసం ప్రార్థించడం కొనసాగించారు. సర్వశక్తిమంతుడైన అల్లాహ్‌కు వారిని శిక్షించే శక్తి ఉన్నప్పటికీ, ఆయన వారిని క్షమించాలని ప్రార్థించారు, ఎందుకంటే ఈ ప్రార్థనను కూడా సర్వశక్తిమంతుడైన అల్లాహ్ బోధించారు.

ఆ తర్వాత, దైవ ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం) వారి జీవితకాలంలో సూర్యగ్రహణం సంభవించిందని హజ్రత్ ఆయిషా (రజి)ఇలా ఉల్లేఖించారు. దైవ ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం) నమాజ్ చదివించుటకు నిలబడ్డారు. ఆయన చాలా సేపు ఖియామ్ (గ్రహణ నమాజులో చేసే విధంగా) పాటించారు. ఆ తర్వాత

ఆయన చాలా సేపు రుకూ' చేశారు. ఆ రుకూ' చాలా సుదీర్ఘంగా సాగింది. ఆ తర్వాత ఆయన తన తల పైకెత్తి, మొదటి ఖియామ్ కంటే తక్కువ సమయమే అయినా, మళ్ళీ చాలా సేపు నిలబడ్డారు. ఆ తర్వాత ఆయన మొదటి రుకూ కంటే తక్కువ సమయం పాటు, మళ్ళీ చాలా సేపు రుకూ' చేశారు. ఆ తర్వాత ఆయన సజ్దా చేసి, మళ్ళీ నిలబడి, మునుపటి ఖియామ్ కంటే తక్కువ సమయం పాటు, చాలా సేపు నిలబడే ఉన్నారు. ఆ తర్వాత ఆయన మునుపటి రుకూ కంటే తక్కువ సమయం పాటు, చాలా సేపు రుకూ' చేశారు. ఆ తర్వాత ఆయన తల పైకెత్తి నిలబడి, మునుపటి ఖియామ్ కంటే తక్కువ సమయం పాటు, చాలా సేపు నిలబడే ఉన్నారు. ఆ తర్వాత ఆయన రుకూ' చేసి, దానిని మునుపటి రుకూ కంటే తక్కువ సమయం పాటు పొడిగించి, ఆపై సజ్దా చేశారు.

తరువాత, దైవ ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం) నమాజును పూర్తి చేశారు, మరియు సూర్యుడు మళ్ళీ ప్రకాశించాడు. ఆ తర్వాత ఆయన ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. ఆయన అల్లాహ్‌ను స్తుతించి, ఆయనను కీర్తించి, ఇలా అన్నారు:

"సూర్యుడు మరియు చంద్రుడు అల్లాహ్ యొక్క సూచనలలో ఒకటి, మరియు ఏ వ్యక్తి యొక్క మరణం లేదా జీవితం కారణంగా వాటికి గ్రహణం పట్టదు. కాబట్టి మీరు వాటిని చూసినప్పుడు, అల్లాహ్ యొక్క గొప్పతనాన్ని చాటండి, ఆయనకు ప్రార్థించండి, నమాజును చేయండి మరియు దానధర్మాలు చేయండి."

అప్పుడు ఆయన ఇలా అన్నారు: "ఓ ముహమ్మద్ సమాజమా! ఆయన పురుష దాసుడు గానీ, స్త్రీ దాసి గానీ వ్యభిచారం చేసినప్పుడు, వారి గౌరవాన్ని కాపాడేవాడు అల్లాహ్ కన్నా గొప్పవాడు మరొకడు లేడు."

ఇది మనసును తీవ్రంగా కదిలించే హెచ్చరిక మరియు ఉపదేశం: పాపాలలో చిక్కుకొని అల్లాహ్ గౌరవ భావనను రెచ్చగొట్టకండి. అల్లాహ్ నుండి కరుణను కోరండి మరియు ఆయన గౌరవ భావనను రెచ్చగొట్టకుండా ఉండండి.

ఆ తర్వాత ఆయన ఇలా అన్నారు: "ఓ ముహమ్మద్ సమాజమా! అల్లాహ్ సాక్షిగా, నాకు తెలిసినది మీకు తెలిస్తే, మీరు ఎక్కువగా ఏడుస్తారు మరియు తక్కువగా నవ్వుతారు."

ఆ తర్వాత ఆయన ఇలా అన్నారు, "వినండి, నేను సందేశాన్ని అందించానా?"

(సహీ ముస్లిం ఉర్దూ అనువాదంరి, సంపుటి 4, కితాబ్ అల్-కుసూఫ్, హదీస్ 1490, నూర్ ఫౌండేషన్, పేజీలు 58-59)

అంటే, ఆయన వారికి సందేశాన్ని అందించారు.

ఈ విధంగా, ఆయన అల్లాహ్ వైపు మరలడం, ఆయనను ఆరాధించడం, మరియు ఆయన ముందు వినయంగా ఉండటంపై దృష్టిని ఆకర్షించారు, మరియు ఇందులోనే మీ మనుగడ మరియు మీ జీవితం ఉందని చెప్పారు. మరియు ఈ విషయాల లోతుగా నాకు తెలిసినంతగా మీకు కూడా తెలిస్తే, మీరు నవ్వడం మానేసి, ఎక్కువగా ఏడ్చి, అల్లాహ్‌ను అపారంగా ప్రార్థిస్తారు.

ఈ విధంగా, మనం కూడా ప్రార్థనలకు గొప్ప ప్రాముఖ్యత ఇవ్వాలని మరియు సర్వశక్తిమంతుడైన అల్లాహ్‌తో ఒక ప్రత్యేక బంధాన్ని ఏర్పరచుకోవాలని దృష్టికి తీసుకురాబడింది.

యుద్ధభూమిలో చేసే ప్రార్థన (దుఆ) విషయానికి వస్తే, హజ్రత్ అబ్దుల్లా బిన్ అబ్బాస్ (ర.అ) ఇలా ఉల్లేఖించారు: హజ్రత్ ఉమర్ బిన్-ఖత్తాబ్ (ర.అ) ఆయనతో ఇలా అన్నారు---బదర్ యుద్ధం జరిగిన రోజున, అల్లాహ్ ప్రవక్త (స.అ.స) విగ్రహారాధకుల వైపు చూశారు; వారి సంఖ్య 1000గా ఉండగా, తన సహచరుల సంఖ్య కేవలం 319 మాత్రమేనని ఆయన గమనించారు. అప్పుడు దైవ ప్రవక్త (స.అ.స) తన ముఖాన్ని ఖిబ్లా వైపు తిప్పి, తన రెండు చేతులను పైకి చాచి, తన ప్రభువును బిగ్గరగా ఇలా వేడుకోవడం ప్రారంభించారు:

**అల్లాహుమ్మ అన్‌జిజ్ లీ మా వఅద్‌తని అల్లాహుమ్మా ఆతి మఅద్‌తని అల్లాహుమ్మ ఇన్నక ఇన్ తహ్‌లిక హాజిహిల్‌హిసాబత మిన్ అహ్‌లిల్ ఇస్‌లామ్ లా తుఉబుదూ ఫిల్ అర్‌జి.**

అనగా "ఓ అల్లాహ్! నీవు నాకు చేసిన వాగ్దానాన్ని నా పట్ల నెరవేర్చుము. ఓ అల్లాహ్! నీవు నాకు వాగ్దానం చేసిన దానిని నాకు ప్రసాదించుము. ఓ అల్లాహ్! ఈ చిన్న ముస్లింల సమూహాన్ని నీవు నాశనం కానిచ్చినట్లయితే, ఈ భూమిపై ఇకపై నీ ఆరాధన జరగదు."

ఖిబ్లా వైపు ముఖం చేసి, రెండు చేతులను పైకి చాచి, ఆయన తన ప్రభువును బిగ్గరగా వేడుకుంటూనే ఉన్నారు. చివరకు ఆయన భుజాల నుండి ఆయన కప్పుకున్న వస్త్రం (చాదర్) జారిపడిపోయింది. (అంటే, తీవ్రమైన ఏడుపు మరియు ప్రార్థనల కారణంగా ఆయన శరీరం వణికిపోతుండటంతో, ఆ కారణంగా ఆయన వస్త్రం కింద పడిపోయింది.) ఆ క్షణంలో, హజ్రత్ అబూ బకర్ (ర.అ) ఆయన వద్దకు వచ్చి, ఆ వస్త్రాన్ని పైకి తీసి, తిరిగి ఆయన భుజాలపై కప్పారు. ఆ తర్వాత ఆయన పవిత్ర ప్రవక్త (స.అ.స)ను వెనుక నుండి ఆలింగనం చేసుకుని ఇలా అన్నారు:

"ఓ అల్లాహ్ ప్రవక్త! మీ ప్రభువు సన్నిధిలో మీరు చేస్తున్న ఈ తీవ్రమైన, దీనమైన ప్రార్థన మీకు సరిపోతుంది. ఆయన మీకు చేసిన వాగ్దానాలను నిశ్చయంగా నెరవేరుస్తారు." అనంతరం, సర్వశక్తిమంతుడైన అల్లాహ్ ఈ క్రింది సూక్తిని అవతరింపజేశాడు:

**ఇజా తస్తఘీసూన రబ్బకుం ఫస్తజాబలకుంఇన్ని ముమిద్దుకుం బిఅలఫిన్ మినల్‌మలాఇకతి ముర్‌దిఫీన్.**

ఇది 'సూరా -అన్ఫాల్' లోని ఒక సూక్తి. "మీరు మీ ప్రభువు సహాయం కోసం వేడుకున్నప్పుడు, ఆయన మీకు ఇలా సమాధానమిచ్చాడు: 'నేను మీకు వెయ్యి మంది దేవదూతల ద్వారా సహాయం చేస్తాను; వారు ఒకరి వెనుక ఒకరు వరుసగా వస్తారు."

ఈ విధంగా, అల్లాహ్ దేవదూతల ద్వారా ఆయనకు సహాయం చేశాడు.

(సహీహ్ ముస్లిం ఉర్దూ అనువాదం, సంపుటి 9, కితాబుల్-జిహాద్ వ-సియర్, హదీసు 3295, నూర్ ఫౌండేషన్, పేజీలు 150-151)

హజ్రత్ మసీహ్ మౌఊద్ అలైహిస్సలాం ఇలా పేర్కొన్నారు.

"పవిత్ర ఖుర్‌ఆన్‌లో, దైవ ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం)కు అవిశ్వాసులపై విజయం లభిస్తుందని పదేపదే వాగ్దానం చేయబడింది. అయితే, ఇస్లాం చరిత్రలో మొట్టమొదటి యుద్ధమైన 'బదర్ యుద్ధం' ప్రారంభమైనప్పుడు, దైవ ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం) అల్లాహ్‌ను వేడుకుంటూ, ప్రార్థించడం ప్రారంభించారు. ఆ సమయంలో ఆయన నోటి నుండి వెలువడిన మాటలు ఇవి:

**అల్లాహుమ్మ ఇన్ అహ్‌లక్‌త హాజహిల్ హిసాబత ఫలన్ తుబదఅ ఫిల్ అర్‌జి అబద**

"ఓ నా ప్రభూ! ఒకవేళ నీవు ఈ సమూహాన్ని (వీరు కేవలం 313 మంది లేదా కొన్ని ఉల్లేఖనాల ప్రకారం 319 మంది ఉన్నారు) నాశనం చేస్తే, ప్రళయం వచ్చేంత వరకు ఈ భూమిపై నిన్ను ఆరాధించేవారు ఎవరూ మిగలరు.'

దైవ ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం) నోటి నుండి ఈ మాటలను విన్నప్పుడు, హజ్రత్ అబూబకర్ (రజియల్లాహు అన్హు) ఇలా విన్నవించుకున్నారు: 'ఓ అల్లాహ్ ప్రవక్తా! మీరు ఎందుకు ఇంతగా ఆందోళన చెందుతున్నారు?" 'అల్లాహ్ మీకు విజయాన్ని ప్రసాదిస్తానని గట్టి వాగ్దానం ఇచ్చాడు.' అని ఆయన అన్నారు, 'ఇది నిజమే, కానీ ఆయనకు ఎవరి సహాయం అవసరం లేదనే వాస్తవాన్ని నేను గమనిస్తున్నాను.' అంటే, ఏ వాగ్దానాన్ని నెరవేర్చడానికి అల్లాహ్‌కు ఎటువంటి బాధ్యత లేదు. ఇప్పుడు, ఒక విషయం అర్థం చేసుకోవాలి: ' రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం గారు అల్లాహ్ పట్ల గౌరవ మర్యాదలకు ఇంతటి ప్రాధాన్యత ఇచ్చినప్పుడు, అల్లాహ్ ప్రవచనం కొన్నిసార్లు అక్షరాలా నెరవేరుతుంది, మరికొన్నిసార్లు రూపకాలంకారంగా మరియు అలంకారికంగా నెరవేరుతుంది అనే ప్రవక్తలందరి (వారిపై శాంతి ఉండుగాక) ఆమోదించబడిన ఈ నమ్మకం నుండి ఒకరు ఎందుకు వైదొలగాలి?"

(జమీమా బరహీన్-ఎ-అహ్మదీయ్యా, భాగం 5, రుహానీ ఖజాయిన్, సంపుటి 21, పేజీలు 255-256)

ఈ సంఘటనను వివరించిన తరువాత, తన ప్రవచనాలు నెరవేరలేదని అభ్యంతరం తెలిపిన విరోధులతో ఆయన ఇలా అన్నారు: ప్రవచనాలు నెరవేరడంలో వివిధ మార్గాలు ఉన్నాయి. కొన్నిసార్లు అవి అక్షరాలా నెరవేరుతాయి, మరికొన్నిసార్లు మరో రూపంలో నెరవేరుతాయి, కానీ సర్వశక్తిమంతుడైన అల్లాహ్ తాను చేసిన వాగ్దానాన్ని తప్పకుండా నెరవేరుస్తాడు. ఏదేమైనా, మనం అన్నివేళలా సర్వశక్తిమంతుడైన అల్లాహ్ ముందు తలవంచి ఉండాలి, ఎందుకంటే సర్వోన్నతుడైన అల్లాహ్ యొక్క స్వయం సమృద్ధి కారణంగా దీనికి ఎటువంటి అంతరాయం కలగకూడదు. ఇది అంతం కాకూడదు; దానికి బదులుగా, సర్వశక్తిమంతుడైన అల్లాహ్ యొక్క మద్దతు మరియు సహాయం ఎల్లప్పుడూ మనతోనే ఉండాలి.

హజ్రత్ మసీహ్ మౌఊద్ అలైహిస్సలాం ఇలా పేర్కొన్నారు:

"నిజమైన ఏకేశ్వరోపాసకులు తమ సద్గుణాలను ఏమాత్రం ప్రదర్శించరని, సత్యాన్ని స్వీకరించడంలో ప్రపంచానికి భయపడరని బాగా అర్థం చేసుకోండి. వారి చర్యల వల్ల ప్రపంచం కలవరపడినా వారు లెక్కచేయరు. సహచరులు (అలైహిస్సలాం) ఎంతగా శ్రమించేవారో లేదా ఉపవాసం ఉండేవారో దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం విషయంలో నిరూపించబడలేదని కొందరు అంటారు. కొంతమంది సహచరులు (అలైహిస్సలాం) దాదాపు సన్యాస జీవితాన్ని గడిపారు. (అంటే, వారు విశ్వాసం వైపు ఎంతగా మొగ్గుచూపేవారంటే, ప్రపంచాన్ని త్యజించారు). దీనివల్ల వారు (అల్లాహ్ కాపాడుగాక) దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం కంటే శ్రేష్ఠులు అని అర్థం కాదు. వాస్తవానికి, దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ప్రపంచం ముందుకు రావడానికి సర్వశక్తిమంతుడైన అల్లాహ్ చేత ప్రేరేపించబడ్డారు. (ఆయన సర్వశక్తిమంతుడైన అల్లాహ్ ఆరాధనలో నిమగ్నమై, ఆయన ప్రేమలో మైమరచిపోయారు. ఆయన జీవితమంతా అల్లాహ్ ఉనికికే అంకితం చేయబడింది) సర్వశక్తిమంతుడైన అల్లాహ్ ఆయనను ప్రపంచం ముందు ప్రత్యక్షమవ్వమని ఆదేశించాడు.) ముసుగు వెనుక జీవించే ఆయన అలవాటు పోలేదు. ఆయన రహస్యంగా ఎంత కృషి మరియు ఆరాధనలో నిమగ్నమై ఉన్నారో ఎవరికి తెలుసు."

అదే విధంగా, శ్మశానవాటిక సంఘటన ఇంతకు ముందే ప్రస్తావించబడింది.

దానిని వివరించడం ద్వారా, ఆయన దైవ ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం) ఏకాంతంలో ఆరాధన చేయాలనే కోరికను నిరూపించారు. దైవ ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం) హజ్రత్ ఆయిషా రజి ఇంటికి రావలసిన వంతు. అయితే ఆమె మేల్కొన్నప్పుడు, దైవప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం) అక్కడ లేకపోవడాన్ని చూశారు.ఆమె చాలా ఆశ్చర్యపోయారు. ఆమె వెతికారు కానీ ఆయనను కనిపెట్టలేకపోయారు. ఆమె ప్రవక్త (స)ను వెతుకుతూ బయలుదేరగా, శ్మశానంలో కనిపించారు. అక్కడ దైవ ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం) తీవ్రమైన భక్తిశ్రద్ధలతో ఇలా ప్రార్థనలో నిమగ్నమై ఉన్నారు: "ఓ నా దేవా!, నా ఆత్మ, నా ప్రాణం, నా ఎముకలు, నా ప్రతి వెంట్రుక నీ ముందు సాష్టాంగ నమస్కారం చేస్తున్నాయి."

హజ్రత్ మసీహ్ మౌఊద్ అలైహిస్సలాం గారు ఈ సంఘటనను ఈ విధంగా వివరించి, ఇలా పేర్కొన్నారు:

"ఒకవేళ హజ్రత్ ఆయిషా (రజి) ఈ విషయాన్ని ఇతరులకు తెలియ జేయకపోయి ఉంటే, దైవ ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం)కు తన ప్రభువుతో ఎలాంటి సంబంధం ఉండేదో, ఆయన ఎంతగా ఆరాధించేవారో, వారు ప్రజలకు తెలియకుండా, పూర్తి ఏకాంతంలో, రహస్యంగా ఎలా ఆరాధించేవారో ఎవరికి తెలిసేది కాదు. వారిఆధ్యాత్మిక తపన మరియు ఆరాధన యొక్క స్థితి అలాంటిది.

"నిశ్చయంగా, సర్వశక్తిమంతుడైన అల్లాహ్ అటువంటి వారిలో ఈ అలవాటునుఅంటే రహస్యంగా ఉండే అలవాటును పాటింపజేస్తాడు, అందువల్ల వారి నిజ స్వరూపం గురించి ప్రపంచానికి పూర్తిగా తెలియదు. వారు ప్రపంచం కోసం చేయరు. వారు ఎక్కడ ఉన్నా, ఎవరితో అయితే వ్యవహారాలు మరియు సంబంధం కలిగి ఉన్నారో, ఆయన ప్రతిదీ ఎరిగి ఉంటాడు మరియు చూస్తాడు."

(మల్ఫూజాత్, సంపుటి 8, పుటలు 214–215. 2022)

అంటే, వారు సర్వశక్తిమంతుడైన అల్లాహ్‌ను ఆరాధిస్తారు, ఆయనను ప్రేమిస్తారు, మరియు ఆయన ప్రతి విషయం గురించి పూర్తిగా ఎరిగి ఉన్నాడు. అటువంటి వారు ప్రాపంచిక ప్రదర్శన కోసం ప్రవర్తించరు.

తరువాత, ఒక చోట ఆయన ఇలా పేర్కొన్నారు:

దైవ ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం) వారి ప్రాపంచిక సౌకర్యాలు, లేదా ప్రాపంచిక ఆస్తులు మరియు ప్రయోజనాల స్థితి ఎంత దారుణంగా ఉండే దంటే, ఒకసారి హజ్రత్ ఉమర్ రజి వారిని కలవడానికి వెళ్లారు. ఆయనను కలవడానికి అనుమతి కోరడానికి ఒక చిన్న బాలుడిని లోపలికి పంపారు. దైవ ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం) ఖర్జూరపు ఆకులతో చేసిన చాపపై పడుకుని ఉన్నారు. హజ్రత్ ఉమర్ రజి గదిలోకి ప్రవేశించినప్పుడు, దైవ ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం) లేచి కూర్చున్నారు. ఇల్లంతా ఎలాంటి అలంకరణలు లేకుండా ఖాళీగా ఉండటాన్ని హజ్రత్ ఉమర్ రజి చూశారు. అక్కడ ఒక కొక్కేనికి వేలాడుతున్న కత్తి, మరియు ఆయన కూర్చున్న ఖర్జూరపు చాప మాత్రమే ఉన్నాయి. ఆ చాప యొక్క గుర్తులు దైవ ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం) గారి పవిత్రమైన వీపుపై ఇంకా స్పష్టంగా కనిపిస్తున్నాయి. ఇది చూసి, హజ్రత్ ఉమర్ రజి కన్నీటితో కుప్పకూలి పోయారు. దైవ ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం) అతడిని అడిగారు, "ఓ ఉమర్, నిన్ను ఏ విషయం ఏడ్చేలా చేసింది?" ఆయన ఇలా బదులిచ్చారు, "ఖైసర్ మరియు కిస్రాలకు అన్ని రకాల సుఖాలు, విలాసాలు మరియు విలువైన వస్తువులు అందుబాటులో ఉన్నాయి. కానీ మీరు, అల్లాహ్ యొక్క ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం) మరియు ఇహపరలోకాలకు రాజు అయినప్పటికీ, మీ వీపుపై వాటి గుర్తులు పడేలా ఖర్జూరపు చాపలపై పడుకుంటారు."

అందుకు దైవ ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం) ఇలా బదులిచ్చారు, "ఓ ఉమర్, నాకు భౌతిక వస్తువులతో ఏం పని? నేను నా రోజులను ఒంటెపై తన గమ్యస్థానానికి వెళ్లే బాటసారిలా గడుపుతాను. ఎడారిలోని ఇసుక మార్గంలో, తీవ్రమైన గాలులు మరియు వేడి కారణంగా, ఆ బాటసారి ఒక చెట్టును చూసి, చెమట ఆగేంత వరకు దాని నీడలో సేదతీరి, ఆపై తన ప్రయాణాన్ని తిరిగి ప్రారంభిస్తాడు."

(మల్ఫూజాత్, సంపుటి 6, పేజీలు 228–229, 2022)

అదే విధంగా, హజ్రత్ అబూ హురైరహ్ (ర.అ.) ఉల్లేఖించిన దాని ప్రకారం, అల్లాహ్ సర్వశక్తిమంతుడు **వ అన్‌జిర్ అషీరతక్ అక్రబీన్** అనే సూక్తిని అవతరింప జేసినప్పుడు, అంటే "మరియు నీ బంధువులను హెచ్చరించుము," అని అర్థం, దైవ ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం) లేచి నిలబడి ఇలా ప్రకటించారు, "ఓ ఖురైష్ ప్రజలారా, మీ ప్రాణాలను మీరే కాపాడుకోండి, ఎందుకంటే సర్వశక్తిమంతుడైన అల్లాహ్ వ్యతిరేకంగా నేను మీకు ఏ విధంగానూ సహాయపడలేను." దీని అర్థం ఏమిటంటే, మీరు సత్కర్మలు చేసి, సర్వశక్తిమంతుడైన అల్లాహ్ వైపు మొగ్గుచూపి, ఆయనను ఆరాధిస్తూ, ఆయన ప్రేమలో లోతుగా లీనమైతే, అప్పుడు మీరు రక్షించబడతారు. లేకపోతే, నేను మిమ్మల్ని రక్షించలేను.

అప్పుడు, తన ఇతర బంధువులను మరియు తెగవారిని ఉద్దేశించి ఆయన ఇలా అన్నారు:

"ఓ అబ్ద్ మనాఫ్ సంతతి వారలారా!, అల్లాహ్‌కు వ్యతిరేకంగా నేను మీకు ఏమాత్రం ఉపయోగపడను. ఓ ముత్తలిబ్ కుమారుడా, అబ్బాస్!, అల్లాహ్‌కు వ్యతిరేకంగా నేను మీకు ఏమాత్రం ఉపయోగపడను. ఓ అల్లాహ్ ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం) గారి మేనత్త అయిన సఫియ్యా, అల్లాహ్‌కు వ్యతిరేకంగా నేను మిమ్మల్ని రక్షించలేను. మరియు ఓ ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వసల్లం) గారి కుమార్తె అయిన ఫాతిమా, నా సంపదలో మీకు కావలసినది అడగండి, కానీ తెలుసుకోండి, అల్లాహ్‌కు వ్యతిరేకంగా నేను మిమ్మల్ని రక్షించలేను."

**(సహీ-బుఖారీ, కితాబ్ అత్-తఫ్సీర్, హదీస్ 4771)**

అంటే, మీ ఆరాధన మరియు అల్లాహ్‌తో మీకున్న సంబంధం మాత్రమే మిమ్మల్ని కాపాడతాయి.

సర్వశక్తిమంతుడైన దేవుని పట్ల ఆయనకున్న ప్రేమ మరియు ఆరాధనతో పోలిస్తే, ఆయన తన స్వంత జీవితాన్ని కూడా లెక్కచేయలేదు. అందువల్ల, దైవ ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం) గారు బోధించడం ప్రారంభించినప్పుడు, ఖురైషులు అబూ తాలిబ్ వద్దకు వెళ్లి, తమ విగ్రహాలలో తప్పులు వెతకకుండా తన అన్న కుమారుడిని ఆపమని చెప్పారు; లేకపోతే, "మేమే అతన్ని ఆపుతాము. అప్పుడు మాకు అడ్డుపడటానికి ప్రయత్నించవద్దు." వారు ఇంతకుముందు కూడా తమ అన్న కుమారుడిని అడిగామని, కానీ అతను ఆపలేదని తెలిపారు. ఇప్పుడు మళ్ళీ అడగడానికి వచ్చామని చెప్పారు. కాబట్టి, అతను తమ గురించి చెప్పే మాటలను ఆపడానికి వారే స్వయంగా రంగంలోకి దిగడమో, లేదా వారిలో ఒకరు నాశనమయ్యే వరకు అబూ తాలిబ్‌ను, అతని అన్న కుమారుడిని వ్యతిరేకించడమో చేయాలి.

ఖురైషులు అబూ తాలిబ్‌తో ఈ మాట చెప్పినప్పుడు, ఆయన దైవ ప్రవక్తను పిలిచి, "ఓ నా సోదరుడి కుమారుడా!, నేను భరించలేని పరిస్థితిలో నన్ను ఉంచవద్దు" అని అన్నారు.

అప్పుడు ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం) తన పిన్నాన తనకు మద్దతు ఇవ్వడం మానేసి, తనను ఖురైష్ వారికి అప్పగిస్తాడేమోనని భావించారు. అందువల్ల, దైవ ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం) ఇలా సమాధానమిచ్చారు, "అల్లాహ్ ప్రమాణం!, ఓ నా పిన్నానా!, ఈ ప్రజలు నా కుడి చేతిలో సూర్యుడిని, ఎడమ చేతిలో చంద్రుడిని ఉంచినా సరే, నేను నా కర్తవ్యాన్ని నెరవేర్చడంలో వెనుకాడను. సర్వశక్తిమంతుడైన అల్లాహ్ దానిని పూర్తి చేసే వరకు గానీ, లేదా నేను ఈ కర్తవ్యంలో మరణించే వరకు గానీ నా లక్ష్యాన్ని కొనసాగిస్తాను."

అప్పుడు, దైవ ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం) లేచి బయటకు వెళ్ళబోతుండగా, అబూ తాలిబ్ ఆయనను పిలిచి ఇలా అన్నారు, "ఓ నా అన్న కుమారుడా!, నీ ఇష్టం వచ్చినట్లు చేసుకో. అల్లాహ్ ప్రమాణం!, నేను నిన్ను దేనికీ బదులుగా వారికి అప్పగించను."

**(సీరతున్నబియ్యతు , ఇబ్న్ హిషామ్, దారుల్ కుతుబుల్ ఇల్మియ్యాహ్, బీరుట్, లెబనాన్, పేజీలు 199–201)**

ఈ సంఘటన సిరత్ ఇబ్న్ హిషామ్‌లో నమోదు చేయబడింది.

హజ్రత్ మసీహ్ మౌఊద్ అలైహిస్సలాం గారు కూడా ఈ సంఘటనను ప్రస్తావించారు. వారు ఇలా పేర్కొన్నారు:

"విగ్రహారాధకులు 'రిజస్' (అపవిత్రులు); 'షర్రుల్-బరియ్యాహ్' (సృష్టిలో కెల్లా అత్యంత చెడ్డవారు), 'సుఫహా', అంటే అవివేకులు; షైతాన్ సంతతి; మరియు వారి దేవతలు నరకాగ్నికి, పాతాళానికి ఇంధనం వంటివారు అనే ఈ సూక్తులు అవతరించినప్పుడు అబూ తాలిబ్ దైవ ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం)ను పిలిపించి ఇలా అన్నారు:

"ఓ నా అన్న కుమారుడా!, నీ నిందల వలన ప్రజలు తీవ్రంగా ఆగ్రహిస్తున్నారు, మరియు వారు నిన్ను, నన్ను కూడా నాశనం చేసే సమయం ఆసన్నమైంది. నీవు వారి తెలివైన వారిని అవివేకులని ప్రకటించావు, వారి పెద్దలను సృష్టిలోకెల్లా అత్యంత చెడ్డవారని పిలిచావు, వారి పూజ్య దేవతలను నరకాగ్నికి కట్టెలని మరియు అగ్నికి ఇంధనమని పేర్కొన్నావు, మరియు మొత్తంగా, వారిని అపవిత్రులని మరియు షైతాన్ సంతతివారని భావించావు. సద్భావనతో, నీ నాలుకను అదుపులో ఉంచుకోమని మరియు ఈ అవమానాల నుండి విరమించుకోమని నేను నీకు సలహా ఇస్తున్నాను; 'లేదంటే, ప్రజలను ఎదిరించి నిలబడే శక్తి నాకు లేదు.'

"దీనికి సమాధానంగా, దైవ ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం) ఇలా అన్నారు: 'ఓ నా పిన్నాన్నా! ఇవి అవమానాలు కావు; వాస్తవానికి, ఇది సత్యం యొక్క ఆవిష్కరణ మరియు యథార్థ పరిస్థితుల యొక్క సముచితమైన ప్రకటన. నిశ్చయంగా, నేను పంపబడింది సరిగ్గా ఈ కర్తవ్యం కోసమే. దీని కారణంగా నాకు మరణం సంభవిస్తే, అటువంటి మరణాన్ని నేను సంతోషంగా స్వీకరిస్తాను. నా జీవితం ఈ మార్గానికే అంకితం చేయబడింది. మరణ భయంతో సత్యాన్ని ప్రకటించడం నుండి నేను వెనుకాడలేను. మరియు ఓ పిన్నాన్నా! నీ సొంత బలహీనత మరియు కష్టాల పట్ల నీకు ఆందోళన ఉంటే, నాకు రక్షణ కల్పించడం నుండి నువ్వు వైదొలగవచ్చు. దైవ ప్రమాణం!, నాకు నీ అవసరం ఏమాత్రం లేదు. దేవుని ఆజ్ఞలను తెలియజేయడం నుండి నేను ఎన్నటికీ విరమించుకోను. నా ప్రభువు ఆజ్ఞలు నా సొంత ప్రాణం కంటే నాకు మిన్న. దైవ ప్రమాణం!, ఈ మార్గంలో నేను చంపబడితే, నన్ను మళ్ళీ మళ్ళీ బ్రతికించాలని నేను కోరుకుంటాను; తద్వారా నేను ఎల్లప్పుడూ ఈ మార్గంలోనే మరణిస్తూ ఉండగలను. ఇది భయంతో కూడిన స్థితి

కాదు; వాస్తవానికి, ఆయన కార్యసాధనలో కష్టాలను భరించడంలో నేను అత్యంత ఆనందాన్ని అనుభవిస్తాను."

**(ఇజాలా-ఎ-ఔహామ్, భాగం 1, రూహానీ ఖజాయిన్, సంపుటి 3, పేజీలు 110-111)**

దీని వ్యాఖ్యానంలో, హజ్రత్ ముస్లేహ్-ఎ-మౌవూద్ రజి ఇలా వ్రాశారు:

"దైవ ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం) తన జీవితాంతం దైవ ప్రేమలో మునిగి తేలారని స్పష్టమవుతోంది. అపారమైన సామాజిక బాధ్యతలు మోస్తున్నప్పటికీ, ఆయన పగలు మరియు రాత్రి ఆరాధనలో నిమగ్నమై ఉండేవారు. అర్ధరాత్రి గడిచిపోయిన తర్వాత కూడా, ఆయన సర్వశక్తిమంతుడైన అల్లాహ్ ఆరాధన కొరకు లేచి, ఉదయం వరకు ఆరాధనలోనే నిమగ్నమై ఉండేవారు. అందువల్ల, దైవ ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం) ఇలా అన్నారు: 'నేను సర్వశక్తిమంతుడైన అల్లాహ్‌కు ఆత్మీయ మిత్రుడనడం మరియు అల్లాహ్ తన అనుగ్రహంతో నాకు తన సామీప్యాన్ని ప్రసాదించడం సత్యం అయినప్పుడు, నేను ఆయనకు సాధ్యమైనంత మేరకు కృతజ్ఞతలు తెలియజేయడం నా కర్తవ్యం కాదా? ఏది ఏమైనప్పటికీ, కృతజ్ఞత అనేది ఒక అనుగ్రహానికి ప్రతిస్పందనగా తెలియజేయబడుతుంది,'" (అంటే, అల్లాహ్ సర్వశక్తిమంతుడు ఆయనకు ఒక అనుగ్రహం ప్రసాదించినప్పుడు, కృతజ్ఞతలు తెలియజేయడం ఆయనపై విధి.)

"అదేవిధంగా, ఆయన దైవ అనుమతి లేకుండా ఏ పెద్ద పనినీ చేపట్టేవారు కాదు. అల్లాహ్ ఆజ్ఞ వచ్చినప్పుడు మాత్రమే ఆయన కార్యాచరణ చేసేవారు. ఈ విధంగా, మక్కా ప్రజలు తీవ్రమైన క్రూరత్వాలను ప్రదర్శించినప్పటికీ, సర్వశక్తిమంతుడైన అల్లాహ్ నుండి ఆయనకు దివ్యవాణి అవతరించి, అక్కడి నుండి బయలుదేరమని ఆదేశించబడే వరకు ఆయన మక్కాను విడిచిపెట్టలేదని మనం గమనిస్తాము. మక్కా ప్రజలు ప్రదర్శించిన తీవ్రమైన హింస దృష్ట్యా, ఆయన సహచరులకు అబిసీనియాకు వలస వెళ్ళడానికి అనుమతి ఇచ్చారు; వారు ఆయన కూడా తమతో పాటు రావాలని తమ కోరికను వ్యక్తం చేశారు. దానికి ఆయన, తనకు ఇంకా సర్వశక్తిమంతుడైన అల్లాహ్ నుండి అనుమతి లభించలేదని మరియు తన సెలవు మంజూరు కాలేదని బదులిచ్చారు.

"బాధ మరియు కష్టాల కాలంలో, ప్రజలు తమ స్నేహితులను, బంధువులను తమ చుట్టూ చేర్చుకున్నప్పుడు, దైవ ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం) తన సమూహాన్ని అబిసీనియాకు వలస వెళ్ళిపోవాలని ఆదేశించారు, అయితే ఆయన మాత్రం మక్కాలో ఒంటరిగా ఉండిపోయారు, ఎందుకంటే ఆయన ప్రభువు ఆయనకు వలస వెళ్ళమని ఇంకా ఆజ్ఞాపించలేదు. ఆయన అల్లాహ్ వాక్యాన్ని విన్నప్పుడల్లా, ముఖ్యంగా తన బాధ్యతలను గుర్తుచేసే వచనాలు చదివినప్పుడు, ఆయన కళ్ళు అసంకల్పితంగా కన్నీళ్లతో నిండిపోయేవి. దానికి అనుగుణంగా, అబ్దుల్లా బిన్ మసూద్ రజి ఇలా వివరిస్తారు:

"ఒక రోజు, దైవ ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం) నాకు పవిత్ర ఖురాన్‌లోని కొన్ని ఆయతులను ఆయనకు వినిపించమని చెప్పారు. నేను ఇలా బదులిచ్చాను, 'ఓ అల్లాహ్ యొక్క సందేశవారుడా! పవిత్ర ఖురాన్ మీపై నేరుగా అవతరించింది; నేను మీకు దానిలోని ఒక భాగాన్ని ఎలా వినిపించగలను?'

"దైవ ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం) ఇలా అన్నారు, 'ఇతరులు నాకు పవిత్ర ఖురాన్‌ను వినిపించడమే నాకు ఇష్టం, తద్వారా నేను దానిని వినగలను.'" హజ్రత్ అబ్దుల్లా బిన్ మస్ఉద్ రజి ఇలా అంటారు, "నేను ఆయనకు సూరా అన్-నిసాను వినిపించడం ప్రారంభించాను, ఈ సూక్తి వరకు:

**ఫకైఫా ఇజా జీయినా మిన్ కుల్లి ఉమ్మతిన్ బి షహీదిన్ వ జీయినా బిక అలా హాఉలాయి షహీదా**

"మేము ప్రతి జాతి నుండి వారి ప్రవక్తను బయటకు తీసుకువచ్చి, అతనిని వారి ప్రజల ఎదుట నిలబెట్టి, ఆ జాతిపై తీర్పు తీర్చినప్పుడు వారి పరిస్థితి ఏమవుతుంది? మరియు మేము మిమ్మల్ని కూడా మీ జాతి ఎదుట నిలబెట్టి, వారిని లెక్క అడుగుతాము.' అప్పుడు దైవ ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం) 'చాలు, చాలు' అన్నారు. నేను ఆయన వైపు చూశాను, ఆయన కళ్ళ నుండి కన్నీళ్లు కారుతున్నాయి."

(దిబాచా తఫ్సీర్-ఉల్-ఖురాన్, అన్వార్-ఉల్-ఉలూమ్, సంపుటి 20, పుటలు 382-383)

నేను ఈ వృత్తాంతాన్ని ఇంతకు ముందు కూడా వివరించాను, కానీ దీనిని ప్రస్తావించిన ప్రతిసారీ, సర్వశక్తిమంతుడైన అల్లాహ్ పట్ల దైవ ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం) యొక్క భయం మరియు ప్రేమకు సంబంధించిన ఒక కొత్త కోణం వెల్లడవుతుంది.

దైవ ప్రేమకు సంబంధించి, తాయిఫ్ యాత్రలో దైవ ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం) గాయపడిన సంఘటనను చరిత్ర నమోదు చేస్తుంది. ప్రవక్తగా నాలుగవ సంవత్సరంలో, అబూ తాలిబ్ మరణానంతరం, ఖురైషులు దైవ ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం)పై తమ హింసను తీవ్రతరం చేసినప్పుడు, ఆయన తాయిఫ్‌కు బయలుదేరారు. ఆయన తాయిఫ్‌లో 10 రోజులు ఉండి, ప్రజలను ఇస్లాం వైపు ఆహ్వానిస్తూనే ఉన్నారు, కానీ ఎవరూ ఆయన పిలుపును అంగీకరించలేదు. యువత ఆయన సందేశానికి సానుకూలంగా స్పందించవచ్చని పదేపదే చేసే ఉపదేశాలు వారిని దానిని అంగీకరించేలా చేస్తాయని నాయకులు గ్రహించినప్పుడు, వారు ఆయనకు వ్యతిరేకంగా దుండగులను రెచ్చగొట్టారు. ప్రవక్త (స) రెండు పాదాల నుండి రక్తం కారేంత వరకు వారు ప్రవక్తపై రాళ్లతో దాడి చేయడం మొదలు పెట్టారు. హజ్రత్ జైద్ బిన్ హారిస్ రజి కూడా ప్రవక్తతో ఉన్నారు. రాళ్లు విసిరినప్పుడల్లా, హజ్రత్ జైద్ తన శరీరాన్ని అడ్డుగా పెట్టి ప్రవక్తను కాపాడటానికి ప్రయత్నించేవారు, ఆ ప్రయత్నంలో జైద్ తలకు అనేక గాయాలయ్యాయి.

**(అత్తబకాతుల్-కుబ్రా, సంపుటి 1, దారుల్ కుతుబుల్ ఇల్మియ్యాహ్, బీరుత్, పుట 165)**

ఈ సంఘటనకు సంబంధించి సహీ-బుఖారీలో ఇలా ఉల్లేఖించబడింది: దైవ ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం) వారి గౌరవనీయమైన సతీమణి, హజ్రత్ ఆయిషా (రజి) ఒకసారి ఆయనను ఇలా అడిగారట - ఉహుద్ యుద్ధ దినం కంటే తీవ్రమైన రోజు ఏదైనా మీకు ఎదురైందా, ఆ రోజున ప్రవక్త (స) గాయపడ్డారు. అందుకు దైవ ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం) ఇలా సమాధానమిచ్చారు, "మీ ప్రజల చేతిలో నేను అనుభవించిన అత్యంత తీవ్రమైన కష్టం, 'అఖబా రోజున అంటే తాయిఫ్‌లో నేను ఇబ్న్ 'అబ్ద్ యలీల్ బిన్ 'అబ్ద్ కులాల్ వద్దకు వెళ్లి అతనికి సందేశాన్ని అందించినప్పుడు ఎదుర్కొన్న పరీక్ష. కానీ అతను నేను ఆశించిన విధంగా స్పందించలేదు. అప్పుడు నేను ఆందోళనతో, నా ఆలోచనలలో మునిగిపోయి, మీనా సమీపంలోని ఒక చిన్న పర్వతమైన ఖర్న్ అల్-థా'అలిబ్ చేరుకునే వరకు అక్కడి నుండి బయలుదేరాను. అక్కడ, ఈ వేదన ఉపశమించింది. నేను నా తల పైకెత్తి చూసినప్పుడు, ఒక మేఘం నాకు నీడను ఇస్తోంది. దానిలో నేను దేవదూత జిబ్రాయేల్‌ను చూశాను, అతను నన్ను పిలిచి ఇలా అన్నాడు, 'నీ ప్రజలు నీ గురించి చెప్పినదంతా అల్లాహ్ విన్నాడు. అతనికి ఎదురైన ప్రవర్తనంతటినీ, అతనికి ఇచ్చిన సమాధానాలన్నింటినీ అల్లాహ్ విన్నాడు. మరియు పర్వతాల విషయంలో తాను కోరుకున్నది ఏదైనా చేయమని ఆజ్ఞాపించడానికి, అల్లాహ్ పర్వతాలను పాలించే దేవదూతను అతని వద్దకు పంపాడు."

దైవ ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం) ఇంకా ఇలా వివరించారు, "ఆ అప్పుడు పర్వతాల దేవదూత నన్ను పిలిచి 'సలాం' అని పలికి, ఆ తర్వాత ఇలా అన్నాడు, 'ఓ ముహమ్మద్ (స)!, వారి విషయంలో మీకు కావలసినది ఆజ్ఞాపించండి. మీరు కోరుకుంటే, నేను ఈ రెండు పర్వతాలను వారిపై కూలిపోయేలా చేస్తాను,'" అంటే వారు వాటి కింద నలిగిపోతారని అర్థం. అందుకు దైవ ప్రవక్త (స) ఇలా జవాబిచ్చారు, "లేదు. దానికి బదులుగా, వారి సంతతి నుండి అల్లాహ్ ఏకైక దేవుడిని ఆరాధించే మరియు ఆయనతో దేనినీ భాగస్వామ్యం చేయని ప్రజలను పుట్టిస్తాడని నేను ఆశిస్తున్నాను."

**(సహీ-బుఖారీ, కితాబ్ బద్'అల్-ఖల్ఖ్, హదీస్ 3231; ఫుర్ఖాంగ్-ఎ-సిరాత్, 2003, పే. 235)**

ఈ విధంగా, ఇక్కడ కూడా ఆయన కరుణ గెలిచింది. ఆయన ఆ ప్రజలను రక్షించారు, మరియు తరువాత మక్కా విజయం తర్వాత కొంత కాలంలోనే, వారి వారసులు కూడా ఇస్లాంను స్వీకరించారు.

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం దైవ ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం) హోదా మరియు స్థానాన్ని వివరిస్తూ ఇలా పేర్కొన్నారు:

"మానవునికి అనగా పరిపూర్ణ మానవునికి ప్రసాదించబడిన ఆ ఉన్నత స్థాయి కాంతి దేవదూతలలో, నక్షత్రాలలో, చంద్రునిలో, లేదా సూర్యునిలో లేదు; అది భూమిపై ఉన్న సముద్రాలలో మరియు నదులలో కూడా లేదు, కెంపులలో, పచ్చలలో, నీలమణులలో, వజ్రాలలో, లేదా ముత్యాలలో కూడా లేదు. సంక్షిప్తంగా చెప్పాలంటే, అది ఏ ప్రాపంచిక లేదా పరలోక సంబంధమైన వస్తువులోనూ లేదు. అది కేవలం మానవునిలో, అనగా పరిపూర్ణ మానవునిలో మాత్రమే ఉంది. అతని యొక్క అత్యంత సంపూర్ణమైన, అత్యున్నతమైన, మరియు శ్రేష్ఠమైన, మరియు అత్యంత పరిపూర్ణమైన ఆదర్శం మన ఆదర్శమూర్తి మరియు నాయకుడు, ప్రవక్తలలో అధిపతి, జీవులందరిలో అధిపతి అయిన ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వసల్లం)లో ఉన్నది. ఆయనపై అల్లాహ్ యొక్క శాంతి మరియు ఆశీస్సులు వర్షించుగాక!. కాబట్టి ఆ కాంతి ఈ పరిపూర్ణ మానవునికి మరియు వారి వారి హోదాల ప్రకారం, అదే స్వభావం మరియు ప్రవృత్తిని కొంత స్థాయిలో కలిగి ఉన్న వారందరికీ ప్రసాదించబడింది." అనగా, ఆయనను అంగీకరించి, ఆయన సున్నత్ ప్రకారం నడుచుకునే వారికి.

అప్పుడు, మానవునికి ప్రసాదించబడిన ఆ అమానత్ ఏమిటో వివరిస్తూ, మరల ఇలా తెలిపారు.

"అమానత్ అనే పదం పరిపూర్ణ మానవుని యొక్క సకల సామర్థ్యాలను సూచిస్తుంది . అతని బుద్ధి, జ్ఞానం, హృదయం, ఆత్మ, ఇంద్రియాలు, భయం, ప్రేమ, గౌరవం, హుందాతనం, మరియు సర్వశక్తిమంతుడైన అల్లాహ్ ఆ పరిపూర్ణ మానవునికి ప్రసాదించే ప్రతి ఆధ్యాత్మిక మరియు భౌతిక అనుగ్రహం. ఆ తర్వాత ఆ పరిపూర్ణ మానవుడు ఖురాన్ ఆజ్ఞకు అనుగుణంగా ఈ అమానత్‌లన్నింటినీ

సర్వశక్తిమంతుడైన దేవునికి తిరిగి అప్పగిస్తాడు.

**ఇన్నల్లాహ్ యఅమురు కుం అన్ తువద్దుల్ అమానాతి ఇలా అహ్లిహా**

"నిశ్చయంగా, అమానతులను వాటికి అర్హులైన వారికి అప్పగించమని అల్లాహ్ మీకు ఆజ్ఞాపిస్తున్నాడు.'

"అంటే, అతను తనను తాను ఆయనలో లీనం చేసుకుని, తన అస్తిత్వాన్ని దైవ మార్గానికి అంకితం చేస్తాడు. అల్లాహ్ అతనికి ప్రసాదించిన అమానతులను, అతను పూర్తిగా దైవ విధేయత కోసం మరియు ఆయన ప్రీతిని పొందడం కోసం ఖర్చు చేస్తాడు, తద్వారా ఆ అమానతులు సక్రమంగా నిర్వర్తించబడతాయి మరియు దైవ ప్రేమ సమృద్ధిగా పొందబడుతుంది."

ఈ విధంగా, దైవ ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం) దైవ ప్రేమలో పూర్తిగా లీనమవడం ద్వారా నెరవేర్చిన విశ్వాసం యొక్క ఉన్నతమైన వ్యక్తీకరణ ఇది. దీన్ని మరింత స్పష్టం చేస్తూ,

హజ్రత్‌మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇలా అన్నారు:

"ఈ అత్యున్నతమైన, సంపూర్ణమైన మరియు పరిపూర్ణమైన స్థితి మన గురువు, మా మార్గదర్శి, మా నాయకుడు, నిరక్షరాస్యుడు, సత్యవంతుడు మరియు విశ్వసించదగిన ప్రవక్త, ముహమ్మద్ (స)లో గలదు. ..... పవిత్ర ఖురాన్‌లో దేవుడే సాక్ష్యమిస్తున్నాడు.

**ఖుల్ ఇన్నస్వలాతి వ నుసుకీ వ మహ్‌యాయ వ మమాతి లిల్లాహి రబ్బిల్ ఆలమీన్. లా షరీకలహు వబిజాలిక ఉమిర్‌తు వ అనా అవ్వలుల్‌ముస్లిమీన్.**

అనగా నీవు ఇట్లనుము "నా ప్రార్థన మరియు నా త్యాగం మరియు నా జీవితం మరియు నా మరణం సర్వలోకాల ప్రభువైన అల్లాహ్ కోసమే. అతనికి భాగస్వామి లేరు. అలాగే నాకు ఆజ్ఞాపించబడింది మరియు విధేయులలో నేనే మొదటి వాడిని."

"అప్పుడు, దేవుడు ఇలా అంటున్నాడు:

**వ అన్న హాజ సిరాతి ముస్తఖీమన్ ఫత్తబిఊహు వలా తత్తబిఊ సుబుల ఫతఫర్రఖ బికుం అన్ సబీలిహి జాలికుం వస్సాకుం బిహి లఅల్లకుం తత్తకూన్.**

చెప్పండి," ఇది నా మార్గం నేరుగా నడిపిస్తుంది. కాబట్టి దానిని అనుసరించండి; మరియు ఇతర మార్గాలను అనుసరించవద్దు, అవి మిమ్మల్ని అతని మార్గం నుండి దూరం చేస్తాయి. మీరు చెడుల నుండి జాగ్రత్తగా ఉండగలిగేలా ఆయన మీకు ఆజ్ఞాపిస్తున్నది ఇదే."

"ఇంకా, దేవుడు ఇలా అంటున్నాడు:

**ఖుల్ ఇన్‌కున్‌తుం తుహిబ్బునల్లాహ్ ఫత్తబిఊని యుహ్‌బిబ్‌కుముల్లాహు వ యఘ్‌ఫిర్‌లకుం జునూబకుం వల్లాహు ఘఫూరుర్రహీం**

ఇలా చెప్పండి, "మీరు అల్లాహ్‌ను ప్రేమిస్తే, నన్ను అనుసరించండి: అప్పుడు అల్లాహ్ మిమ్మల్ని ప్రేమిస్తాడు మరియు మీ తప్పులను క్షమిస్తాడు. మరియు అల్లాహ్ చాలా క్షమించేవాడు, దయగలవాడు."

"మరల, దేవుడు ఇలా అంటున్నాడు:

**ఫఖుల్ అస్‌లమ్‌తు వజ్‌హియలిల్లాహి**

"చెప్పు, "నేను అల్లాకు సమర్పించుకున్నాను."

"దేవుడు మరల ఇలా అంటున్నాడు:

**వ ఉమిర్‌తు అన్ ఉస్‌లిమ లి రబ్బిల్ ఆలమీన్.**

"మరియు నన్ను నేను సకల లోకాల ప్రభువుకు సమర్పించుకోమని ఆజ్ఞాపించబడ్డాను"

మరల ఇలా తెలిపారు.

"వారికి ఇలా చెప్పండి: నా ప్రార్థనలు, ఆరాధనలో నా కృషి, నా త్యాగాలు, నా జీవనం, మరియు నా మరణం అన్నీ కేవలం అల్లాహ్ కొరకే మరియు ఆయన మార్గంలోనే ఆయనే సమస్త లోకాలకు ప్రభువు, ఆయనకు భాగస్వామి లేడు. మరియు నాకు ఇది ఆజ్ఞాపించబడింది, మరియు నేను విధేయులలో అగ్రగణ్యుడను. అంటే, ఈ ప్రపంచం ఆరంభం నుండి అంతం వరకు, దేవుని కోసం ఇంతటి ఉన్నతమైన ఆత్మార్పణను పొంది, తనకు అప్పగించబడిన అమానతులన్నింటినీ ఆయనకే తిరిగి అప్పగించిన నా వంటి పరిపూర్ణ మానవుడు మరొకడు లేడు.

ఇతర ప్రవక్తల కంటే మన దైవ ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం) యొక్క ఆధిక్యత సంపూర్ణమైనది కాదని వాదించే, మరియు బలహీనమైన హదీసులను ఉటంకిస్తూ, మత్తా కుమారుడైన యోనా కంటే కూడా తనను గొప్పవాడిగా భావించవద్దని దైవ ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం) నిషేధించారని చెప్పే ఆ అజ్ఞానులైన ఏకేశ్వరోపాసకుల వాదనకు ఈ సూక్తిలో స్పష్టమైన ఖండన ఉంది.

అటువంటి అజ్ఞానులు ఒక విషయాన్ని అర్థం చేసుకోలేరు: ఒకవేళ ఆ కథనం ప్రామాణికమైనదే అయినప్పటికీ, అది మన ప్రియ నాయకుని స్వభావమైన ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం) యొక్క వినయాన్ని, అణకువను మాత్రమే ప్రతిబింబిస్తుంది. ప్రతి వాక్యానికి దాని సమయం మరియు సందర్భం ఉంటాయి. ఒక సజ్జనుడు ఒక లేఖపై 'అల్లాహ్ యొక్క అత్యంత వినయశీలి అయిన సేవకుడు' అని సంతకం చేస్తే, దాని నుండి అతను వాస్తవానికి విగ్రహారాధకులు మరియు పాపులతో సహా ప్రజలందరి కంటే అధ్వాన్నమైనవాడని, మరియు అతను స్వయంగా అలా ఒప్పుకుంటున్నాడని మనం నిర్ధారించగలమా? అటువంటి తర్కం ఎంత అజ్ఞానపూరితమైనది మరియు ఆధ్యాత్మికంగా ఎంత అప్రామాణికమైనది!.

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇలా తెలిపారు:

"ఈ విషయాన్ని జాగ్రత్తగా ఆలోచించాలి: సర్వోన్నతుడైన అల్లాహ్ స్వయంగా దైవ ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం) విధేయత చూపేవారిలో ప్రథముడిగా పేర్కొన్నప్పుడు, వినయం మరియు విధేయత చూపేవారందరికీ నాయకుడిగా మరియు అధిపతిగా నియమించినప్పుడు, మరియు దైవిక అమానత్‌లన్నింటినీ అల్లాహ్‌కు తిరిగి అప్పగించిన వారిలో ప్రథముడిగా ప్రకటించినప్పుడు, ఆ తర్వాత ఖురాన్‌ను విశ్వసించే ఏ విశ్వాసి అయినా ఆయన ఉన్నత స్థానాన్ని తగ్గించే విధంగా మాట్లాడటానికి ఎలా సాహసించగలడు?.

"ఈ సూక్తిలోనే, సర్వశక్తిమంతుడైన అల్లాహ్, విధేయత యొక్క వివిధ స్థాయిలను వివరించాడు, కానీ వాటిలో అత్యున్నతమైనది దైవ ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం) స్వభావానికి ప్రసాదించబడిన విధేయత అని ప్రకటించాడు."

చదివి వినిపించిన మిగిలిన సూక్తుల అనువాదం ఈ క్రింది విధంగా ఉంది: "సర్వోన్నతుడైన అల్లాహ్ తన ప్రవక్తతో ఇలా సెలవిస్తున్నాడు:

"వారికి ఇలా చెప్పు, ఇది నా మార్గం, సరైన మార్గం; కాబట్టి దీనినే అనుసరించండి మరియు మిమ్మల్ని దేవుని నుండి దూరం చేసే ఇతర మార్గాలను అనుసరించకండి.' వారికి ఇలా చెప్పు: 'మీరు నిజంగా అల్లాహ్‌ను ప్రేమిస్తే, వచ్చి నన్ను అనుసరించండి; ఇస్లాం యొక్క అత్యున్నత సత్యమైన నా మార్గాన్ని అనుసరించండి, అప్పుడు అల్లాహ్ మిమ్మల్ని ప్రేమిస్తాడు మరియు మీ పాపాలను క్షమిస్తాడు.' వారికి ఇలా చెప్పు: 'నా మార్గం ఏమిటంటే, నా సమస్త అస్తిత్వాన్ని దేవునికి అర్పించాలని మరియు సకల లోకాల ప్రభువుకు నన్ను నేను పూర్తిగా అంకితం చేసుకోవాలని నాకు ఆజ్ఞాపించబడింది.' అంటే, నేను నా స్వంత అస్తిత్వాన్ని తుడిచివేశాను, తద్వారా, ఆయనే లోకాల ప్రభువు కాబట్టి, నేను సకల సృష్టికి సేవకుడిగా, పూర్తిగా ఆయనకు మరియు ఆయన కార్యానికి చెందినవాడిగా మారాను. ఈ విధంగా, నేను నా సమస్త అస్తిత్వాన్ని మరియు నాకు ఉన్నదంతా అల్లాహ్‌కు అప్పగించాను; నాది ఏదీ మిగలలేదు. నాదంతా ఇప్పుడు ఆయనకే చెందుతుంది."

**(ఆయిన-యే-కమలాత్-ఎ-ఇస్లాం, రుహానీ ఖజాయిన్, సంపుటి 5, పుటలు 160-165)**

ఇది దైవ ప్రవక్తా (సల్లల్లాహు అలైహి వసల్లం) స్థానం మరియు హోదాకు సంబంధించిన ఉన్నతమైన అవగాహన. దీనిని సర్వశక్తిమంతుడైన అల్లాహ్, హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంకు ప్రసాదించాడు మరియు ఆయన దానిని మనకు తెలియజేశారు. అయినప్పటికీ, మన ప్రత్యర్థులు, నవుజూ బిల్లాహ్! (దేవుడు కాపాడుగాకా!,) మనము దైవ ప్రవక్తా (సల్లల్లాహు అలైహి వసల్లం)ను అగౌరవపరుస్తున్నామని మరియు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంకు ఉన్నత హోదాను ఇస్తున్నామని ఆరోపిస్తున్నారు. అల్లాహ్ ప్రతి అహ్మదీని వారి దుష్ప్రచారం నుండి కాపాడుగాకా!..

ఒక సందర్భంలో, హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇలా పేర్కొన్నారు:

ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వసల్లం) అనే ఈ అరబ్ ప్రవక్త ఎంతటి ఉదాత్తమైనవాడో అని నేను ఎప్పుడూ ఆశ్చర్యపోతుంటాను. ఆయన ఉదాత్తత పరిమితిని ఎవరూ ఊహించలేరు, మరియు ఆయన ఆధ్యాత్మిక ప్రభావం పరిధిని అంచనా వేయడం మానవునికి సాధ్యం కాదు. ఆయన స్థాయికి లభించాల్సిన గుర్తింపు లభించక పోవడం విచారకరం. ప్రపంచం నుండి అదృశ్యమైన తౌహీద్ (దేవుని ఏకత్వం)ను ప్రపంచానికి పునరుద్ధరించిన వీరుడు ఆయనే; ఆయన దేవుడిని అత్యంతగా ప్రేమించారు, మరియు మానవాళి పట్ల సానుభూతితో ఆయన ఆత్మ అత్యంతగా కరిగిపోయింది. అందువల్ల, ఆయన హృదయ రహస్యం తెలిసిన దేవుడు, ఆయనను ప్రవక్తలందరి కంటే, మొదటి మరియు చివరి ప్రవక్తలందరి కంటే ఉన్నత స్థానంలో ఉంచి, ఆయన జీవితకాలంలో కోరుకున్నదంతా ఆయనకు ప్రసాదించాడు. ప్రతి అనుగ్రహానికి ఆయనే మూలపురుషుడు, మరియు ఆయన అనుగ్రహాన్ని అంగీకరించకుండా ఏదైనా ఆధిక్యతను ప్రకటించేవాడు మానవుడు కాదు, షైతాన్ సంతానం. ఎందుకంటే, ప్రతి ఉన్నతికి తాళంచెవి ఆయనకే (దైవ ప్రవక్త (స)కు) ఇవ్వబడింది, మరియు ప్రతి జ్ఞాన నిధి ఆయనకు అందించబడింది. ఆయన ద్వారా పొందనివాడు శాశ్వతంగా వంచింపబడతాడు. నేను శూన్యం మరియు నా వద్ద ఏమీ లేదు. నేను ఎవడిని, నా వల్ల ప్రయోజనం ఏముంది? ఈ ప్రవక్త ద్వారానే నేను నిజమైన తౌహీద్‌ను పొందానని ఒప్పుకోకపోతే నేను కృతఘ్నుడనవుతాను. ఈ పరిపూర్ణ ప్రవక్త ద్వారా మరియు ఆయన వెలుగు ద్వారానే నేను సజీవ దైవ గుర్తింపును పొందాను. దేవునితో సంభాషణ మరియు సహవాసం అనే గౌరవం, దాని ద్వారానే నేను ఆయన ముఖాన్ని దర్శించగలుగుతున్నాను, అదే గొప్ప ప్రవక్త ద్వారా నాకు ప్రసాదించబడింది. ఈ మార్గదర్శక సూర్యుని కిరణాలు సూర్యరశ్మిలా నాపై పడతాయి, మరియు నేను దాని వైపు ముఖం చేసి ఉన్నంత కాలం మాత్రమే ప్రకాశిస్తూ ఉంటాను.

దైవ ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం)ను విశ్వసించనివాడు లేదా మతభ్రష్టుడైనప్పటికీ, తౌహీద్‌లో స్థిరంగా ఉంటూ, దేవుడిని ఏ భాగస్వామి లేని ఏకైక వ్యక్తిగా భావిస్తే, అతడు మోక్షాన్ని పొందుతాడని, మరియు అతని అవిశ్వాసం లేదా మతభ్రష్టత్వం కారణంగా అతనికి ఎలాంటి హాని జరగదని నమ్మే వారు ... నిజానికి తౌహీద్ యొక్క నిజమైన అర్థం గురించి తెలియనివారే...కానీ, ఆయన ఏకైక వ్యక్తి అని కేవలం విశ్వసించడం మోక్షానికి సరిపోదు; దానికి బదులుగా, మోక్షం రెండు విషయాలపై ఆధారపడి ఉంటుంది:

"1. ఒకటి, సర్వశక్తిమంతుడైన దేవుని ఉనికి మరియు ఏకత్వంపై సంపూర్ణ విశ్వాసం.

2. రెండవది ఏమిటంటే, ఆ ఒక్క మహిమాన్విత దేవుని పట్ల అటువంటి పరిపూర్ణమైన ప్రేమ ఒకరి హృదయంలో నాటుకుపోవాలి, దాని ప్రభావం మరియు ఆధిపత్యం ఫలితంగా, సర్వశక్తిమంతుడైన దేవునికి విధేయత చూపడం ఒకరి హృదయానికి నిజమైన ఆనందంగా మారాలి, అది లేకుండా వారు అస్సలు జీవించలేరు. దైవం పట్ల ప్రేమ, ఆయనను తప్ప మిగతా అందరి పట్ల ప్రేమను అణచివేసి, తుడిచిపెట్టాలి.

"ఇదే నిజమైన తౌహీద్, ఇది మన ప్రభువు మరియు నాయకుడైన హజ్రత్ ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వసల్లం)ను అనుసరించడం ద్వారా తప్ప మరెప్పుడూ సాధించబడదు. ఇది ఎందుకు సాధించబడదు? సమాధానం ఏమిటంటే, దేవుని ఉనికి అదృశ్యానికి మించిన అదృశ్యమైనది, మరుగునపడినదానికి మించిన మరుగున పడినది, మరియు అత్యంత రహస్యమైనది. మానవుల తార్కిక శక్తులు ఆయనను స్వయంగా కనుగొనలేవు. ఏ హేతుబద్ధమైన వాదన కూడా ఆయన ఉనికికి తిరుగులేని రుజువుగా నిలవదు, ఎందుకంటే విశ్వంలోని సృష్టించబడిన జీవుల గురించి ఆలోచించడం ద్వారా ఒక సృష్టికర్త యొక్క అవసరాన్ని గ్రహించేంత వరకే హేతువు యొక్క పరిధి మరియు ప్రాప్యత పరిమితం. అయితే, ఆయన ఉనికి యొక్క ఆవశ్యకతను గుర్తించడం ఒక విషయం, కానీ ఎవరి ఉనికి అవసరమో గుర్తించబడిన దేవుడు నిజంగా ఉన్నాడనే 'ఐన్ అల్-యఖీన్' చూపు ద్వారా నిశ్చయత దశకు చేరుకోవడం పూర్తిగా మరొక విషయం. (చాలా మంది చెప్పినట్లుగా, హేతువు కేవలం దేవుడు ఉన్నాడని గుర్తించే దశకు మాత్రమే తీసుకువెళ్లగలదు, కానీ వారికి దేవుడు ఎవరో తెలియదు). అయితే, హేతువు యొక్క పద్ధతి అపరిపూర్ణమైనది, అసంపూర్ణమైనది మరియు సందేహాస్పదమైనది కాబట్టి, ప్రతి తత్వవేత్త కేవలం హేతువు ద్వారా మాత్రమే దేవుడిని గుర్తించలేడు. బదులుగా, కేవలం హేతువు ద్వారా మాత్రమే దేవుడిని కనుగొనాలని ప్రయత్నించే చాలా మంది చివరికి నాస్తికులుగా మిగిలిపోతారు. భూమి మరియు ఆకాశంలోని సృష్టించబడిన వస్తువులపై వారి ఆలోచనలు వారికి ఏమాత్రం ప్రయోజనం చేకూర్చలేవు. వారు దేవునిచే ఎన్నుకోబడిన వారిని ఎగతాళి చేస్తూ, అపహాస్యం చేస్తూ ఇలా వాదిస్తారు: 'ప్రపంచ మంతటా వేలాది వస్తువులు ఉన్నాయి, వాటి ఉనికి మాకు ఉపయోగకరంగా అనిపించదు, మరియు వాటిపై మా పరిశోధన ఒక సృష్టికర్త ఉనికిని నిరూపించే అటువంటి సృజనాత్మకతను సూచించదు (వారు హేతువును ఉపయోగించినప్పుడు కొన్ని వస్తువులు ఎందుకు ఉన్నాయో వివరించలేరు); దీనికి విరుద్ధంగా, ఈ విషయాల ఉనికి పూర్తిగా అర్థరహితమైనది మరియు నిరుపయోగమైనది.' ఒక విషయం గురించి తెలియకపోవడం దాని ఉనికి లేకపోవడాన్ని సూచించదని అటువంటి అజ్ఞానులు అర్థం చేసుకోకపోవడం విచారకరం (ఒక విషయం గురించి తెలియనంత మాత్రాన దాని ఉనికినే తోసిపుచ్చలేము).

ఈనాడు ప్రపంచంలో తమను తాము గొప్ప మేధావులుగా, తత్వవేత్తలుగా భావించుకునే లక్షలాది మంది (ఇప్పుడు వారి సంఖ్య కోట్లలో ఉంది) ఉన్నారు, అయినప్పటికీ వారు సర్వశక్తిమంతుడైన దేవుని ఉనికిని తీవ్రంగా నిరాకరిస్తారు. వారికి ఏదైనా బలమైన హేతుబద్ధమైన వాదన లభించి ఉంటే, వారు సర్వశక్తిమంతుడైన దేవుని ఉనికిని నిరాకరించి ఉండేవారు కాదనేది స్పష్టమే. ఆ మహిమాన్విత సృష్టికర్త ఉనికికి సంబంధించిన తిరుగులేని హేతుబద్ధమైన వాదనతో వారి వాదన తప్పని నిరూపించబడి ఉంటే, వారు అత్యంత సిగ్గులేనితనంతో, ధిక్కారంతో, మరియు ఎగతాళితో సర్వశక్తిమంతుడైన దేవుని ఉనికిని తిరస్కరించి ఉండేవారు కాదు. కాబట్టి, తత్వవేత్తల ఓడలో ప్రయాణిస్తున్నప్పుడు ఎవరూ సందేహాల తుఫాను నుండి విముక్తి పొందలేరు (కేవలం తత్వవేత్తలతో సంభాషించడం లేదా వారి అభిప్రాయాలను స్వీకరించడం వల్ల సందేహాలు తొలగిపోవు. దేవుని ఉనికిని నిరాకరించేవారిగా మారుతున్న ఈ తత్వవేత్తల హృదయాలలో సందేహాల తుఫాను ఉంది); దానికి బదులుగా, అతను నిశ్చయంగా మునిగిపోతాడు మరియు స్వచ్ఛమైన తౌహీద్ అనే అమృతానికి శాశ్వతంగా దూరమవుతాడు.

దైవ ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం) మాధ్యమం లేకుండా తౌహీద్‌ను సాధించవచ్చని, మోక్షాన్ని పొందవచ్చని భావించడం ఎంత అసత్యమైన, నీచమైన ఆలోచనో ఇప్పుడు ఆలోచించండి. (ఒకవేళ ఎవరైనా నిజమైన తౌహీద్‌ను తెలుసుకోవాలని, దేవుని గురించి నిజంగా తెలుసుకోవాలని కోరుకుంటే, వారు దైవ ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం) బోధనలను లోతుగా అధ్యయనం చేసి, పవిత్ర ఖురాన్‌ను అర్థం చేసుకోవాలి.) ఓ అజ్ఞానులారా! దేవుని ఉనికిపై సంపూర్ణ నిశ్చయత లేనంత వరకు ఆయన తౌహీద్‌పై విశ్వాసం ఎలా ఉంటుంది? కాబట్టి, ఖచ్చితంగా తెలుసుకోండి, తౌహీద్ యొక్క నిశ్చయత ఒక ప్రవక్త ద్వారా మాత్రమే సాధించబడుతుంది. మన పవిత్ర ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం) వేలాది దివ్య సంకేతాలను చూపించి, అరేబియాలోని నాస్తికులకు మరియు అన్యమతస్థులకు సర్వశక్తిమంతుడైన దేవుని ఉనికిని గురించి ఒప్పించారు. ఈ రోజు వరకు కూడా, దైవ ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం) యొక్క నిజమైన మరియు పరిపూర్ణ అనుచరులు ఆ సంకేతాలను నాస్తికులకు చూపిస్తూనే ఉన్నారు. నిజమైన సత్యం ఏమిటంటే, ఒక వ్యక్తి సజీవుడైన దేవుని జీవశక్తులను గమనించేంత వరకు, షైతాన్ అతని హృదయం నుండి తొలగిపోడు. నిజమైన తౌహీద్ దానిలోకి ప్రవేశించదు, దేవుని ఉనికిని గూర్చి అతడు నిశ్చయముగా నమ్మలేడు. ఈ స్వచ్ఛమైన మరియు పరిపూర్ణమైన తౌహీద్ కేవలం దైవ ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం) ద్వారా మాత్రమే లభిస్తుంది."

(హకీకతుల్-వహీ, రూహానీ ఖజాయిన్, సంపుటి 22, పుటలు 118-121)

ఈ యుగంలో, హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం స్పష్టంగా విశదీకరించారు. మరల ఇలా పేర్కొన్నారు:

"అరేబియా ఎడారిలో సంభవించిన ఆ విచిత్ర సంఘటన గురించి మీకు ఏమైనా అవగాహన ఉందా? కేవలం కొన్ని రోజుల్లోనే లక్షలాది మంది మృతులు పునరుజ్జీవితులయ్యారు; తరతరాలుగా దారి తప్పినవారు దైవీయ తేజస్సును ప్రదర్శించారు; అంధులు చూడటం ప్రారంభించారు; మూగవారు దైవీయ జ్ఞానంతో కూడిన మాటలను పలకడం మొదలుపెట్టారు; ప్రపంచం ఒక అపూర్వ విప్లవానికి లోనైంది. అటువంటి విప్లవాన్ని ఏ కన్నూ ఇంతకు ముందెన్నడూ చూడలేదు, ఏ చెవీ వినలేదు. ఇదంతా ఎలా సాధ్యమైందో మీకు తెలుసా? దేవునిలో తనను తాను పూర్తిగా లీనం చేసుకున్న ఒక మహనీయుడు, చీకటి రాత్రులలో చేసిన ప్రార్థనలే ప్రపంచంలో ఈ విప్లవాన్ని సృష్టించాయి. ఆ నిరక్షరాస్యుడు మరియు నిస్సహాయుడైన వ్యక్తి నుండి ఎవరూ ఊహించలేని అద్భుతాలను అవి ఆవిష్కరించాయి.

**అల్లాహుమ్మా సల్లి వసల్లిమ్ వాబారిక్ అలైహి వ ఆలిహి బిఅదద, వ హమ్మిహి వ ఘమ్మిహి వ హుజ్‌నిహీ లిహాజిహి ఉమ్మతి వ అన్‌జల అలైహి అన్‌వార రహమతిక ఇలా అబది.**

"ఓ అల్లాహ్! ముహమ్మద్ (స) మరియు ఆయన ప్రజల పట్ల ఆయన అనుభవించిన బాధ, వేదన మరియు దుఃఖం యొక్క పరిమాణానికి అనుగుణంగా, ఆయనపై నీ ఆశీర్వాదాలను మరియు శాంతిని అవతరింపజేయుము; అలాగే ఆయనపై నీ కరుణా కాంతులను శాశ్వతంగా కురిపించుము.'"

మరల ఇలా పేర్కొన్నారు:

"నా వ్యక్తిగత అనుభవం ద్వారా నేను కూడా గమనించినదేమిటంటే, ప్రార్థనల ప్రభావం నీటి మరియు అగ్ని ప్రభావాల కంటే ఎంతో గొప్పది. వాస్తవానికి, సహజ కారణాల పరంపరలో ప్రార్థన వలె అత్యంత మహిమాన్వితమైన శక్తి కలిగినది మరొకటి ఏదీ లేదు."

(బరకతుద్దుఆ, రూహానీ ఖజాయిన్, సంపుటి 6, పేజీలు 10-11)

ఈ మార్గంలో పయనిస్తూ, అంగీకరించబడే ప్రార్థనలను సమర్పించే భాగ్యాన్ని సర్వశక్తిమంతుడైన అల్లాహ్ మనకు ప్రసాదించుగాకా!. ఆయన మనకు నిజమైన అర్థంతో ప్రార్థనలు చేసే శక్తిని అనుగ్రహించుగాకా!. అలాగే ప్రార్థనల హక్కును సక్రమంగా నెరవేస్తూ, దైవ ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం) నెలకొల్పిన ఆదర్శాన్ని అనుసరించడానికి కృషి చేసే నిజమైన విశ్వాసులుగా మారే సామర్థ్యాన్ని ఆయన మనకు నిజంగా ప్రసాదించుగాకా!. ఆమీన్.

**అహ్‌దీస్ బోధనలు**

దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా సెలవిచ్చారు:
**"ఒక సమాజానికి ప్రారంభములో నేను, అదే సమాజానికి చివరిలో ఈసా ఇబ్నే మరియం ఉన్నచో ఆ సమాజం ఎన్నడు నాశనం కాదు."**
(కంజూలుల్ ఆమాల్, హర్ఫ్ అల్ ఖాఫ్, కితాబుల్ ఖియామతు, బాబ్ ఖరూజుల్ మహ్ది, 38671)

**దుఆ ఆశించువారు: *Muhammad Nazeer Ahmad sb, warangal, (Telangana)***

**అహ్‌దీస్ బోధనలు**

**"ఒక ముసల్మానుడి విశిష్ట లక్షణమేమనగా, తన ముసల్మాను సోదరుడిని చూసినప్పుడు అతని కోసం దగ్గరిగా కూర్చోవలెను." అనగా అతనికి కూడ కూర్చొవడానికి చోటును ఇవ్వవలెను.**
(మిష్కాతుల్ మసాబిహ్, కితాబుల్ అదబ్, బాబుల్‌ఖియామ్, ఫసలుస్సాలిస్)

**దుఆ ఆశించువారు: *Muhammad Vazeer Ahmad sb Babu,***

# హజ్రత్ మౌలాన హకీం నూరోద్దీన్ ఖలీఫతుల్ మసీహుల్ అవ్వల్ రజియల్లాహు అన్‌హు గారికి అల్లాహ్‌పై గల గొప్ప సంపూర్ణ విశ్వాసం.

బిస్మిల్లా హిర్రహ్మా నిర్రహీం

జమ్మూ కశ్మీర్ రాష్ట్రం నుండి హజ్రత్ ఖలీఫతుల్ మసీహుల్ అవ్వల్ రజియల్లాహు అన్‌హు (ఖాదియాన్) వస్తున్న సమయంలో వారు ఒక వ్యక్తికి లక్ష తొంబైఐదు వేల రూపాయల అప్పు చెల్లించవలసి యుండెను. గౌ॥ మియాఁ ముహమ్మద్ అబ్దుర్రహ్మాన్ ఖాన్ సాహెబ్‌రజి (హజ్రత్ నవాబ్ ముహమ్మద్ అలీ ఖాన్ సాహెబ్ గారి సోదరుడు) ఈ అప్పును గూర్చి హజ్రత్ మీర్ ముహమ్మద్ ఇస్‌హాఖ్ సాహెబ్ గారి నుండి ఈ విధముగా విన్నారు.

" మొదటిసారి వారు (హజ్రత్ ఖలీఫతుల్ అవ్వల్ రజి) గారు తమ అప్పును తీర్చడం కోసం 5 రూపాయలను కిస్తిగా పంపినప్పుడు, అప్పు ఇచ్చిన వ్యక్తి అంతపెద్ద మొత్తంలో ఉన్న అప్పుకు ఇంత తక్కువ నగదును వాయిదాల పద్దతిలో పంపడాన్ని చూసి 'మీరు నాతో ఆడుకుంటున్నారా?' అని వ్రాసాడు. అందుకు వారు రజి సమాధానంగా ఇలా వ్రాసారు. ప్రస్తుతం నా వద్ద అంతమొత్తంలోనే నగదు ఉన్నది. కావున నేను దానిని మీకు పంపించాను. మీరు ఇచ్చిన అప్పును చెల్లించడం నా బాధ్యత. నేనే ఆ అప్పును చెల్లిస్తాను. ఈ విషయంలో మీరు చింతించకండి."

(అస్‌హాబే అహ్మద్ సంపుటి 2, పేజి 485)

అల్లాహ్! అల్లాహ్! ఎంతటి విశ్వాసం!, ఎంతటి నమ్మకం!. బాహ్యా పరిస్థితుల దృష్ట్యా చూసినచో ఎలాంటి అవకాశాలు లేనప్పటికి, అంత పెద్ద మొత్తాన్ని చెల్లించ గలననే సంపూర్ణ విశ్వాసంను కల్గియున్నారు.

మలిక్ గారు ఇలా తెలిపారు:

మలిక్ గులాం ముహమ్మద్ సాహెబ్ ఖసూరీ గారు నాతో ఇలా అన్నారు: వారు ఈ విషయాన్ని స్వయముగా హజ్రత్ ఖలీఫతుల్ మసీహ్ అవ్వల్ రజిగారితో విన్నట్లుగా తెలిపారు. హజ్రత్ ఖలీఫతుల్ మసీహ్ అవ్వల్ రజిను మహారాజు ఆస్థాన పదవి నుండి ఒక్కసారిగా తొలిగించి, వెంటనే తమ రాజ్యం నుండి వెళ్ళిపొమ్మని చెప్పిన తరువాత, కొంతకాలానికి తాను చేసిన పని సరికాదనే విషయాన్ని గ్రహించాడు. అందువలన మహారాజు ' మీరు మరల మా వద్దకు రండి!. మేము మిమ్ములను గతంలో కంటే చాలా మంచిగా చూసుకుంటాము' అని రాయబారాన్ని పంపించాడు. అందుకు హుజూర్ (రజి) గారు సమాధానంగా ఇలా వ్రాసారు. మీరు ఒకే ఒక రాజ్యానికి రాజు. నేను సేవకుడిగా నియమించబడిన గృహయజమాని ముందు ప్రపంచపు గొప్ప గొప్ప రాజ్యాధిపతులను కూడ నేను అల్పులుగా, నిమిత్ర మాత్రులుగానే భావిస్తున్నాను.

మలిక్ గారు మరల ఇలా వ్రాసారు:

నేను అనేక సార్లు హజ్రత్ ఖలీఫతుల్ మసీహుల్ అవ్వల్‌రజి గారి నుండి విన్నవిషయం ఇది. వారు రజి ఇలా తెలిపేవారు: నేను జమ్మూ రాజ్యపు రాజుగారి ఆస్థాన పదవి నుండి ఒక్కసారిగా తొలిగించబడినప్పుడు నాపై లక్ష 95వేల అప్పు ఉండెను. బహుశా ఈ విషయం 1892-93 మధ్య కాలానికి చెందినది. ఆ రోజులలో నాపట్ల అమితమైన అభిమానం కల్గిన ఒక హైందవుడు ప్రతిరోజు నా వద్దకు వచ్చేవాడు. నేను నా ఆధాయంలోని అధిక భాగాన్ని దానధర్మాల కోసం ఖర్చు చేస్తూ ఉండేవాడిని. అందువలన నా వద్ద ఎలాంటి నగదు లేకుండెను. అతడు నాపై గల అభిమానంతో 'హకీం గారు! మీరు కూడ కొంత నగదును మీ వద్ద దాచుకోండి. ఈ రాజులపై ఏ మాత్రం నమ్మకం పెంచుకోకండి. చిన్న చిన్న విషయాలకే వెంటనే పదవినుండి తొలిగిస్తారు' అని అనేవాడు. అందుకు నేను అతనికి ' ఏ దేవుని పేరుతో నేను ఈ నగదును ఖర్చు చేస్తున్నానో, అతడే సమయం వచ్చినప్పుడు నన్ను ఆదుకుంటాడు ' అని సమాధానం ఇచ్చేవాడిని.

నన్ను పదవి నుండి తొలిగిస్తున్నట్లుగా లేఖ నాకు పంపిన సమయంలో కూడ ఆ హైందువుడు నా వద్దనే కూర్చొని ఉన్నాడు. నన్ను పదవి నుండి తొలిగించిన విషయం అతనికి తెలియగానే అతడు నాతో ' ఈ రాజులపై నమ్మకం పెంచుకో కూడదని నేను ముందే చెప్పాను కదా!. ఇప్పుడు మీరు లక్ష 95వేల రూపాయల అప్పును చెల్లించవలసిన వ్యక్తి ఏమని సమాధానం ఇవ్వగలరు?. మీరు నా మాటను ఏ మాత్రం పట్టించుకునేవారు కాదు. ఇప్పుడు మీకు తెలుస్తుంది. నా మాటకు విలువ కూడ అర్థమవుతుంది ' అని అన్నాడు. అందుకు నేను అతనితో గతంలో నేను ఏ విధముగానైతే నీ మాటను దాటవేశానో, అదే విధముగా ఇప్పుడు కూడ దాట వేస్తున్నాను అని అన్నాను.

ఈ మాటల పరంపర కొనసాగుతూనే ఉండగా, ఒక మహారాణి తన వద్ద ఆ నగదే ఉన్నది, క్షమించండి! అని తెల్పుతూ కొన్ని వేల రూపాయాలను పంపించింది.

ఆ వెంటనే నేను లక్ష 95వేల రూపాయల అప్పు చెల్లించవలసిన వ్యక్తి యొక్క సేవకుడు నా వద్దకు వచ్చాడు. ఆపై ఇలా అన్నాడు. మా యజమాని ' మౌల్వీ సాహెబ్ గారు ఈ రాజ్యాని వదిలి వెళ్ళిపోతున్నారు. వారికి నగదు అవసరం ఉంటుంది. కావున వారు ఎక్కడికైతే వెళ్ళాలనుకుంటున్నారో, అక్కడికి వారిని మరియు వారి సామాగ్రిని చేర్చే ఏర్పాట్లు చేసిరమ్ము అని నన్ను పంపాడు ' అని తెలిపాడు.

అందుకు ఆ హైందువుడు ఒక్కసారిగా బిత్తరపోయి చూస్తూ, ' ఆ మూర్ఖుడిని చూడు!. తన అప్పును వసూలు చేసుకోకుండా, ఇంకా ఏమైన అవసరం ఉండవచ్చును వెళ్ళి చూసిరా! అని తన సేవకుడిని పంపించాడు.' ఆపై మరల ఇలా అన్నాడు. 'నిజానికి దేవుడు కూడ కొన్నిసార్లు మానవుడిన్ని అపురూపంగం చూస్తుంటాడు. మేము రోజు మొత్తం కష్టపడితే గాని చివరికి కొన్ని రూపాయలను చూస్తుంటాము. కాని మౌల్వీసాహెబ్ మాత్రం తన అవసరాలను గూర్చి ఏమి అడగకుండానే దేవుడు రూపాయలను సమకూర్చుతున్నాడు ' అని అన్నాడు.

హజ్రత్ ఖలీఫతుల్ మసీహ్ అవ్వల్ రజి ఇలా తెలిపారు. ఇక్కడ (అనగా ఖాదియాన్) కూర్చున్నచోటనే అల్లాహ్ తాలా నా అప్పు మొత్తాన్ని తీర్చినాడు. ఈ విషయాన్ని నేను అనేక సార్లు స్వయముగా మౌల్వీసాహెబ్ నుండి విన్నాను. కాని నాకు అర్థం కాని విషయం ఏమిటనగా, ఇంత పెద్ద మొత్తంను నేటి కాలము దృష్ట్యా చూసినచో సుమారు 20 లక్షలకు పైబడిన మొత్తం హుజూర్ కూర్చున్న చోటుకే ఎలా చేరుకున్నది?.

ఈ విషయాన్ని గూర్చి క్రీ॥ శే॥ గౌ॥ మలిక్ గులాం ముహమ్మద్ సాహెబ్ రజి ఖసూరీ గారు ఒకసారి నాకు వివరముగా తెలియజేశారు. అదేమనగా, కశ్మీర్ రాజ్యంలో ప్రతి సంవత్సరం కర్రను వేలం వేసేవారు. ఆ సంవత్సరం కర్రల కోసం కశ్మీర్ మహారాజుల వారు వేలం కోసం టెండర్‌లను పిలిచారు. అయితే ఏ వ్యక్తికైతే టెండర్ మంజూర్ చేయడం జరిగిందో రాజు గారు అతనికి కర్రను విక్రయించగా వచ్చిన లాభంలో సగ భాగాన్ని హకీం నూరొద్దీన్ సాహెబ్ గారికి ఇవ్వాలనే నిబంధనతో మంజూర్‌చేశారు. దైవానుగ్రహంతో ఆ వ్యక్తికి ఆ సంవత్సరం 3 లక్షల 90వేల రూపాయల లాభం చేకూరింది. నిబంధన మేరకు అందులో నుండి నాకు లక్ష 95వేల రూపాయలను చెల్లించడం జరిగింది. తద్వారా నా అప్పు తీరిపోయింది.

క్రీ॥శే॥ మలిక్ (గులాం ముహమ్మద్) గారు మరల నాకు ఇలా తెలిపారు. తదుపరి సంవత్సరం కూడ మహారాజ వారు వచ్చిన లాభంలో సగభాగం మౌల్వీ సాహెబ్‌కు ఇవ్వాలనే నిబంధనతో మరల కర్రల టెండర్ మంజూర్ చేసినాడు.

క్రీ॥శే॥ మలిక్ గారు మరల ఇలా తెలిపారు. హజ్రత్ ఖలీఫా అవ్వల్ గారు ఆ వ్యక్తి లేదా ఆ సంవత్సరం ఎంత లాభం వచ్చింది అనే విషయాన్ని నాకు తెలపలేదు. కాని లాభంయొక్క సగభాగాన్ని హజ్రత్ ఖలీఫా అవ్వల్ గారి వద్దకు పంపినప్పుడు " గత సంవత్సరం నా అల్లాహ్ నా అప్పును తీర్చు మార్గంను చూపినాడని నేను ఆ నగదును తీసుకున్నాను. ఇప్పుడు నా అప్పు తీరిపోయింది కావున, ఇకమీద ఇతరుల నుండి నగదు సేకరించడం నాకు తగదు" అని సమాధానం ఇస్తూ ఆ నగదును తిరిగి పంపించారు. (1)

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం హజ్రత్ ఖలీఫా అవ్వల్ రజి గూర్చి ఇలా తెలిపారు:

"నేను నా ఆధ్యాత్మిక సోదరుడిని గూర్చి తెలియజేయాలని మనస్ఫూర్తిగా ఉప్పొంగిపోతున్నాను. వారి పేరు, వారి స్వచ్ఛతతో కూడిన తేజస్సు వలే నూరొద్దీన్ అని గలదు. వారు తమ ధర్మబద్ధమైన ధనంతో ఇస్లాం వ్యాప్తి కొరకు చేస్తున్న కొన్ని ధార్మిక సేవలను చూసినచో నాకు ఈర్ష్య కలుగుచున్నది. బహుశా అట్టి ధార్మిక సేవలు నా ద్వార కొనసాగినచో ఎంత బాగుండేదో!.......... వారు నా కోసం నగదునే కాదు, నిజానికి, ప్రాణాన్ని, గౌరవాన్ని కూడ త్యాగం చేయడానికి లెక్క చేయరు. " (ఫతహ్ ఇస్లాం)

(1) తారీకే అహ్మదియ్యత్, సంపుటి 4, పేజి 136లో అప్పును గూర్చిన వివరాలు పొందుపర్చబడ్డాయి. అంతేగాకా తదుపరి సంవత్సరం కూడ లాభం ఇంకా ఎక్కువగా వచ్చినట్లు గలదు. ఈ మొత్తాన్ని కశ్మీర్ నుండి 1892లో పంపించడం జరిగింది.

**నూరుల్ ఇస్లాం శాఖ:**

**అహ్మదియ్యా ముస్లిం జమాఅత్‌ను గూర్చి సరైన వివరాలు తెలుసుకోవడం కోసం మీరు ఈ క్రింది టోల్ ఫ్రీ నెంబర్‌ను సంప్రదించగలరు.**

**టోల్ ఫ్రీ నెంబర్: 1800 103 2131**

**సంప్రదించు సమయం: ప్రతిరోజు ఉదయం 08:30 నుండి రాత్రి 10:00 వరకు. (ప్రతి శుక్రవారం సెలువు).**

# అహ్మదియ్య ఖిలాఫత్ మరియు దైవారాధనల స్థాపన కృషి:

## ఎచ్ శంషొద్దీన్ సాహెబ్, సంపాదకులు మలయాళం బదర్, ఖాదియాన్.

బిస్మిల్లా హిర్రహ్మా నిర్రహీం:

తనను ఆరాధింపజేసుకొను ఉద్దేశంతోనే అల్లాహ్ తాలా మానవుని సృష్టించాడు. ఈ విషయాన్నే ఇలా తెలిపాడు. వమా ఖలఖ్తుల్ జిన్న వల్ ఇన్సా ఇల్లా లియఅబుదూన్. (అజ్జారియాత్ :57) అనగా నేను మానవులను, జిన్నాతులను నా ఆరాధన కొరకే సృష్టించాను.

ఈ సృష్టి ఉద్దేశం మరియు విద్యా, విజ్ఞానం మరియు మానవున్ని ఎల్లప్పుడు తన వైపు ఆకర్షింపజేసుకోవడం కోసం అల్లాహ్ తాలా ప్రతి జాతిలో ప్రవక్తలను, అవతార పురుషులను అవతరింపజేశాడు. ఈ విషయాన్నే ఇలా తెలిపాడు. వలఖద్ బఅస్నా ఫీ కుల్లి ఉమ్మతిన్ రసూలన్ అనిబుదుల్లాహ్ వజ్తనిబుత్తాఘూత. (అన్నహల్: 37) అనగా నిశ్చయముగా మేము ప్రతి జాతిలో ఒక ప్రవక్తను అవతరింపజేశాము. ఫలితముగా వారు అల్లాహ్‌ను ఆరాధించండి, దుష్కార్యములను వీడండి అనే సందేశాన్ని ఇచ్చేవారు.

ప్రవక్త మరణం తరువాత వారి లక్ష్యయ స్ఫూర్తి వారి ఖలీఫాల ఆధ్వర్యంలో కొనసాగుతుంది. దైవ ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా తెలిపారు:

**మా మిన్ నబువ్వతిన్ ఖత్తు ఇల్లా తబిఅత్‌హా ఖిలాఫతున్**

(కంజుల్ ఆమాల్, సంపుటి 6, పేజి 109)

అనగా ఖిలాఫత్ పరంపర ఏర్పడని ఏ ప్రవక్తుత్వం కొనసాగలేదు.

ఇస్తిఖ్లాఫ్ సూక్తిలో అల్లాహ్ ఖలీఫాల (ప్రవక్తల)ను గూర్చి ఒక స్పష్టమైన సంకేతాన్ని పేర్కొనడం జరిగింది. అదేమనగా యఅబుదూనని లాయుష్‌రికూన బి షైఅ అనగా వారు నన్ను ఆరాధిస్తారు, నాకు మరెవరిని సాటిని కల్పించరు. ఈ సూక్తి వెంటనే అల్లాహ్ తాలా ఖిలాఫత్ యొక్క వాస్తవ ఉద్దేశంను, లక్ష్యంల వైపు శ్రద్ధను చూపుతూ ఇలా పేర్కొన్నాడు. వ అఖీముస్సలాత వ ఆతుజ్జకాత వ అతీఉ ర్రసూల లఅల్లకుం తుర్‌హమూన్. (అన్నూర్ :57) అనగా నమాజ్‌ను స్థాపించండి, జకాత్‌ను చెల్లించండి. ప్రవక్తల పట్ల విధేయతను చూపండి ఫలితముగా మీరు కరుణించబడుతారు.

అహదీస్‌ల ద్వారా తెలియునదేమనగా, ఆ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ముస్లిం సమాజంలో రెండుసార్లు ప్రవక్తుత్వ విధానంలో నడుచునట్టి ఖిలాఫత్‌ను గూర్చిన శుభవార్తను అందించడం జరిగింది. ఒకటి తమరి మరణం వెంటనే, మరొకటి చివరి కాలంలో. కావున మొదటి భవిష్యవాణి ప్రకారం ఖిలాఫతే రాషిద ఏర్పడింది. రెండవ భవిష్యవాణి ప్రకారం నేడు అహ్మదియ్య జమాఅత్‌లో ఖిలాఫత్ పరంపర కొనసాగుతున్నది. ఖిలాఫతే రాషిద యొక్క ప్రత్యేకత ఏమిటనగా దైవారాధన, ప్రత్యేకించి నమాజ్‌ను స్థాపించడం. ఖిలాఫతే రాషిద స్వయముగా నమాజ్‌లలో, దుఆలలో లీనమై పోయేవారు. కావున ముస్లిం సమాజం కూడ ఆ స్ఫూర్తిని నింపారు. అందుకే ఇస్లామీయ మొదటి శకపు చరిత్ర దైవారాధనకు చెందిన విశ్వాసపు ఘట్టాలతో నిండియున్నది. రండి వాటిలోని కొన్నింటిని పరిశీలించుదాం!.

అల్లాహ్ తాలా హజ్రత్ అబూబకర్ రజికు ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం గారి శుభప్రదమైన జీవిత కాలపు చివరి రోజులలో నమాజ్ చదివించే భాగ్యాన్ని ప్రసాదించి, ఒక విధముగా ఖిలాఫత్ యొక్క అత్యున్నత స్థాయిని గూర్చి ప్రకటన చేశాడు.

హజ్రత్ ఉమర్ రజి సామూహిక నమాజ్‌ను స్థాపించుటలో ఎంతటి శ్రద్ధను చూపించేవారనగా, అన్నహు కాన యువక్కిలు రిజాలన్ బి ఇఖామతి స్సుఫూఫి ఫలా యుఖబ్బిరు హత్తాయుఖబ్బర అన్నస్సుఫూఫ ఖదిస్తవత్ అనగా: హజ్రత్ ఉమర్ రజి వరుస క్రమంలను సరి చేయుటకై కొంత మందిని నియమించేవారు. వరుస క్రమాలు సరిచేయబడ్డాయి అని చెప్పేంత వరకు ముఅజ్జిన్ అఖామత్ ఇచ్చేవాడు కాదు. (సునన్ తిర్మిజి, కితాబుస్సలాత్, హదీస్ 227)

హజ్రత్ ఉస్మాన్ రజి తమ వ్యతిరేకులకు హెచ్చరించుటకు ఉపయోగించిన పదాలు ఇస్లామీయ చరిత్రలో ఖిలాఫత్ మరియు దైవారాధనల మధ్య తెగిపోని ఒక అనుబంధానికి ప్రతీక. వారు రజి ఇలా తెలిపారు: ఒకవేళ మీరు నన్ను హతమార్చినచో దేవుని ప్రమాణం! నా తరువాత మీరు ఎన్నడు కూడ పరస్పరం ప్రేమతో ఉండలేరు. ఎన్నడు కూడ మీరు కలిసి సామూహికముగా నమాజ్ చదవలేరు. ఎన్నడు కూడ ఏకమై మీరు శత్రువులను ఎదుర్కొనలేరు.

**(తారీఖు ర్రుసుల్ వల్ ములూక్, (మోఅరిఫ్ బ తారీకే తిబ్రి) ముసన్నిఫ్ ఇమాం అబూ జాఫర్ ముహమ్మద్ బిన్ జరీర్ తిబ్రి హిజ్రి 310)**

హజ్రత్ అలీ రజి ను గూర్చి కూడ పొందుపర్చడం జరిగింది. హజ్రత్ అబూ హురైరహ్ రజి ఇలా తెలిపారు. నమాజ్ అలీ రజి చాలా బాగా చేస్తారు. రొట్టెలు ముఆవియా వద్ద రజి మంచిగా లభిస్తాయి.

(ఖిలాఫతే రాషిద, పేజి 194)

మొత్తానికి ఇస్లామీయ ప్రారంభ శకంలో ఖులాఫాయే రాషిదాలు దైవారాధనలను స్థాపించడం, ఆ స్ఫూర్తిని ముస్లిం సమాజంలో నింపడం కోసం చేసిన అశేష ప్రయత్నాలు ఇస్లామీయ చరిత్రలోనే మహా అద్భుత ఘట్టం.

ఒకసారి శత్రువు సైన్యానికి చెందిన ఒక గుడాచారి ముస్లిం సైన్య స్థితిగతులను గూర్చి తెలుసుకోవడానికి వచ్చాడు. ముసల్మానుల ఆరాధనల పరంను చూసి అతడు అత్యంత ప్రభావితుడైనాడు. అతడు నిస్సంకోచంగా ఇలా అన్నాడు. వారు (ముస్లింలు) చాలా విచిత్రమైన ప్రాణులు. పగలు యుద్ధం చేస్తుంటారు, రాత్రివేళలలో మేల్కొనుచూ తమ దైవాన్ని ఆరాధిస్తున్నారు. అతన్ని స్మరించుకుంటున్నారు.

**( అల్ బదాయతు వన్నిహాయతు, యర్మూక్ యుద్ధం, తఫ్సీరే కబీర్, సంపుటి 9, పేజి 191, ఎడిషన్ 2023 యు.కే)**

ఖిలఫాతే రాషిద లేకపోవడం వలన ముస్లిం సమాజంనకు తీరని లోటు ఏర్పడింది.

ఇలాంటి పరిస్థితుల నుండి ఇస్లాంను కాపాడడం కోసం అల్లాహ్ తాలా నిర్ణయిత సమయానికి హజ్రత్ మిర్జా గులాం అహ్మద్ (అ) గారిని ప్రవక్త ప్రతిచాయగా , మసీహ్ మౌవూద్, మహ్ది మౌవూద్‌గా అవతరింపజేశాడు. వారిని గూర్చి దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఒకే హదీస్‌లో నాలుగు సార్లు అల్లాహ్ ప్రవక్త అనే బిరుదుతో పలకడం జరిగింది.

ఈ క్రమంలోనే హుజూర్ (అ) తమ స్థాయిని, స్థానమును గూర్చి వివరిస్తూ ఒక చోట ఇలా తెలిపారు: అల్లాహ్ తాలా వైపు నుండి నేను రెండు పేర్లను పొందాను. ఒకటి నేను ఈ సమాజీకుని (ఉమ్మతి)గా పిలువబడుతున్నాను. ఇది నా పేరులోని గులాం అహ్మద్ ద్వారా బహిర్గతం అవుతుంది. రెండవది ప్రవక్త ప్రతిచాయగా పిలువబడుతుంది. ఇది అల్లాహ్ తాలా గత రచనలలో అనగా బరాహీనే అహ్మదియ్యలో నా పేరు అహ్మద్‌అని పేర్కొన్నాడు. ఈ పేరుతోనే నన్ను పదే పదే పిలిచాడు. ఈ పిలుపు నేను ప్రవక్త ప్రతిచాయనని సూచిస్తుంది. కావున నేను ఈ సమాజానికి చెందినవాడినే, మరియు ప్రవక్త ప్రతి చాయను కూడ.

**(రూహాని ఖజాయిన్ సంపుటి 21, పేజి 360)**

మరల హజ్రత్ అఖ్దస్ (అ) గారు తమ ఆగమన లక్ష్యమును గూర్చి ఈ విధముగా తెలిపారు: అల్లాహ్ తాలా నన్ను ఏ కార్యసిద్ధి కొరకు అవతరింపజేశాడో ఆ కార్యసిద్ధి ఏమిటనగా, అల్లాహ్ మరియు అతని దాసుల మధ్య ఏర్పడినటువంటి దూరాన్ని తొలగించి, అభిమానం మరియు స్వచ్ఛతలను మరల స్థాపించడం.

**(రూహాని ఖజాయిన్ సంపుటి 20, పేజి 180)**

మొత్తానికి తమ కార్యసిద్ధి విజయవంతమైన తరువాత మే 26, 1908న హుజూర్ (అ) ఈ ప్రపంచాన్ని వీడి పరలోకానికి వెళ్ళారు. మరుసటి రోజుయే అల్లాహ్ తాలా తన వాగ్దానం మేరకు ఇక్కడ మరల ప్రవక్తుత్వ మార్గంలో కొనసాగునట్టి ఖిలాఫత్ పరంపరకు శ్రీకారం చుట్టాడు.

అహ్మదియ్య ఖిలాఫత్ యొక్క శతాబ్ది చరిత్ర కూడ అహ్మదీయ్య ఖలీఫా ప్రత్యేకత దైవారాధనను నెలకొల్పడమేనని ఎంతో గర్వముగా, స్పష్టముగా తెలియజేస్తుంది.

ప్రథమ ఖలీఫా మరియు దైవారాధన:

అల్లాహ్ తాలా హజ్రత్ హకీం మౌలాన నూరొద్దీన్ సాహెబ్ రజి గారికి మసీహ్ గారి ప్రథమ ఖలీఫా భాగ్యాన్ని అనుగ్రహించాడు. వారి దైవభీతి, నిష్టాపరతకు ఒక ప్రపంచమే సాక్ష్యము. ఆ కాలపు విశ్వాసులందరిలో భక్తిపరముగా వారికి ప్రత్యేక స్థానం, స్థాయి ఉండేది. చివరికి హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారు కూడ వారి ఇమామత్‌లో నమాజ్ చదువుటకు ఇష్టపడేవారు. అనేక విషయాలలో, ప్రత్యేకించి ధర్మశాస్త్రపరమైన అంశాలలో వారి నుండే సలహాలు తీసుకునేవారు. నమాజ్ కొరకు మరియు అల్లాహ్ తాలాతో విన్నతులు, అభ్యర్థనలు విన్నవించుకోవడం కోసం వారి ఇంట్లో కూడ ఒక ప్రత్యేక బైతు దుఆ ఉండేది. వారు అహ్మదీయులకు ఎల్లప్పుడు నమాజ్ వైపు శ్రద్ధను కల్పిస్తూ ఉండేవారు.

వారు బైఅత్ అనే పదాలలో అనగా బైఅత్ చేయువారిని గూర్చి ఈ క్రింది పదాలను జోడించారు. " క్రమం తప్పకుండా నమాజ్ చదువుతాను, జకాత్ మరియు హజ్ తమ స్తోమతకు అనుగుణముగా చెల్లించుటకు ప్రయత్నించెదను. "

(హయాతే నూర్, పేజి 337)

**నూర్ మస్జిద్ ప్రకటన:-**

ప్రథమ ఖలీఫా కాలంలో చేసిన మూడు ఆర్థిక ప్రోత్సహకాలు మదర్స

అహ్మదియ్యకు చెందినవే. మదర్సకు స్వంత భవనముతో పాటు, వసతి గృహ సముదాయం, మస్జిద్ యొక్క ఆవశ్యకత చాలా అధికముగా ఉండెను.

(తారీఖే అహ్మదియ్యత్ సంపుటి 3, పేజి 312)

**జుమా రోజు సెలవు:-**

జుమా రోజున సెలవు ఇవ్వడంను గూర్చి హజ్రత్ ఖలీఫతుల్ మసీహ్ అవ్వల్ రజి గారు 12 డిసంబర్ 1911లో డిల్లిలో భారతదేశపు రాజుగా, జార్జ్ 5ను నియమిస్తున్నప్పుడు ఒక మెమోరండంను ఇచ్చారు. దానిని భారతదేశ వైశ్రాయి ద్వారా బ్రిటన్ రాజు వరకు పంపడం జరిగింది. అందులో ముసల్మానులు శు క్రవారం రోజున జుమా నమాజ్ చదవడం కోసం ప్రతి శుక్రవారం రెండు గంటల పాటు సెలవు ఇవ్వగలరని విన్నవించుకోవడం జరిగింది.

(తారీఖే అహ్మదియ్యత్ సంపుటి 3, పేజి 379-381)

**రెండవ ఖలీఫా మరియు దైవారాధన స్థాపన: -**

హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజి గారి 52 సంవత్సరాల శుభప్రదమైన ఖిలాఫత్ కాలం దైవారాధన స్థాపనకై ఒక గీటురాయి ప్రాధాన్యతను కల్గియుంటుంది. వారు (రజి) దైవారాధన, అనగా నమాజ్, ఉపవాసం, జకాత్ మరియు హజ్‌లను గూర్చి ఎంతో సాధారణ పరిభాషలో వాటి వాస్తవికతను విడమర్చి చెప్పారు. అంతేగాకుండా వాటి పర్యవేక్షణ కోసం ప్రభావంతమైన అడుగు వేశారు.

ఆరాధనల ప్రకటన:-

నమాజ్ విశ్వాసుల శిఖర స్థానం. అందుకే హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజి గారి మార్గదర్శకాలు, సూచనలన్నియు అల్లాహ్‌తో అనుబంధం, నమాజ్‌ల చుట్టూయే పరిభ్రమిస్తుంటాయి. హజ్రత్ ముస్లేహ్‌మౌవూద్ రజి11 ఆగష్టు 1955లో అహ్మదియ్య నవయువకులను ఉద్దేశిస్తూ ఇలా సంబోధించారు. " వారు దైవభీతి, దైవారాధనల వైపు ప్రత్యేక శ్రద్ధను కనబర్చవలెను. ఆకాశ ద్వారములు తమపై తెరుచుకునేంతగా మరియు వారిపై దైవవాణుల అవతరణ పరంపర ప్రారంభమయ్యేలా ఆరాధనలు చేయవలెను.

**(అల్ ఫజల్ నవంబర్ 17, 1955)**

దైవనామస్మరణ పట్ల ఆసక్తి:-

హుజూర్ (రజి) 12 మే 1944వ తేదిన అహ్మదీయులు నమాజ్‌లను భక్తి శ్రద్ధలతో, సామూహికముగా చదువుటకు కృషి చేయాలని, చివరికి ప్రతి రోజు 12 సార్లు తస్బీ,తహ్‌మీద్, దరూద్ షరీఫ్‌లను పఠించుటను అలవాటు చేసుకోవాలని ప్రత్యేక కార్యచరణను ప్రకటించారు.

పిల్లలు హంతకులు, రక్తపాతకులు:-

హుజూర్ (రజి) ఇలా తెలిపారు: పెద్దవారు ఒకవేళ సామూహిక నమాజ్ చేయనిచో వారు కపటలని అర్థం. కాని ఎవరైతే తమ పిల్లలకు సామూహిక నమాజ్ అలవాటు చేయరో, వారు తమ పిల్లల హంతకులు, రక్తపాతకులు అనబడుతారు. ఒకవేళ తల్లిదండ్రులు తమ పిల్లలకు సామూహిక నమాజ్‌లను చదవడం అలవాటు చేసినచో, వారి సంస్కరణ అసాధ్యము, వారిని సరిచేయలేము అనే పరిస్థితులు ఎన్నడు ఎదురుకావు." **(అల్ అజ్‌హార్ లిజవాతిల్ ఖుమార్, కూర్పు, హజ్రత్ సయ్యద మరియం సిద్ధీఖా పేజి 168)**

హజ్రత్ ముస్లేహ్‌మౌవూద్ రజి నమాజ్ యొక్క విభిన్న కోణాలను గూర్చి వివరిస్తూ జమాఅత్ సభ్యులకు సమయానికి సామూహికముగా నమాజ్ చదవండి అని ప్రోత్సహించడమే కాకుండా, అందుకు తగిన ఆచరణాత్మక నడవడికను తమ ఇంటి నుండి ప్రారంభించి చూపారు. ఈ క్రమంలోనే హజ్రత్ ఖలీఫతుల్ మసీహ్‌రాబేహ్ రహ్మ గారు ఇలా తెలిపారు:

ఒకసందర్భము నాకు బాగా గుర్తున్నది. మేము 5 నుండి 6 గురు పిల్లలం, ఆటలో పడి అసర్ నమాజ్ సామూహికముగా చదవలేక పోయాం. హుజూర్ (రజి) నమాజ్ చదివించి వెళ్ళుతున్న క్రమంలో మేము ఆటలు ఆడడాన్ని చూశారు. అందరిని ఏకం చేసి, హజ్రత్ అమ్మిజాన్ గారి ప్రాంగణంలోకి తీసుకవెళ్ళారు. శారీరక పరంగా శిక్షించుటకు అక్కడ వరుస క్రమంలో నిలబెట్టారు. ఒకవిధముగా చెప్పదలచినచో సామూహిక నమాజ్‌లో పాల్గొనలేదని సామూహికముగా శిక్షించుటకు నిర్ణయించుకున్నారు. బాల్యం నుండే హుజూర్ గారికి ఇలాంటి శ్రద్ధ ఉండేది. బాల్యంలో నుండే హుజూర్ గారు రాత్రివేళ మస్జిద్‌కు చేరుకొని అల్లాహ్ ముందు విన్నవించుకోవడం, ఇస్లాం విజయం కోసం దుఆలు చేస్తూ, కన్నీళ్ళతో సజ్దా ప్రాంతాన్ని తడపడం, వంటి సంఘటనలను గూర్చిన విశ్వాసభరితమైన కథనాలు చాలా ఉన్నాయి. **(మాసపత్రిక ఖాలిద్, నవంబర్ 1975)**

మస్జిద్ నిర్మాణాలను గూర్చిన ప్రకటన:

హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజికు నమాజ్‌ను స్థాపింపజేయడంతో పాటు, మస్జిద్ నిర్మాణాల వైపు ప్రత్యేక శ్రద్ధ చూపించేవారు. చివరికి వారు రజి సదర్ అంజుమన్ అహ్మదియ్య బడ్జేట్‌లో 1/3 వంతు మస్జిద్‌ల నిర్మాణం కోసం కేటాయించాలనే ఆకాంక్షను వ్యక్తపరిచారు. హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజి 1952 నాటి మజ్లిస్ శూర లో విదేశాలలో మస్జిద్‌ల నిర్మాణంను గూర్చిన పథకమును ప్రారంభిస్తూ ఇలాతెలిపారు. " యూరోపియన్ దేశాలలో మస్జిద్ ప్రచారంలో ఒక ముఖ్యమైన భాగం" **(మజ్లిస్ శూర, 1952. పేజి 20)**

మరల ఇలా తెలిపారు: 6 దేశాలు, (అమెరికా, హాలెండ్, జర్మనీ, ఇటలీ, స్పేయిన్, ఫ్రాన్స్) ఉన్నాయి. వీటిలో ఒకవేళ మన జమాఅత్ మస్జిద్‌లు నిర్మించినచో ప్రచారం కోసం అతి పెద్ద మార్గాలు తెరుచుకుంటాయి. ఒకవేళ ఈ మస్జిద్‌ల కోసం, 7 లక్షల రూపాయలను ఖర్చు చేయవలసి వచ్చినా కూడ, మనం మన బడ్జెట్‌లో ప్రతి సంవత్సరం లక్ష రూపాయలను మస్జిద్ నిర్మాణాల కోసం కేటాయించినచో 7 సంవత్సరాల కాలంలో, ఒకవేళ 50 వేల రూపాయలను కేటాయించినచో 14 సంవత్సరాల కాలంలో పూర్తి చేయగలము. మొత్తానికి ఏమైన చేయాలి. తద్వార మనం మన ప్రచార కార్యక్రమాలను విశృతం చేసుకోవచ్చును. ప్రజలను ఏకం చేయుటకు అవకాశం కూడ ఏర్పడుతుంది.

(1952న మజ్లిస్ శూర, పేజి 21)

మస్జిద్ నిర్మాణాల శాశ్విత చందా వ్యవస్థ:-

ఈ క్రమంలోనే హుజూర్ రజి గారు మస్జిద్ నిర్మాణాల కోసం చందాలను సమీకరించడం కోసం ఒక శాశ్వితమైన, పటిష్టమైన వ్యవస్థను ప్రారంభించారు:

(1) ఉద్యోగస్తులు వారి సంవత్సరం పదోన్నతికి చెందిన మొదటి నెల జీతంను

(2) పెద్ద వ్యాపారస్థులు తమ మాసపు ఆధాయంలో 5వ భాగం.

(3) చిన్న వ్యాపారస్థులు తమ మాసపు ఆధాయంలోని 10వ భాగం.

(4) వ్యాపారస్థులు మాసపు మొదటి లాభంను ఈ చందాలో చెల్లించవలెను.

(5) భూస్వాములు ప్రతి పంట కాలంలో ఒక ఎకరానికి చెందిన ఆధాయానికి సమానంను మస్జిద్ నిర్మాణ చందాలో చెల్లించవలెను.

(అల్ ఫజల్, 17 ఏప్రిల్ 1952)

రెండవ ఖలీఫా కాలంలో యూరప్ భూభాగంలో నిర్మించిన 5 మస్జిద్‌లు.

(1) మస్జిద్ ఫజల్ లండన్ 1924.

(2) మస్జిద్ ముబారక్ హేగ్, హాలెండ్ 1955.

(3) మస్జిద్ ఫజలే ఉమర్ హెంబర్గ్ జర్మనీ 1957.

(4) మస్జిద్ నూర్ ఫ్రాంక్‌ఫర్ట్ జర్మనీ 1959.

(5) మస్జిద్ మహ్‌మూద్ జూయూరిక్ స్విజర్లాండ్ 1963.

మొత్తానికి హుజూర్ రజి గారి ఖిలాఫత్ కాలంలో సుమారుగా 311 మస్జిద్‌లు నిర్మించబడ్డాయి. లేదా వాటి వైశాల్యాన్ని పెంచడం జరిగింది. వాటిలో మస్జిద్ ముబారక్ రబ్వా, హాలాండ్, అమెరికాకు చెందిన మస్జిద్.

మన అజాన్‌లపై ఎన్నడు సూర్యుడు అస్తమించకూడదు:-

హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజిఇలా తెలిపారు: యూరప్ మరియు అమెరికాకు చెందిన వేలాది మన మస్జిద్‌లలో అజాన్ ఇస్తున్నప్పుడు ఇక క్రైస్తవం చనిపోయిందని క్రైస్తవులు భావించెదరు. ఆ తరువాత ఆ తేజస్సు నెమ్మది నెమ్మదిగా ప్రపంచ మంత విస్తరించి, తిరుగుతూ, తిరుగుతూ జపాన్ నుండి, ఫిలపైన్ మరియు ఇండోనేషియా నుండి ప్రయాణిస్తూ పాకిస్తాన్‌కు చేరుకుంటుంది. ఆంగ్లేయ రాజ్యంపై సూర్యుడు అస్తమించడు అని గతంలో ప్రజలు మాట్లాడుకునేవారు. కాని ఇప్పుడు ఆ పదం ఆచరణాత్మకముగా చూసినచో అహ్మదియ్యత్‌కు వర్తిస్తుంది. నేడు అహ్మదియ్యత్ పై కూడ సూర్యుడు అస్తమించడం జరుగదు. కాని మన అజాన్‌లపై కూడ సూర్యుడు అస్తమించకూడదని మేము కోరుకుంటున్నాము.

(అల్ ఫజల్ 26 డిసంబర్ 1957)

జకాత్ చెల్లింపు:-

సయ్యిదినా హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజి ఇలా తెలిపారు:

మన హృదయాలను జాగృతి పర్చడానికి, మన బాధ్యతలను మనకు గుర్తు చేయడానికే ఈ పండగలు వస్తుంటాయి. హజ్ ఆరాధనలు మీపై విధిగావించ బడ్డాయని తెల్పడానికే ఈ పండుగ వస్తుంది. ఏ విధముగానైతే నమాజ్ ఒక తప్పని విధియో, ఏ విధముగానైతే ఉపవాసాలు ఒక తప్పని విధియో, ఏ విధముగానైతే జకాత్ ఒక తప్పని విధియో అదే విధముగా హజ్ కూడ ఒక తప్పని విధి.

(జుమా ప్రసంగం 1 సెప్టెంబర్ 1952)

మరల ఇలా తెలిపారు: గుర్తుంచుకోవలసిన విషయమేమనగా, టాక్స్‌గా భావించబడే ఈ జకాత్ ఆధాయంపై కాకుండా, పెట్టుబడి, లాభం అన్నింటిని కలిపి మొత్తంపై జకాత్ తీయడం జరుగుతుంది. అలా రెండున్నర శాతం నిర్దేశించబడింది. నిజానికి ఇది లాభంపై 50 శాతంగా పరిగణించబడుతుంది. (అహ్మదియ్యత్ అనగా నిజమైన ఇస్లాం, అన్వారుల్ ఉలూమ్, సంపుటి 8, పేజి 306) హుజూర్ రజి నగదు మొత్తాన్ని బైతుల్ మాల్‌లో చెల్లించాలని హితోపదేశం కూడ చేశారు.

హజ్ యాత్రచేయుటకు ప్రోత్సాహం:

సయ్యిదినా హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజిహజ్‌యాత్ర చేయుటను గూర్చి ఎంతో ఉత్సాహంను నింపారు. ఈ క్రమంలోనే వారు రజి 1 సెప్టెంబర్ 1952 నాటి జుమా ప్రసంగంలో ఇలా తెలిపారు: తమ సోదరులను చూసినప్పుడు మనలో కూడ హజ్ చేయాలనే ఉత్సాహంను కల్గించుటకై ఈ పండుగ మనలను సూచిస్తుంది. మన కొంత మంది సోదరులకు హజ్ చేయు భాగ్యము లభించదనే వార్త విన్నచో ఒక వైపు చాలా ఆనందం కల్గుతుంది. కాని మరోవైపు మనం ఎందుకు హజ్ చేయడం లేదనే ఆలోచనలు మనకు కలగాలి. అల్లాహ్ తాలా మాకు కూడ హజ్ భాగ్యాన్ని కల్పించాలని మనలో కూడ ఆకాంక్ష కలగాలి. కాని విచారం ఏమిటనగా,

ప్రజలకు హజ్ వైపు ఏ మాత్రం ఆసక్తి లేదు. చాలా తక్కువ మంది హజ్ యాత్ర చేస్తుంటారు. ”

(అల్ ఫజల్ 3 అక్టోబర్ 1952)

హజ్ చాలా ముఖ్యమైన ఒక విధి. నూతన విద్యావంతులు ఇటు పూర్తి నిర్లక్ష్యం వహిస్తున్నారు. వాస్తవానికి ఇస్లాం అభివృద్ధికి చెందిన మార్గాలలో ఇది కూడ ఒక ప్రధానమైన మార్గం. హజ్ చేయుటకు గల సామర్థ్యం అనగా కోట్లాది రూపాయలు ఉండడం కాదు. ఒక సాధారణ వ్యక్తి కూడ ఒకవేళ స్వచ్ఛతతో వ్యవహరించినట్లయితే హజ్‌కు కావలసిన ఏర్పాట్లు సమకూరుతాయి.

మూడవ ఖలీఫా కాలం దైవారాధనల పట్ల శ్రద్ధ:-

హజ్రత్ మిర్జా నాసిర్ అహ్మద్ సాహెబ్ ఖలీఫతుల్ మసీహుస్సాలిస్ రహ్మ గారు ఖలీఫాగా ఎన్నుకోబడిన తరువాత మస్జిద్ నిర్మాణాల కార్యక్రమాన్ని ఇంకా వేగవంతం చేశారు. ఈ క్రమంలోనే స్వీడన్, నార్వే అమెరికా, కెనడా, ఇటలీ, జపాన్, స్పెయిన్ వంటి దేశాలలో మస్జిద్‌లు నిర్మించడం జరిగింది. ఇందులో స్పేయిన్‌లో నిర్మించిన మస్జిద్ బషారత్‌కు చాలా ప్రాముఖ్యత గలదు. 750 సంవత్సరాల తరువాత అహ్మదియ్య జమాఅత్ కు మొదటిసారిగా ఆ దేశంలో మస్జిద్ నిర్మించు భాగ్యం లభించింది. అల్ హందులిల్లాహ్ అలా జాలిక్.

అదే విధముగా బైతుల్లాహ్ నిర్మాణంలోని 23 గొప్ప లక్ష్యాలను గూర్చిన శీర్షికపై హుజూర్ (రహ్మ) గారు ఇచ్చిన జుమా ప్రసంగాల పరంపర దైవారాధనల మరియు మస్జిద్ నిర్మాణాల వైపు ఆసక్తిని పెంచునట్టి ఒక గొప్ప బహుమానం.

సాముహిక నమాజ్‌ల ప్రాధాన్యత మరియు ఉపవాసాల ప్రత్యేకతలపై అనేకానేక జుమాప్రసంగాలు, ఉపన్యాసాలు, రచనలు, ఉపదేశాల ద్వారా జమాఅత్ సభ్యులకు శ్రద్ధ కల్పించారు.

ప్రత్యేకించి అహ్మదియ్య జమాఅత్ శతాబ్ధి ఉత్సావాల సందర్భములో హుజూర్ (రహ్మ) గారు దుఆలు మరియు నవాఫిల్ నమాజ్‌ల కార్యక్రమాన్ని ప్రారంభించారు.

జకాత్ చెల్లింపు:

ఇలా తెలిపారు: ప్రతి సంవత్సరం జకాత్ తప్పకుండా చెల్లించవలెను. వివిధ ప్రార్థనల కొరకు వివిధ సమయాలు నిర్ణయించబడ్డాయి. ఒకవేళ ఏ వ్యక్తి అయినా నేను 10 సంవత్సరాల వరకు జకాత్ చెల్లించను, 10 సంవత్సరాల తరువాత ఒకేసారి నేను జకాత్ మొత్తాన్ని చెల్లిస్తాను అని పలికినచో, అట్టి వ్యక్తి ఆధ్యాత్మిక శక్తి, సామార్థ్యం నిశ్చయముగా స్థిరముగా ఉండదు.

(జుమా ప్రసంగం, 22 ఏప్రిల్ 1966)

**నాలుగవ ఖలీఫా కాలంలో దైవారాధనల స్థాపన, మరియు మస్జిద్‌ల నిర్మాణం:**

హజ్రత్ ఖలీఫతుల్ మసీహుర్రాబేహ్ రహ్మగారు నవంబర్ 8 నుండి డిసంబర్ 20, 1985 వరకు నమాజ్‌ల స్థాపనపై జుమా ప్రసంగాలు ఇచ్చారు. ఈ క్రమంలో ఇలా తెలిపారు. ఉపశాఖల వారు ప్రతి నెల నమాజ్ శీర్షికపై క కార్యనిర్వాహక సమావేశాన్ని ఏర్పాటు చేయగలరు.

1988లో ముబాహిలా చాలెంజ్ తరువాత హుజూర్ గారు 17 జూన్ 1988న దివ్య స్వప్నాన్ని చూసిన క్రమంలో ఆరాధనల స్థాపన వైపు ప్రత్యేక శ్రద్ధను కల్పించారు. రెండు సంవత్సరాల తరువాత అనగా 1990 నుండి ఫాతిహా అధ్యాయంను ఆధారం చేసుకోని జుమా ప్రసంగాల సుదీర్ఘ పరంపరను ప్రారంభించారు. అవి “ ప్రార్థన ఆసక్తి మరియు దుఆల విధానం ” అనే పేరుతో ప్రచురించబడ్డాయి. హుజూర్ రహ్మ గారు బాలబాలికల ఉర్దూ తరగతులలో నమాజ్ తరగతుల ఆసక్తి కరమైన పాఠాలను బోధించారు. పెద్దలు కూడ ఆయా తరగతుల నుండి నేర్చుకోవాలని సూచించారు.

(జుమా ప్రసంగం 17 అక్టోబర్ 1997)

ఒక జుమా ప్రసంగంలో స్వలాతుల్ ఉస్తా (మధ్య నమాజ్)ను గూర్చి విశ్లేషిస్తూ వారు రహ్మ గారు పని మధ్యలో వచ్చే నమాజ్ మరియు ఫజర్ నమాజ్‌ను చదవాలనే విషయాన్ని జమాఅత్ సభ్యులకు ప్రత్యేకముగా శ్రద్ధ కల్పించారు.

జుమాలో పాల్గొను కార్యక్రమం:

జనవరి 1, 1988వ తేదిన హుజూర్ రహ్మగారు యురోపియన్ దేశాలకు చెందిన అహ్మదీయులకు ఒకవేళ ఉద్యోగం నుండి సెలువు తీసుకోవలసి వచ్చినా లేదా ఉద్యోగానికి రాజీనామ చేయవలసి వచ్చినా తప్పకుండా జుమా నమాజ్ చదవాలని ప్రత్యేకమైన ఆసక్తిని పెంపొందించారు. మరొక సందర్భములో హుజూర్ గారు ఇలా తెలిపారు: ఎలాంటి పరిస్థితులు ఎదురైన చివరికి ప్రతి మూడవ జుమానైన తప్పకుండా చదవాలి. కావున రెండు పదుల సంఖ్యలోని జమాఅత్ సభ్యులు వారి వారి ఉద్యోగాలను వీడి ఈ ప్రోత్సాహ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఫలితముగా అల్లాహ్ తాలా వారికి గతంలో కంటే గొప్ప ఆధాయ మార్గాలను కల్పించాడు.

అదే విధముగా ఉపవాసం, జకాత్, హజ్ వంటి ఆరాధనలపై హుజూర్ రహ్మ గారు చేసిన మార్గదర్శకాలు, సూచనలు ప్రపంచ అంతం వరకు అహ్మదియ్య ఖలీఫాలు దైవారాధన ఆసక్తిని పెంచిన ఆధారమును చూపడమే కాకుండా, అక్కడ అహ్మదీయులకు వాటిపై ఆచరించాలని సూచించడం జరుగుతుంది.

మస్జిద్‌ల నిర్మాణం:-

పాకిస్తాన్ మరియు ఇతర దేశాలలో అహ్మదియ్య వ్యతిరేకులు అహ్మదీయుల మస్జిద్‌లను కూల్చివేసే కార్యక్రమాలను ప్రారంభించారు. పాకిస్తాన్‌లోనే నాలుగవ ఖలీఫా కాలంలో సుమారు 20 వరకు మస్జిద్‌లను కూల్చివేశారు. కాని నాలుగవ ఖలీఫా గారి కాలంలోనే అల్లాహ్ తాలా అహ్మదియ్య జమాఅత్‌కు 13065 నూతన మస్జిద్‌లను నిర్మించుకునే భాగ్యాన్ని కల్పించాడు. వీటిలో వేలాది మస్జిద్‌లు నూతన అహ్మదీయులతో పాటు జమాఅత్‌కు లభించాయి. మస్జిద్‌ల పరిమాణాలను పెంచాలనే హుజూర్ గారి ప్రోత్సాహం వలన వందలాది మస్జిద్‌లను పున:నిర్మాణం చేస్తూ పేద్దవిగా నిర్మించారు. అమెరికా, కేనడాలతో పాటు, యూరప్‌కు చెందిన వివిధ దేశాలలో రెండు పదుల సంఖ్యలోని మస్జిద్‌ల పున:నిర్మాణంతో పాటు పరిమాణంను పెంచడం జరిగింది.

100 మస్జిద్‌ల నిర్మాణ స్కీం:

1989వ సంవత్సరంలో హుజూర్ రహ్మగారు జర్మనిలో 100 మస్జిద్‌ల నిర్మాణ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. దివి 22మే 1997లో హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజి గారి శ్రీమతి హజ్రత్ సయ్యదా మెహర్ ఆఫా గారు మృతి చెందారు. 23వ తేదిన హుజూర్ రహ్మ గారు జర్మనీకి చెందిన యువకుల వార్షిక ఇజ్తిమాలో ప్రసంగిస్తూ, జర్మనీకి చెందిన 100 మస్జిద్‌ల నిర్మాణ స్కీంకు హజ్రత్ సయ్యదా మెహర్ ఆఫా గారి తరుపున 3లక్షల జర్మనీ మారిక్‌లను (తరువాత ఆ మెత్తాన్ని 5 లక్షల వరకు పెంచడం జరిగింది) చెల్లిస్తున్నట్లుగా తెలిపారు. అదే విధముగా హుజూర్ రహ్మ గారు కూడ తమ వైపు నుండి 50వేల జర్మనీ మారిక్‌లను (తరువాత ఆ మొత్తాన్ని లక్ష 50వేలకు పెంచడం జరిగింది) చెల్లిస్తున్నట్లుగా తెలిపారు. కావున ఈ స్కీంలో భాగంగా 25 నవంబర్ 1998న మొదటి మస్జిద్‌కు శంకుస్థాపన చేశారు. ఆపై జనవరి 9, 2000 సంవత్సరంలో మస్జిద్‌ను ప్రారంభించారు.

ఆ తరువాత హుజూర్ రహ్మ గారు ఆఫ్రీకన్ దేశాలకు కూడ 100 మస్జిద్‌ల నిర్మాణ స్కీంను ప్రకటించారు. అనేక దేశాలలో అట్టి స్కీంపై పనులు కొనసాగుతూనే ఉన్నాయి. ఈ స్కీంలో భాగంగా కెన్యాలో నాలుగవ ఖలీఫా కాలంలోనే 70 మస్జిద్‌లు, తంజానియాలో 33 మస్జిద్‌లకు పైబడి నిర్మాణాలు చేపట్టడం జరిగింది. అనేక దేశాలలో మొదటిసారిగా మస్జిద్‌ను నిర్మించడం జరిగింది. ఉదా॥ తవాలూ ద్వీపానికి చెందిన మస్జిద్ 1992లో పూర్తిగావించబడింది.

మస్జిద్ బైతుల్ ఫుతూహ్:

హుజూర్ రహ్మ గారు బ్రిటన్‌కు చెందిన నూతన మరియు విశాలమైన మస్జిద్ కోసం 24 ఫిబ్రవరి 1995లో 5మిలియన్ ఫౌండ్ కోసం చందా ప్రకటన చేశారు. 28 మార్చి 1999లో హుజూర్ రహ్మ గారు మస్జిద్ బైతుల్ ఫుతూహ్ ఉన్నటు వంటి ప్రదేశంలో మొదటిసారిగా ఈదుల్ అజ్‌హా నమాజ్ చదివించారు. అదే సంవత్సరం హుజూర్‌రహ్మ గారు 19 అక్టోబర్‌న మస్జిద్ బైతుల్ ఫుతూహ్‌కు శంకుస్థాపన చేశారు. 16 ఫిబ్రవరి 2001లో హుజూర్ రహ్మ గారు మరో 5 మిలియన్ ఫౌండ్స్ కోసం చందా ప్రకటన చేశారు. సయ్యదినా హజ్రత్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహ్ తాలా గారు ఈ మస్జిద్‌ను 3 అక్టోబర్ 2003లో ప్రారంభించారు. ఆ మస్జిద్‌లో ఒకేసారి 10వేల మంది నమాజ్ చదవ వచ్చును. ఈ మస్జిద్ పశ్చిమ యూరప్‌లోనే అత్యంత పెద్ద మస్జిద్.

అహ్మదియ్య మస్జిద్ వాషింగ్టన్ కొరకు ప్రకటన:

హజ్రత్ ఖలీఫతుల్ మసీహుర్రాబేహ్ రహ్మ గారు అమెరికాలోని లాస్ ఏంజిల్‌లో ఇచ్చిన తమ జుమా ప్రసంగం 7జులై 1989వ తేదిన వాషింగ్టన్‌లోని కేంద్రీయ మస్జిద్ నిర్మాణం కొరకు జమాఅత్ సభ్యులు పాలుపంచుకోవాలని కోరినారు. అల్ హందులిల్లాహ్ “ బైతుర్రహ్మాన్ ” పేరుతో మేరిలాండ్‌లో ఒక అందమైన మస్జిద్ నిర్మాణం పూర్తి అయినది. ఈ మస్జిద్ నేడు అమెరికా జమాఅత్ యొక్క కేంద్రీయ మస్జిద్‌గా కొనసాగుతున్నది.

ఉత్తర భూభాగంలో మొట్ట మొదటి మస్జిద్ నిర్మాణం:

హుజూర్ రహ్మ గారు తమ జుమా ప్రసంగం 8 అక్టోబర్ 1993లో ఇలా తెలిపారు: అహ్మదియ్య జమాఅత్ నార్వేను గూర్చి నేను మాట్లాడదలిచాను. వారు ఉత్తర భూభాగంలో ఒక మస్జిద్ నిర్మాణం కోసం హామి ఇచ్చారు. ...... నాతో పాటు వచ్చిన బృంధ సభ్యులు తమ వంతుగా 1000 ఫౌండ్‌ల వాగ్దానం చేశారు. 1000 ఫౌండ్ల వాగ్ధానం తమ వైపు నుండి ముందే చేశారు. జుమా ప్రసంగం ఫలితముగా స్వయముగా ప్రజలు తమ వాగ్దానాలను వ్రాయించారు. లేదా నగదును అందజేశారు. బహిరంగ ప్రకటన తరువాత మస్జిద్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేయబడుతుంది.

(బదర్ వార పత్రిక ఖాదియాన్, 25 నవంబర్ 1993)

కెనడా నగరంలోని మిసిసాగాలో మస్జిద్ నిర్మాణ ప్రకటన:

హుజూర్ రహ్మగారు 30 అక్టోబర్ 1992నాటి తమ జుమా ప్రసంగంలో కెనడా నగరమైన మిసిసాగాలో మస్జిద్ నిర్మాణం కోసం చందాల కోసం ప్రకటన చేశారు. ఈ క్రమంలో హుజూర్ రహ్మ గారు తమ వంతుగా 12000 ఫౌండ్లను చందాగా చెల్లిస్తున్నట్లుగా ప్రకటించారు. (అల్ ఫజల్ 1 నవంబర్ 1992)

మిసిసాగాలో 5 ఎకరాల భూమిలో 28వేల చదరపు అడుగుల నిర్మాణ భవనాన్ని కొన్ని సంవత్సరాల క్రితం కొనుగోలు చేయడమైనది. అచట మిషన్ హౌజ్‌ను ప్రారంభించడం జరిగింది. ఈ విశాల భవన సమూధాయాలలో కెనడా జామియ అహ్మదియ్యను ప్రారంభించడం జరిగింది.

బెల్జియంకు చెందిన మస్జిద్:-

3 మే 1998 నాటి బెల్జియం జల్సా సాలాన ముగింపు ప్రసంగంలో హుజూర్ రహ్మ గారు బెల్జియంలో ఒక వైభవంతమైన మస్జిద్ నిర్మాణంను గూర్చి ప్రకటన చేశారు.

**(అల్ ఫజల్ 28 మే 1998)**

**ఐదవ ఖలీఫా గారి శుభప్రదమైన ఖిలాఫత్ కాలం మరియు దైవారాధనల స్థాపన:-**

అమీరుల్ మోమినీన్ హజ్రత్ మిర్జా మస్రూర్ అహ్మద్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారు దైవారాధనలు మరియు ఖిలాఫత్ మధ్య విడదీయలేని అనుబంధాన్ని గూర్చి తెలియజేస్తూ ఇలా అన్నారు:

" ఎల్లప్పుడు గుర్తుంచుకోవలసిన విషయమేమనగా, ఖిలాఫత్‌తో దైవారాధనకు విడదీయరాని అనుబంధం ఉన్నది. దైవారాధన అంటే ఏమిటి?. నమాజ్. ఎక్కడైతే విశ్వాసుల కొరకు మనశ్శాంతి మరియు ఖిలాఫత్ వాగ్దానం చేయబడిందో అక్కడే తదుపరి సూక్తిలో **అఖీముస్సలాతు** (అన్నూర్:57) అనే ఆదేశించ బడింది. కావున మనశ్శాంతిని పొందడానికి, ఖిలాఫత్ వ్యవస్థ నుండి అనుగ్రహాలను పొందడానికి అన్నిటికంటే మొదటి నిబంధన నమాజ్‌యే. ఎందుకనగా ఆరాధనలు, నమాజ్‌ల ద్వారనే అల్లాహ్ తాలా అనుగ్రహాలను పొందగల్గుతాము. లేనిచో అల్లాహ్ తాలా 'నా అనుగ్రహాలను పొందుతూ, ఒకవేళ మీరు నాకు కృతజ్ఞతగా లేకున్నచో , నా ఆరాధనల పట్ల అశ్రద్ధ చూపినచో మీరు అవిధేయులుగా పరిగణించబడుతారు' అని తెలిపాడు. అప్పుడు కృతజ్ఞత రహితులుగానే ఉంటారు. కృతజ్ఞత రహితులకు, అవిధేయులకు ఖిలాఫత్ వాగ్దానం వర్తించదు. కేవలం విశ్వాసులకే వర్తిస్తుంది. ఈ హెచ్చరిక అనగా ఖిలాఫత్ శుభములు మీ వరకు చేరవు అనేది తమ నమాజ్‌ల వైపు శ్రద్ధ చూపని ప్రతి ఒక్కరికి వర్తిస్తుంది. ఒకవేళ ఖిలాఫత్ అనుగ్రహాలను, శుభములను పొందాలనుకున్నచో యఅబుదూనని అనగా నన్నే ఆరాధించుము (అన్నూర్:57) అనే అల్లాహ్ యొక్క ఆదేశాన్ని తూచ తప్పకుండా ఆచరించుము. కావున మనం మన నమాజ్‌లను కాపాడుకున్నప్పుడే ఖిలాఫత్ రూపంలో కొనసాగుతున్న అల్లాహ్ యొక్క అనుగ్రహం నుండి మనం ప్రయోజనాలను పొందగలము అనే విషయాన్ని చాలా బాగా అర్థంచేసుకోవలెను.

(ఖుత్బాతే మస్రూర్, సంపుటి 5, పేజి 150-151)

**నమాజ్‌ను స్థాపించు మార్గదర్శకం:-**

హుజూర్ ఇలా తెలిపారు: జమాఅత్ ఉపశాఖలు మరియు జమాఅత్ కార్యవర్గ శాఖ తమ కర్తవ్యాన్ని, అది కూడ ప్రత్యేకమైన కర్తవ్యం అనగా దేనినైతే అల్లాహ్ తాలా మానవ సృష్టి లక్ష్యముగా పేర్కొన్నాడో దానిని నెరవేర్చుటకు ఒక ప్రణాళికను, ఒక కార్యాచరణను రూపొందించాలి. తద్వారా సమయం గడిచిన కొద్ది అలసత్వం మరియు బలహీనతలు దరిచేరకుండా, ప్రతి రోజు అభివృద్ధి వైపు పరుగెత్తాలి. మన ఆరాధనల ప్రగతియే మన విజయ సోఫానానికి మూలం. కావున ఇది చాలా ప్రధానమైన అంశం. అన్ని వ్యవస్థల వారు ఈ విషయంలో చాలా జాగ్రతగా చర్యలు తీసుకోవాలి. మహిళ శాఖ వారు కూడ ఈ విషయంలో తమ వంతు పాత్రను పోషించాలి.

గృహాలలో పిల్లలు నమాజ్ చదువుతున్నారా? లేదా? అని చూసుకోవాలి. వారికి నమాజ్ చదివే అలవాటు నేర్పించాలి. పురుషులు, నవయువకులు మస్జిద్‌కు వెళ్ళేవిధముగా నిరంతరం ప్రయత్నిస్తుండాలి. ఇది మహిళల బాధ్యత. ఒకవేళ మహిళలు తమ కీలక పాత్రను పోషించినట్లయితే అసాధారణమైన మార్పు సృష్టించ వచ్చును.

**(జుమా ప్రసంగం 27 జనవరి 2017)**

అదే విధముగా 2025 నాటి మజ్లిస్ అన్సారుల్లాహ్ భారత్ వార్షిక సమావేశంనకు పంపించిన తమ ఆధ్యాత్మిక సందేశంలో ఇలా తెలిపారు:

" అన్సార్‌లకు అతిపెద్ద బాధ్యత గలదు. ఈ బాధ్యత యొక్క ప్రాధాన్యతను అర్థం చేసుకోండి, ఇఖామతుస్సలాత్ యొక్క హక్కును నెరవేర్చండి. తమ పిల్లలకు, తమ కుటుంబ సభ్యులకు నమాజ్ పట్ల శ్రద్ధను కల్పించండి. ఒకవేళ అన్సారులందరు ఈ బాధ్యత పట్ల ప్రత్యేక శ్రద్ధను కనబర్చినచో ఒక విప్లవమే ఏర్పడుతుంది. కావున ఇటువైపు చాలా ఎక్కువగా శ్రద్ధ చూపవలసి యున్నది.

(అన్సారుల్లాహ్ మాస పత్రిక, డిసెంబర్ 2025)

**ఫజర్ నమాజ్ మరియు ఇంటర్నేట్:-**

హుజూర్ ఇలా తెలిపారు: అందరి ఇళ్ళను గూర్చి సమాచారం సేకరించండి!. పెద్దల నుండి చిన్నల వరకు ఉదయం ఫజర్ నమాజ్ చదవక పోవడానికి గల కారణం అర్థరాత్రి వరకు టీ.వి చూస్తుంటారు లేదా ఇంటర్నేట్ ముందు కూర్చొని కార్యక్రమాలను చూస్తుంటారు. ఫలితముగా ఉదయం మేల్కొనలేక పోతుంటారు. పైగా ఇలాంటి వారు కూడ ఉదయం నమాజ్ చదవాలనే ఉద్దేశాన్ని కూడ కల్గి యుండరు.

(జుమా ప్రసంగం 20 మే 2016)

**రమజాన్ మాసం:**

అదే విధముగా హుజూర్ గారు రమజాన్ మాసంను గూర్చి అనేక జుమా ప్రసంగాలలో రమజాన్ మాసపు ప్రాధాన్యత, గౌరవంను దృష్టియందుంచుకోని రమజాన్ మాసాన్ని గడపాలని హితోపదేశం చేశారు.

సంవత్సరానికి సుమారు 40 ఉపవాసాలు:-

హుజూర్ అన్వర్ గారు ప్రతి సంవత్సరం కనీసం 40 నఫిలీ ఉపవాసాలను పాటించాలని సూచిస్తూ ఇలా తెలిపారు: కనీసం ఇప్పుడు మనకు కావలసినదేమనగా, వారానికి ఒకటి చోప్పున కనీసం 40 ఉపవాసాలైన పాటించవలెను. అనగా 40 వారాల పాటు క్రమం తప్పకుండా ఒక్కొక్క ఉపవాసాన్ని పాటించవలెను. దుఆలు చేయాలి, నవాఫిల్ నమాజ్‌లు చదవాలి, దానధర్మాలు చేయాలి.

**జకాత్ చెల్లింపు:-**

హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారు ఇలా తెలిపారు: జకాత్ చెల్లింపు విషయంను గూర్చి కొందరు ప్రశ్నిస్తుంటారు. ఇది ప్రాథమిక ఆదేశం. ఎవరిపై జకాత్ విధిగావించబడిందో వారు తప్పకుండా జకాత్‌ను చెల్లించ వలెను. ఇందులో కూడ చాలా మంది ముందుకు రాగాలరు. చాలా మంది డబ్బులు సంవత్సరాల కొలది బ్యాంక్‌లలో దాచబడి ఉంటుంది. ఒక సంవత్సరం వరకు కూడ నగదు జమాచేసినచో అందుకు కూడ జకాత్ చెల్లించవలసి ఉంటుంది. మహిళ ఆభరణాలు ఉంటాయి. వాటిపై కూడ జకాత్ చెల్లించవలసి ఉంటుంది. నిర్దేశిత నిబంధన మేరకైన ఆయా ఆభరణాలపై జకాత్‌చెల్లించవలెను. అదే విధముగా భూస్వాములపై కూడ జకాత్ విధిగావించబడింది. వారు కూడ తమ జకాత్‌ను చెల్లించ వలెను. ఇది ప్రాథమిక ఆదేశం. ఈ ఆదేశంపై తప్పకుండా ఆచరించవలసి ఉంటుంది.

**(జుమా ప్రసంగం 31 మార్చి 2006)**

అదే విధముగా హుజూర్ అన్వర్ గారు ప్రార్థనలకు సంబంధించిన అనేక అంశాలను ఎంతో సులువైన భాషలో అర్థమయ్యేలా చెప్పారు. నేటికి ఈ దైవారాధన స్థాపన పరంపర కొనసాగుతుంది.

హుజూర్ అన్వర్ గారు ఇలా తెలిపారు: ప్రతి అహ్మదీయుడికి అల్లాహ్ తాలా ఆదేశానికి అనుగుణముగా నడుచుకోవలసి యున్నది. తమ జీవితాలను ఆరాధనలతో, అల్లాహ్ ఆస్థానంలో క్షమాపణలు కోరుతూ, అల్లాహ్ అభయంలో చేరుటకు ప్రయత్నించవలెను. తద్వారా అన్ని రకాల హక్కులను చెల్లించుటకు అల్లాహ్ తాలా అనుగ్రహంతో మనకు శక్తి, సామర్థ్యములు లభించుగాకా!. కావున ఒక నిష్ఠాపరత గల మానవుడు, ఒక వివేకవంతుడైన మానవుడు ఎల్లప్పుడు అల్లాహ్ తాలా ఆదేశాలను పాటించుటకు ప్రయత్నిస్తూ ఉండాలి.

(జుమా ప్రసంగం, 14 ఏప్రిల్ 2006)

నేడు హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజి గారి ఆకాంక్ష మేరకు ఖిలాఫతే అహ్మదియ్య ఆధ్వర్యంలో ప్రపంచం మొత్తంమీద 16,000లకు పైబడిన అహ్మదియ్య మస్జిద్‌ల గోపురాల నుండి 24 గంటల పాటు వినిపిస్తున్న అజాన్ శబ్ధం దైవారాధన వైపు ఆహ్వానించడమే కాకుండా, అహ్మదియ్య జమాఅత్‌పై ఎన్నడు సూర్యుడు అస్తమించడు అనే వాస్తవాన్ని ప్రకటిస్తుంది.

మొత్తానికి ఖిలాఫత్ దైవారాధన విధానాలకు రక్షణగా, అల్లాహ్ ధర్మానికి ప్రతీక జెండాగా నిలుస్తుంది. ఇదే ఈ ఖిలాఫత్ యొక్క అత్యంత గొప్ప విశిష్టత. అహ్మదియ్య ఖిలాఫత్ యొక్క ప్రతి కాలం యఅబుదూనని లా యుష్‌రికూన బి షైఅ అనే సూక్తికి ఒక సజీవ, ప్రాణప్రదాత విశ్లేషణగా మన ముందుకు వచ్చింది. అహ్మదియ్య చరిత్ర ఈ వాస్తవానికి చెందిన అసంఖ్యాకమైన విశ్వాస ఘట్టాలతో నిండి యున్నది. అన్ని కాలాలలో అహ్మదియ్య ఖిలాఫత్ యొక్క మొదటి ప్రాధాన్యత ఏకేశ్వరుడైన అల్లాహ్ ఆరాధనను వ్యాప్తి చేయడం, దైవారాధనల వైపు ఆహ్వానించడంగానే ఉన్నది.

నేడు కూడ ప్రపంచపు నలుమూలలో అజాన్‌కు చెందిన ఈ పిలుపు ప్రతిధ్వనిస్తుంది. హయ్యా అల స్వలాత్ , హయ్యా అలల్ ఫలాహ్. అనగా నమాజ్ వైపు రండి!. విజయం వైపు రండి!.

ఇదొక ప్రపంచం, అంతర్జాతీయ్య ఆహ్వానము. అన్ని హృదయాలను పిలుస్తు ఉంటుంది.

అహ్మదియ్య ఖిలాఫత్‌కు చెందిన ఈ భవదీయులందరి ఎల్లవేళల ఉండూ ఆకాంక్ష ఏమిటనగా,

ఈ ప్రపంచం నుండి షైతాన్ అధికారం అంతమవ్వాలి- ప్రపంచం మొత్తంపై మన ముస్తఫా (స) గారి అధికారం కొనసాగాలి.

(సమాప్తం)

## హజ్రత్ అమీరుల్ ముమినీన్ ఖలీఫతుల్ మసీహిల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ దుఆ ఆమోదము గురించి విశ్వాసభరిత సంఘటనలు, దుఆల గురించి హుజూరె అన్వర్ పిలుపులు, ఉపదేశములు

بِسۡمِ اللّٰہِ الرَّحۡمٰنِ الرَّحِیۡمِ

یٰۤاَیُّهَا الَّذِیۡنَ اٰمَنُوا اسۡتَجِیۡبُوۡا لِلّٰہِ

وَلِلرَّسُوۡلِ اِذَا دَعَاکُمۡ لِمَا یُحۡیِیۡکُمۡ ۚ

وَاعۡلَمُوۡۤا اَنَّ اللّٰہَ یَحُوۡلُ بَیۡنَ الۡمَرۡءِ وَقَلۡبِهٖ وَاَنَّهٗۤ اِلَیۡهِ تُحۡشَرُوۡنَ

(అల్ అన్‌ఫాల్:25) అనగా ఓ విశ్వాసులారా! మిమ్ము బ్రతికించుటకు పిలుచునపుడు మీరు అల్లాహ్‌ను అతని ప్రవక్త సందేశమును వినుము. అల్లాహ్ మానవునిలో అతని హృదయములో ఉన్నా డని, మీరు బ్రతికింపబడి అతని వద్దకే తిరిగి పంపబడుదురని తెలిసికొనుము.

గౌరవనీయులైన సభాధ్యక్షులు మరియు ప్రియమైన శ్రోతలారా! నా ఉపన్యాస శీర్షిక "హజ్రత్ అమీరుల్ ముమినీన్ ఖలీఫతుల్ మసీహిల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ దుఆ ఆమోదము గురించి విశ్వాసభరిత సంఘటనలు, దుఆల గురించి హుజూరె అన్వర్ పిలుపులు, ఉపదే శములు" అని మీరిప్పుడే విన్నారు. నేను పఠించిన పవిత్ర ఖుర్‌ఆన్ సూక్తిలో అల్లాహ్ తఆలా తన అవతారుని ప్రభవ ఉద్దేశము ఆధ్యాత్మిక మృతులను జీవింపజేయుటని తెలిపెను. అల్లాహ్ తఆలా ద్వారా అవతరించిన ప్రవక్త వివిధ మార్గముల ద్వారా తనను విశ్వసించేవారికి జీవితము ప్రసాదిస్తుంటాడు. వాటిలోని ఒక ముఖ్యమైన మార్గము దుఆలు. తనను నమ్మేవారి కొరకు దుఆలు చేస్తుంటాడు. అల్లాహ్ తఆలా వాటిని ఆమోదిస్తు ప్రజల ఆధ్యాత్మిక జీవితము కొరకు తగిన ఏర్పాట్లు చేస్తాడు.

మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లనిరి.

అనగా ప్రపంచములో ఎప్పుడైనా ప్రవక్త అవతరించినచో అతని పనిని కొనసాగించుటకు ఖిలాఫత్ వ్యవస్థ ప్రారంభమగుతుంది.

హజ్రత్ మిర్జా గులాం అహ్మద్ ఖాదియానీ అలైహిస్సలాం పరమపదించిన తర్వాత అల్లాహ్ తఆలా వాగ్దానముల మేరకు దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం శుభవార్తల ప్రకారము అహ్మదియ్య జమాఅత్‌లో ఖిలాఫత్ వ్యవస్థ స్థాపించబడెను. అల్లాహ్ తఆలా ఖిలాఫత్‌తో జోడించిన శుభములన్నిటితో ఖిలాఫత్ విధేయులు ప్రయోజనము పొందుతున్నారు. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం తర్వాత జారీ అయిన ఖిలాఫత్ ద్వారా ఆధ్యాత్మికంగా జీవనము పొందినవారిలో చేరి జీవిస్తున్నారు. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం దుఆ ఆమోదము ద్వారా తమను విశ్వసించేవారిని ఆధ్యాత్మికంగా జీవింపజేసిన విధంగానే వారి (అ) తర్వాత వారి ఉత్తరాధికాదిత్వములో ప్రతి ఖలీఫా తమ హయాంలో జీవింపజేస్తున్నారు. ఇప్పటికి ఈ వ్యవస్థ ఐదవ ఖిలాఫత్‌లో పూర్తి వైభవముతో కొనసాగుతున్నది.

హజ్రత్ అమీరుల్ ముమినీన్ ఖలీఫతుల్ మసీహిల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ దుఆ ఆమోద కొన్ని సంఘటనలు మీకు వినిపించే ముందు దుఆ ప్రాముఖ్యత, ప్రాధాన్యత, దాని శుభముల గురించి హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి పలు పంక్తులను ప్రవేశపెట్టెదను. ఎందుకనగా ఈ కాలములో వారొక్కరు మాత్రమే దుఆ గురించి ప్రతి అంశమును వివరంగా తెలపడమే కాక ప్రతి అహ్మదీయుని హృదయములో ఈ వ్యాసమును ఎంతగా నూరిపోసినారనగా ఇప్పుడు ప్రతి అహ్మది జీవితము దుఆ మాత్రమే అయినది. ఈ ఆహారముతోనే అతడు తన ఆధ్యాత్మిక జీవితమును కొనసాగిస్తున్నాడు.

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇట్లనిరి.

"దుఆ ఒక అద్భుతమైన శక్తి, దీనితో కఠినాతి కఠినమైన సమస్యలు పరిష్కారమైతాయి. కష్టమైన లక్ష్యములను మానవుడు చాలా సులభంగా దాటుతాడు. ఎందుకనగా అల్లాహ్ తఆలా వెలువడే శక్తి, శుభమునందించు కాలువను దుఆ ఆకర్షిస్తుంది. అధికంగా దుఆలలో నిమగ్నమయ్యే వ్యక్తి తుదకు ఆ శుభమును పొందుతాడు. అల్లాహ్ తఆలాతో సహాయము పొంది తమ లక్ష్యములకు చేరుకుంటాడు. .... దుఆ చాలా పెద్ద సంపద అని నిశ్చయముగా గుర్తుంచుకోండి. దుఆను వీడని వ్యక్తి ధర్మము, ప్రాపంచికపరంగా ఆపదను ఎదుర్కోడు. ఆయుధములు ధరించిన సైనికులు చుట్టుప్రక్కల కాపలా కాస్తున్న సురక్షితమైన కోటలో అతడుండును. కాని దుఆల పట్ల నిర్లక్ష్యము వహిస్తున్న వ్యక్తి నిరాయుధంగా వున్న వ్యక్తిని పోలి వుండును. వణ్య ప్రాణులు, క్రూర మృగాలతో నిండి వున్న అడవిలో బలహీన మావుడు ఏ విధంగాను సురక్షితంగా లేడని అతడు అర్థము చేసుకోవచ్చును. ఒక్క క్షణంలో అతడు ఆ క్రూర మృగాల వేటకు బలైపోవును. అనంతరం అతని ఉనికితో పాటు ఎముకలు కనిపించవు. అందుకే మానవుని గొప్ప సత్కారము, అతని రక్షణకు అసలు మార్గము దుఆయే అని గుర్తుంచుకోండి."

(మల్ఫూజాత్ సంపుటి 7 పుట 192–193 ప్రచురణ లండన్ 1984)

దుఆ ఆమోద స్థితిని వివరిస్తు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం ఇట్లనిరి.

'దుఆ వాస్తవికత ఏమిటనగా అదొక పుణ్య దాసునికి అతని పోషకుడైన అల్లాహ్ మధ్య ఆకర్షిక బంధము. అనగా మొదట దేవుని రహ్మానియ్యత్ దాసుణ్ణి తన వైపు ఆకర్షించును. అనంతరం దాసుని సత్య ఆకర్షణముల వలన అల్లాహ్ తఆలా అతనికి దగ్గరవుతాడు. దుఆ స్థితిలో ఆ అనుబంధము ఒక ప్రత్యేక స్థాయికి చేరుకొని తన విచిత్ర విశిష్టతలను సృష్టించుకుంటుంది. ఏదైనా కష్ట కాలమును దాసుడు ఎదుర్కొంటున్నప్పుడు అల్లాహ్ తఆలా వైపు సంపూర్ణ నమ్మకము, పూర్తి ఆశ, పరిపూర్ణ అభిమానము, పూర్తి విశ్వాసముతో, సంపూర్ణ ధైర్యముతో మోకరిల్లినప్పుడు ఎంతో ఉత్తమ రీతిలో జాగరూకుడై, నిర్లక్ష్య తెరలను చీల్చుతు, త్యాగ మైదానములలో ముందుకు వెళ్లినప్పుడు అక్కడ దైవ ఆస్థానము వున్నట్లు, అతనికి సమానంగా మరెవరు లేనట్లు అతడు తిలకిస్తాడు. అప్పుడు అతని ఆత్మ అల్లాహ్ ఆస్థానములో తల వంచుతుంది, అతనిలో పెట్టబడిన ఆకర్షణ శక్తి అల్లాహ్ తఆలా అనుగ్రహము లను తన వైపు ఆకిర్షంచుతుంది. అప్పుడు వైభవోపేతుడైన అల్లాహ్ తఆలా ఈ పనిని పూర్తి చేయుటకు దృష్టి సారిస్తాడు. ఇందుకు అవసరమున్న బాహ్య కారణాలపై ఆ దుఆ ప్రభావము పడుతుంది. అనగా ఈ పని పూర్తి అగుటకు తప్పక అవసరమున్న మార్గములు సుగమం అగును. ఉదా॥ వర్షము పడుటకు దుఆ చేయబడినచో దుఆ ఆమోదించబడిన తర్వాత దుఆ ప్రభావము వలన వర్షము కొరకు తప్పక అవసరమున్న బాహ్య కారణములు పూర్తి అగును. ఇలాగే కరువు కొరకు దుఆ చేయబడినచో సర్వశక్తిమంతుడైన అల్లాహ్ వ్యతిరేక మార్గములను సృష్టిస్తాడు. అందుకే ఒక సంపూర్ణ వ్యక్తి దుఆలో ఆదేశ శక్తి కలుగుతుందని దైవవాణి, దివ్యస్వప్నములు పొందు వారి దృష్టిలో ఎంతో అనుభవముతో రుజువైనది. అనగా అల్లాహ్ తఆలా ఆదేశముతో సంపూర్ణ దాసుని దుఆ భూమ్యాకాశములలో వ్యాపించును. పని పూర్తి అగుటకు ఆకాశ నక్షత్రములలో, మానవుల హృదయములలో ప్రేరణ కలుగుతుంది."

(బరకాతుద్దుఆ–రూహాని ఖజాయిన్ సంపుటి 6 పుట 9–10)

గౌరవనీయ సభికులారా! ఇప్పుడు నేను హజ్రత్ అమీరుల్ ముమినీన్ ఖలీఫతుల్ మసీహిల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ గారి అనన్య దుఆ ఆమోద సంఘటనల నుండి సమయభావము వలన కొన్నిటిని మాత్రమే ప్రవేశపెట్టెదను.

(1) అహ్మదియ్య ఖిలాఫత్ ఒక వరము. ఇది ఒక వైపు దాహముతో వున్న వారి దాహమును తీర్చును. మరో వైపు బంజరు భూములను సైతం సశ్యశామలం చేయును. వార్షిక జల్స 2012లో రెండవ రోజు ఉపన్యాసము చేస్తుండగా హుజూరె అన్వర్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ ఆఫ్రీకా ఖండములో బహిర్గతమగు వేలాది సంకేతములలోని ఒక సంకేతమును ప్రస్తావిస్తు ఇట్లనిరి.

"మాలీ అమీర్ గారిట్లు వ్రాసిరి. గత సంవత్సరం అతి కొద్దిగా వర్షము పడినందున చాలా కష్టములు ఎదురయ్యెను. దుఆ కొరకు వారు నాకు కూడ ఉత్తరము వ్రాసిరి. ఇస్తిస్ఖా నమాజ్ చదువు కోవాలని నేను వారికి వ్రాసి వుంటిని. అల్లాహ్ తఆలా కరుణించెను. మన ఒక ముఅల్లిమ్ ఇట్లు తెలిపిరి. ఒక పాఠశాల ఉపాధ్యాయుడు నా వద్దకు వచ్చి ఇట్లు తెలిపిరి. నేను క్రమం తప్పకుంగా అహ్మదియ్య రేడియో వింటున్నాను. కాని జమాఅత్‌తో ఎలాంటి సంప్రదింపులు లేకుండెను. జమాఅత్ ఖలీఫా ఈ ప్రాంతములో వర్షము పడుటకు ప్రత్యేకంగా దుఆ చేశారని ఒక రోజు నేను విన్నాను. మాలీ జమాఅత్ అమీర్ తన ప్రాంతమునకు వస్తున్నారని వారు వినిరి. కావున తాను స్వయంగా వెళ్ళి భేటీ కావాలని ఆలోచించిరి. కనుక కార్యక్రమము నిర్వహించబడుతున్న ఫరాకు (FARAKO) గ్రామానికి వారు చేరుకొనిరి. ఈ ప్రాంతములో వర్షము కురవాలని ఖలీఫతుల్ మసీహ్ దుఆ చేశారని అక్కడ కూడ వారు వినిరి. అనంతరం ప్రత్యేక నమాజ్ చదివించిరి. ఈ సంవత్సరం అసాధారణ వర్షము కురిసినచో అది దుఆ ఫలితమే అగునని వారు భావించుకొనిరి.

వర్షా కాలము వచ్చినప్పుడు ప్రతి రెండవ, మూడవ రోజు చాలా వర్షము పడుతున్నట్లు వారు చూసిరి. గత పది సంవత్సరముల నుండి ఇటువంటి వర్షము పడలేదని వారు సాక్షిగా వుండిరి. కావున వారు అహ్మదియ్యత్‌లో చేరుటకు నేడు వచ్చిరి. ఎందుకనగా అల్లాహ్ ఖలీఫాకు తోడుగా వున్నాడు. అల్‌హందులిల్లాహ్. ఇప్పుడు ఆ గ్రామములో అధిక సంఖ్యలో ప్రజలు అహ్మదియ్యత్‌లో చేరుతున్నారు.”

(అల్ ఫజల్ ఇంటర్నేషనల్ 3 ఆగస్టు 2018 పుట 18)

ఈ సంవత్సరం రీవ్యూ ఆఫ్ రిలీజియన్స్ ఆధ్వర్యములో నిర్వహించబడిన God Summitలో హుజూరె అన్వర్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ తమ ప్రత్యేక సందేశములో కొన్ని సంఘటనలను ప్రస్తావించారు. వాటిలోని కొన్నిటిని ప్రవేశపెట్టుతున్నాను.

(2) హుజూర్ ఇట్లనిరి. ఆయురికోస్ట్‌లోని ఒక సంఘటనను మన ముఅల్లిమ్ ఇట్లు వ్రాసిరి. అక్కడ ఒక వినమ్రులైన అహ్మదీ అబ్దుల్లాహ్ మియాఁ గారున్నారు. వారి గురించి ఇట్లు వ్రాసిరి. నా సోదరుణ్ణి పోలీసులు పట్టుకొని బంధించారు. మత్తు పదార్థాల విక్రయ నేరము క్రింద న్యాయస్థానము అతనికి 20 సంవత్సరముల కారాగార శిక్ష విధించెను. వారిట్లు తెలిపిరి. నా సోదరుణ్ణి రక్షకభటులు ఇలా పట్టుకొని వెళ్లినందున నేను చాలా బాధకు గురైతిని. అతడు నేరస్తుడు కాదు. ఈ బాధాకర పరిస్థితిలో వారు ఇక్కడికి లండన్ నాకు ఉత్తరము వ్రాసిరి. దుఆ కొరకు నేను ఖలీఫతుల్ మసీహ్‌కు ఉత్తరము వ్రాసి స్వయంగా నేను కూడ నా సోదరుని విడుదల కొరకు దుఆ చేయడం మొదలు పెట్టితిని. అయినను విడుదలకు ఎలాంటి మార్గము కనిపించడం లేదు. ఒక రోజు నేను స్వప్నములో ఇట్లు చూసితిని. వారు నాకు వ్రాస్తున్నారు. వారు ఖలీఫతుల్ మసీహ్‌ని చూసిరి. మిమ్ములను చూశాను. ఆందోళన చెందకండి, సహనము పాటించండి, మీ సోదరుడు త్వరగా విడుదలగునని నేను అన్నాను. ఉదయం నిద్ర లేచిన తర్వాత చాలా సంతృప్తి కలిగెను. ఇన్‌షాఅల్లాహ్. అల్లాహ్ తఆలా ఏదో మహిమ చూపించునని, నా సోదరుడు తప్పక విడుదలగునని నమ్మకముండెను. కాని సోదరుడు విడుదలవ్వడం అటుంచితే పైగా కొన్ని రోజుల తర్వాత వారి తల్లి కూడ అనారోగ్యమునకు గురయ్యెను. వారిని నగరములోని పెద్ద ఆసుపత్రిలో చేర్పించవలసి వచ్చెను. అక్కడ వారు వారిని చేర్పించుకొనిరి. వారిట్లు తెలిపిరి. ఇంతకు ముందే ఒక బాధలో వున్నామంటే ఇప్పుడు మరొక ఆపద వచ్చి పడెను. తల్లి గారు వ్యాధి బారిన పడిరి. చాలా ఇబ్బందికర పరిస్థితి వచ్చెను. చాలా నిస్సహాయ స్థితి ఎదురయ్యెను. సమస్యలు పెరిగిపోతున్నందున చాలా ఇబ్బంది కలుగుతుండెను. అప్పుడు మరల నేను దుఆ చేసితిని. వారిట్లు తెలిపిరి. రాత్రి నేను నిద్ర పోగా వారు నన్ను స్వప్నములో చూసితిరి. లేచి, వెళ్లి తలుపు తెరువుమని నేను చెప్పితిని. వారిట్లు తెలిపిరి. కావున నేను నిద్ర లేచితిని. ఒక్కసారిగా లేచితిని. నేను కండ్లు తెరువగా ఎవరో తలుపు కొట్టుతుండిరి. వెళ్లి నేను తులుపు తెరువగా అక్కడ నా పెద్ద సోదరుడు వుండెను. పోలీసులు నన్ను నేడు విడుదల చేశారని అతడు తెలిపెను. ఇదంతా అల్లాహ్ తఆలా అనుగ్రహముతో దుఆల శుభముతో మహిమ జరిగెను. వర్తమాన ఖలీఫాతో అనుబంధ మహిమ ఇది.”

(అల్ ఫజల్ ఇంటర్నేషనల్ 27 మే 2022)

(3) ఇంకా గేంబియాలోని ఒక సంఘటనను తెలుపుతు హుజూర్ ఇట్లనిరి. ఉమర్ గారనే ఒక మిత్రులు 2017వ సం॥లో కుటుంబ సమేతంగా బైఅత్ చేసిరి. వారి భార్యకు యుటెరస్ క్యాన్సర్ అనగా గర్భ సంచి క్యాన్సర్ వుండెను. 7 సంవత్సరముల క్రితం బాలుడు జన్మించెను. ఆ తర్వాత క్యాన్సర్ అయ్యెను. దీనికి చికిత్స లేదు, ఇకముందు సంతానము కలిగే అవకాశము లేదని వైద్యులు తెల్చి చెప్పిరి. వారి భార్య దీని వలన చాలా బాధపడుతుండేవారు. ఒకటి అనారోగ్యము వుండగా సంతానము కలుగదని. జీవన్మరణ సమస్య వచ్చెను. జీవిస్తారో లేదో తెలియదు. చిన్న బాలుడున్నాడు, అతని సంతోషములను చూస్తారో లేదో. బైఅత్ తర్వాత వారి భార్య ఒక లీఫ్ లెట్ తీసుకొనిరి. దానిపై నా చిత్రముండెను. ఆ చిత్రమును చూచిన తర్వాత నా హృదయములో ఆలోచన కలిగెను, మనశ్శాంతి లభించెను. నేను దుఆ కూడ చేస్తుంటిని. మరింత సంతృప్తి కలుగాలని అల్లాహ్ తఆలాతో దుఆ చేస్తూ పోతిని. అనంతరం వారు నాకు ఉత్తరం వ్రాసిరి. తమ వ్యాధితో పాటు సంతానము కలుగవలెనని కోరిక తెలిపిరి. అల్లాహ్ తఆలా ఎలా కరుణించెననగా కొంత కాలము తర్వాత గర్భము దాల్చిరి. వైద్యులు, నర్సులు పరిశీలించి ఆశ్చర్యానికి గురైరి. ఈ మహిళకు మరల పిల్లలు పుట్టే అవకాశము వైద్యపరంగా లేదని మేము ఇంతకు ముందే చెప్పివుంటిమి. వారు గర్భ పరీక్ష తర్వాత రెండవ సారి కాన్సర్ టెస్ట్ చేయగా పూర్తిగా నెగెటివ్ వచ్చెను. ఇందుకు వైద్యులు చాలా అశ్చర్యానికి గురైరి. నువ్వు ఏ మందు వాడినావు, తద్వారా క్యాన్సర్ పూర్తిగా అంతమవడమే కాక మీ బాధ కూడ దూరమైనది, వైద్యపరంగా ఇది నమ్మశక్యం కాదని వైద్యులు ఆ క్రొత్త అహ్మదీ స్త్రీని ప్రశ్నించిరి. ఆమె ఇట్లు సమాధానమిచ్చె ను. నేను ఎలాంటి మందులు వాడలేదు. నేను వర్తమాన ఖలీఫాకు దుఆ కొరకు వ్రాసినాను. నేను స్వయంగా కూడ దుఆలు చేస్తుంటిని. ఇది దుఆల శుభమే. ఇదే చికిత్స. దీని వల్లనే అల్లాహ్ తఆలా అనుగ్రహించెను.

(అల్ ఫజల్ ఇంటర్నేషనల్ 27 మే 2022)

(4) హుజూర్ ఇట్లనిరి. భారత దేశములోని బంగాల్ రాష్ట్రములో మాల్దాకు చెందిన ఒక ముఅల్లిమ్ గారి మూత్రపిండాలు చెడిపోయెను. ఇది 2005వ సం॥ విషయము. చికిత్స చేయుటకు వైద్యులు ప్రయత్నించిరి. కాని ఎలాంటి స్వస్థత కలుగలేదు. ఇక ఏమి చేయలేమని వైద్యులు చెప్పిరి. 2005వ సం॥లో నేను ఖాదియాన్‌కు వెళ్లగా అక్కడి కుటుంబముతో సహా భేటీ అగుటకు వచ్చిరి. వారు తమ వ్యాధి ప్రస్తావించి, ముఅల్లిమ్ గారు దుఆ కొరకు మనవి చేసిరి. దాని కొంత కాలము తర్వాత మరల చెకప్‌కు ఆసుపత్రి వెళ్లగా మూత్రపిండాలు అసాధారణ రీతిలో మంచిగైనాయని వైద్యులు ఆశ్చర్యపడిరి. అనంతరం వారు అల్లాహ్ తఆలా కృపానుసారము పూర్తి ఆరోగ్యముగా వున్నారు. ఇది అల్లాహ్ తఆలా శుభమే. దుఆ గురించి ఇట్లనబడును.

అసాధ్యమును ఇది సుసాధ్యము చేస్తుంది.

(అల్ ఫజల్ ఇంటర్నేషనల్ 27 మే 2022)

నాకు వకాలతె తబ్షీర్ లండన్ నుండి వకాలతె తామీల్, తన్ఫీజ్ (భారత్, నేపాల్, భూటాన్) ద్వారా అందిన హుజూరె అన్వర్ దుఆ ఆమోద కొన్ని సంఘటనలను ఇప్పుడు వినిపించెదను.(వకాలతె తబ్షీర్ లండన్ లేఖ ద్వారా: WTT-46979/ 25-9-22, T-9313-19=/14-9-22)

(5) మహారాష్ట్రలోని చందర్ పూర్ జిల్లా నుండి ముబల్లిఘ్ ఇంచార్జి గారిట్లు వ్రాసిరి.

అహ్మదియ్యా జమాఅత్ బల్లార్‌పూర్‌కు చెందిన ఒక విధేయులైన నవయువకులు ఇంజనీరు మునవ్వర్ అలీ గారు చాలా రోజుల నుండి ఉద్యోగము కొరకు వివిధ కంపెనీలలో ఇంటర్వ్యూ మొద॥ ఇస్తుండిరి. కాని ఎక్కడ సఫలము లభించలేదు. ఇంతలోనే హుజూర్ మస్జిద్ బైతుల్ ఫుతూహ్ మరమ్మతు కొరకు పిలుపునిచ్చిరి. వారొక పెద్ద మొత్తంలో వాగ్దానము రూపములో వ్రాయించిరి. అప్పుడు వారికింకా ఉద్యోగము కూడ లభించలేదు. దీనికి తోడుగా వారు హుజూరె అన్వర్‌కు దుఆ కొరకు ఉత్తరములు కూడ వ్రాస్తుండిరి. అల్లాహ్ తఆలా తప్పక సహకరిస్తాడని నాకు నమ్మకముండెను. కనుక అల్లాహ్ తఆలా ఎలా కరుణించెననగా వారికి ఖతర్‌లో ఉద్యోగము లభించినది. ఎంత నగదు వాగ్దానము రూపములో వ్రాయించిరో అంతే జీతము వారికి నిర్ణయించబడెను.

(6) బుర్కీనాఫాసు అమీర్ గారిట్లు వ్రాసిరి.

జియాలు అబ్దుర్రహ్మాన్ అఫ్సర్ జల్సా సాలానా బుర్కీనాఫాసు ఈ సంవత్సరంలో మార్చిలో హుజూరె అన్వర్‌తో భేటి అయిరి. అప్పుడు వారక్కడ ఇట్లు మనవి చేసిరి. మా సభ నిర్వహించబడుతుంది. కాని అక్కడ అధిక ఉష్ణోగ్రత వుంటుంది. బదులుగా హుజూరె అన్వర్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ ఇట్లడిగిరి. “అయితే వర్షము పడాలని మీరు కోరుకుంటున్నారా?” దీనికి జవాబుగా అవును హుజూర్! అని చెప్పిరి. బదులుగా సరే అని హుజూర్ తెలిపిరి. తర్వాత జల్సా జరిగినప్పుడు మొదటి రోజు 42 సెంటీమీటర్ల ఉష్ణోగ్రత వుండెను. కాని అస్ర్ తర్వాత వాతావరణ చల్లబడడం మొదలయ్యెను. కొద్దిపాటు చినుకులు కూడ పడెను. అనంతరం రాత్రి 8 గం॥లకు కుండ పోత వర్షము కురిసెను. రాత్రి 11 గం॥ల తర్వాత వర్షము ఆగిపోయెను. తర్వాత గాలి వీచడంతో ప్రాంగణం మొత్తం ఎండిపోయెను. ఇలా ఉదయం నిర్ణీత కార్యక్రమము ప్రకారము తహజ్జుద్ సలుపబడెను. నాకు 20 సంవత్సరముల అనుభవము గలదు. జమాఅత్‌లోని పెద్ద వయస్కులైన సభ్యులను కూడ అడిగి తెలుసుకున్నాను. జల్సాలో ఎన్నడు వర్షము పడలేదని అందరు చెప్పిరి. ఈ నెలలో ఇటువంటి వర్షము కురవడం ఒక అత్యంత అసాధారణ సంఘటన. అఫ్సర్ జల్సా సాలానా సభికులందరికి హుజూర్‌తో భేటి కావడం, జల్సాలో వర్షము పడాలని కోరడమును వివరించిరి. తద్వారా ఎంతో గద్గద పరిస్థితి ఏర్పడెను. దుఆ ఆమోదము, అహ్మదియ్యా ఖిలాఫత్ పట్ల ప్రేమాభిమానము, వినయముతో అందరి హృదయములు నిండిపోయెను. అల్లాహు అక్బర్ నినాదాలతో ఆకాశాన్నంటెను.

(7) కాంగో బ్రాజీల్‌లోని ఒక నగరము పాయింట్ నవార్ ముబల్లిఘ్ ఇట్లు వ్రాసిరి.

కాంగో బ్రాజీల్‌లోని ఒక నగరము పాయింట్ నవార్‌లో 2015వ సం॥లో అహ్మదియ్యా మిషన్ స్థాపించబడిన తర్వాత ఒక రోజు బజారులో పాకిస్తాని స్నేహితులు ముహమ్మద్ ఇఖ్బాల్‌తో భేటి జరిగెను. మొదట చాలా సంతోషముతో కలిసి ఫోన్ నంబరు కూడ తీసుకొనిరి. నేను అహ్మదీ అని చెప్పగా వారి ప్రవర్తనలో అకస్మాత్తుగా మార్పు వచ్చెను.

సమయము గడిచిపోయిన కొద్ది నేను ఎప్పుడు సంప్రదించి మిషన్ హౌస్ రావాలని ఆహ్వానించినా ఏదో ఒక సాకు చెప్పి తప్పించుకునేవారు. 2017వ సం॥లో అనుకోకుండా వారి ఉద్యోగము ఊడిపోయెను. చాలా పెద్ద మొత్తంలో డబ్బులు ఆగి పోయినవి. ఇంతలోనే పాస్‌పోర్ట్ గడువు ముగిసి పోయింది. వారు చాలా ఆందోళనకు గురై, ప్రతి చోట ప్రయత్నించిరి. కాని ఎలాంటి పరిష్కారము లభించలేదు.

అనంతరం జనవరి 2018 లో ఒక రోజు అనుకోకుండా నేను మిమ్ములను కలవడానికి మిషన్ హౌజ్ వస్తున్నానని ఎంతో ఆందోళనతో వారి ఫోన్ నాకు వచ్చెను. ఇక్కడికి చేరుకొని వారు తమ ఇబ్బందిని వ్యక్తపరచి, ఇట్లనిరి. మీరు నాకు పాస్‌పోర్ట్ ఇప్పించండి. అహ్మదియ్యా జమాఅత్ మాత్రమే నీకు సహకరించగలదని అందరు నాకు చెప్పారు.

కావున ఆన్‌లైన్ ద్వారా వారి పాస్‌పోర్ట్ దరఖాస్తు పంపబడెను. కొన్ని రోజులలోనే వారి పాస్‌పోర్ట్ తయారై వచ్చినది. పాస్‌పోర్ట్ వచ్చిన తర్వాత జమాఅత్ పట్ల వారి ప్రవర్తన మెత్తబడెను. వారు తరచుగా మిషన్ హౌజ్ రావడం, కలిసి చాయె మొద॥ త్రాగడం ప్రారంభించిరి. అనంతరం వార్షిక సభ కాంగో 2018 లో కూడ వారు పాల్గొనిరి. వారి ఉద్యోగము ఊడినందున చాలా భారీ నగదు చేతికి రాకుండా నిలిచి పోయినది. అది లభించే స్థితి కనబడడం లేదు. ఇదే ప్రయత్నములో 15 నెలలు గడిచిపోయినవి. కాని వారి ఇబ్బంది పెరుగుతూనే పోయినది.

ఒక రోజు మిషన్ హౌజ్‌లో కూర్చొనగా వారు చాలా బాధకు గురై ఇట్లనిరి. మీరు మీ జమాఅత్ ఖలీఫా గారికి నా తరపున దుఆ ఉత్తరము వ్రాయండి. ఇలా పదే పదే చెప్పబడిరి. నేను వారికిట్లు స్పష్టముగా చెప్పితిని. సరే మనము ఇప్పుడే హుజూరె అన్వర్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ గారికి దుఆ ఉత్తరము పంపుదాము. కాని మీరు అహ్మదీగా మారినను మారకున్నను ఈ దుఆ ఆమోదము మీ కొరకు అల్లాహ్ తఆలా తరపున అహ్మదియ్యా జమాఅత్ సత్యమునకు ఒక సంకేతమగును. ఎందుకనగా మీకు మీ నగదు లభించే అవకాశము లేదు. ఇలా అదే రాత్రి దుఆ ఉత్తరము ఫ్యాక్స్ ద్వారా పంపబడెను. అల్లాహ్ తఆలా త్వరగా అనుగ్రహించాలని నిరీక్షించసాగిరి.

అల్లాహ్ తఆలా కూడ గొప్ప వైభవముగలవాడు. అతనికి కూడ తన ఖలీఫాతో చాలా ప్రేమ గలదు. అల్లాహ్ తఆలా కరుణించెను. తుదకు నాలుగు రోజుల తర్వాత వారు నవ్వుకుంటూ మిషన్ హౌజ్ వచ్చి ఇట్లనిరి. ఏ రాత్రి మేము ఖలీఫా గారికి ఫ్యాక్స్ పంపినామో, దాని మరుసటి రోజునే నాకు కార్యాలయము నుండి ఫోన్ వచ్చెను. మీరు వచ్చి మీ ఉద్యోగము చేసుకోండని చెప్పిరి. ఆగిపోయిన నగదు కూడ లభించునని నమ్మకముగా చెప్పిరి.

నేను అల్‌హందులిల్లాహ్ చదివి ఇట్లంటిని. చూడండి అల్లాహ్ తఆలా తన కరుణతో తన ప్రియమైన ఖలీఫా దుఆలను విని మీ కొరకు అహ్మదియ్యత్ సత్యమును మహిమాన్వితంగా ఎలా చూపించెను. తద్వారా వారు అహ్మదియ్యత్‌కు చాలా దగ్గరైరి. అల్లాహ్ తఆలా వారు మార్గదర్శనము పొందుటకు అనుగ్రహించుగాక! ఆమీన్. (వకాలతె తబ్షీర్ లండన్)

(8) జర్మనీ నుండి అబ్రార్ అహ్మద్ గారిట్లు వ్రాసిరి.

నేను జర్మనీ వచ్చిన తర్వాత బర్గర్‌కింగ్ (ఫాస్ట్ ఫుడ్ రెస్టోరాంట్)లో పని చేయడం మొదలు పెట్టాను. ఒక రోజు వారు బులెటిన్‌లో హుజూరె అన్వర్ ఆదేశము చదివి వినిపించిరి. "పంది మాంసము, మత్తు పదార్థాల వ్యాపారములో పని చేస్తున్న వారితో చందా తీసుకోకండి." హుజూరె అన్వర్ ఈ ఆదేశమును చదివి నేను హతాశుడనైతిని. రాత్రి మొత్తం ఎంతో ఆందోళన, నఫిల్ చదువుతూ గడిచినది. ఓ అల్లాహ్! నీకు నా పరిస్థితి తెలుసు. ఇంతలోనే హుజూరె అన్వర్‌కు కూడ దుఆ కొరకు క్రమం తప్పకుండా ఉత్తరములు వ్రాయడం మొదలు పెట్టితిని. ఇంత చిన్న పట్టణములో ఎవరు నాకు ఉద్యోగం ఇస్తారని నేను ఆలోచించసాగితిని. మాకు వసియ్యత్ గురించి చెప్పేవాడివి. ఇప్పుడు నీ వసియ్యత్‌ను ఎలా కాపాడుకుంటావు? అని ప్రజలు నాతో అన సాగిరి.

ఇదే సమయములో హుజూరె అన్వర్ ద్వారా నాకు సమాధానము వచ్చినది. హుజూరె అన్వర్ ఇట్లు వ్రాసిరి. "అల్లాహ్ తఆలా మీకు తప్పక శుభప్రదమైన పని ఇప్పించును. బాగా దుఆ చేయండి."

కావున నేను వెంటనే లేచి ఇవ్వాల నా చివరి రోజని మయజానికి చెప్పాను. డబ్బులు ఇవ్వము, చాలా కష్టమగునని యజమాని బెదిరించెను. కాని నేను రాజీనామా ఇచ్చి ఇంటికి తిరిగి వచ్చేశాను. ఇంటికి వచ్చి లెటర్ బాక్స్ తెరిచి చూడగా తపాలా శాఖ నుండి ఉత్తరము వచ్చెను. రేపటి నుండి పనికి రాగలరని అందులో వ్రాసి వుండెను. వెంటనే దేవుని ఆస్థానములో సాష్టాంగము చేశాను. ఒక రోజు ముందు పని వదులుకోగా మరుసటి రోజు క్రొత్త పని లభించెను. ఇప్పుడు అల్లాహ్ తఆలా వాహనము కూడ ప్రసాదించెను. తద్వారా వసియ్యత్ కార్యదర్శిగా వసియ్యత్‌ల క్రొత్త లక్ష్యమును పూర్తి చేయుటకు అనుగ్రహము లభించెను. అల్‌హందులిల్లాహ్.

గౌరవనీయ సభికులారా! ఈ సంఘటనలను విని హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం పదములలో హృదయము నుండి ఇట్లు ఆకాంక్ష వెలువడుతుంది.

ప్రకృతి ద్వారా తన ఉనికి సత్యమని సాక్ష్యమిచ్చును. కనిపించని ఆ అదృశ్య శక్తికి నిదర్శనమిది.

నేను తప్పక చేస్తానని చెప్పిన విషయమును తప్పక చేసి తీరుతాడు. అతని దైవత్వము ఇదే.

అసాధ్యమును సుసాధ్యము చేస్తాడు, ఓ తత్వజ్ఞానులారా దుఆ శక్తిని తిలకించండి.

తల్లిదండ్రుల కంటే ఎక్కువ సానుభూతి గల, దుఆలు చేయు ఖలీఫా గల జమాఅత్ అల్లాహ్ తఆలా కృపానుసారము ప్రపంచవ్యాప్తంగా ఏకైక జమాఅత్ అహ్మదియ్యా జమాఅత్ మాత్రమే. రాత్రి అందరు నిద్రపోయాక కూడ వారు జాగారము చేస్తారు. ప్రపంచవ్యాప్తంగా నివసిస్తున్న అహ్మదీయుల కొరకు తమ అల్లాహ్ ఆస్థానములో దుఆ చేస్తుంటారు. తమ వారే కాకుండా ఇతరులు కూడ ఈ విషయమును గమనిస్తున్నారు.

గౌరవనీయ శ్రోతలారా! ఇప్పుడు నేను దుఆ గురించి హజ్రత్ అమీరుల్ ముమినీన్ అయ్యద హుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ గారి పిలుపులు, ఆదేశముల ఆధారంగా కన్ని పంక్తులను ప్రవేశ పెట్టుతాను.

2004 మే 21 వ తేదీనాటి ఖుత్బా జుమాలో హుజూరె అన్వర్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ గారిట్లనిరి.

"గుర్తుంచుకోండి! అల్లాహ్ సత్యమైన వాగ్దానముల వాడు. అతడు ఇప్పటికి తన ప్రియమైన మసీహ్ యొక్క ఈ ప్రియమైన జమాఅత్‌కు సహకరిస్తున్నాడు. అతడు మమ్ములను ఎన్నడు వీడడు, ఎన్నడు వీడడు, ఎన్నడు వీడడు.

అతడు నేడు కూడ తన మసీహ్‌తో చేసిన వాగ్దానములను గత ఖిలాఫత్ కాలములలో పూర్తి చేసినట్లు పూర్తి చేస్తున్నాడు. గతములో తన శుభములతో అనుగ్రహించిన విధంగానే ఈనాడు కూడ తన దయ, కరుణతో అనుగ్రహిస్తున్నాడు, అనుగ్రహించును. ఇన్‌షాఅల్లాహ్.

కావున దుఆలు చేస్తుండండి! అతని ఆస్థానములో మోకరిల్లుతు, అతని శుభమును యాచిస్తు ఎల్లప్పుడు అతని ఆస్థానములో పడి వుండండి. ఆ కడియమును చాలా గట్టిగా చేతితో పట్టుకోండి. తర్వాత మరెవ్వరు మీకు నష్టము కలిగించలేరు. అల్లాహ్ తఆలా మీరందరిని ఇందుకు అనుగ్రహించు గాక!" (2004 మే 21 ఖుత్బా జుమా: అల్ ఫజ్ల్ ఇంటర్నేషనల్ 4 జూన్ 2004 పుట 9)

హుజూరె అన్వర్ ఇట్లనిరి.

"ఎక్కడెక్కడ అహ్మదీయులు హింసకు గురవుతున్నారో వారు గుర్తుంచుకోండి. షైతాన్‌తో ఇది చివరి యుద్ధము. అల్లాహ్ తఆలా ప్రీతి కొరకు ఈ కాలపు ఇమామ్ సిద్ధము చేసిన ఈ సైన్యములో మీరు చేరినారు. కావున తమ విశ్వాసములను దృఢపరచుకుంటూ, స్థిరత్వము, నిలకడను అల్లాహ్ తఆలాతో యాచిస్తు ఎల్లప్పుడు, అనుక్షణం సహనము, ఉత్సాహమును ప్రదర్శించండి. ఇంకా అల్లాహ్ తఆలా ఆస్థానములో మోకరిల్లండి. తుది విజయము హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం జమాఅత్‌కే లభించును. ఈ షైతానీయ, దుష్ట శక్తులను ఓడించుటకు ఈ సంస్థను అల్లాహ్ తఆలా స్థాపించినాడని వారు (అ) తెలిపిరి. కాని బయటి షైతాన్‌ను ఓడించుటకు మనము మనలో వున్న షైతాన్‌ను వశపరచుకోవలెనని గుర్తుంచుకోండి. మనము హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాంతో ముడిపడి వున్నందున మన విజయము బాహ్య వస్తువులతో కాక దుఆల వలన సాధ్యమగును. దుఆల ఆమోదము కొరకు తమను తాము అల్లాహ్ తఆలా ప్రీతికి అనుగుణంగా నడుచుకొనువారిగా చేసుకోవలెను. ఇందుకు ఆత్మతో యుద్ధము చాలా ముఖ్యము."

(ఖుత్బా జుమా 6 మార్చి 2009)

మరొక సందర్భమున హుజూరె అన్వర్ ఇట్లనిరి.

"అల్లాహ్ తఆలా దాసునికి అతి సమీపమునకు వచ్చి అతడు, దాసుడు పరస్పరం విలీన మైనప్పుడు దాసుడు దుఆ చేయగా ఇటువంటి పరిస్థితిలో చేసిన దుఆ చిత్ర విచిత్ర మహిమలను చూపును. వాటిని ఒక మానవుడు ఊహించలేడు. కావున ఇటువంటి పరిస్థితి కల్పించుకోవలసిన అవసరమున్నది. ఈ విషయమును హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం ప్రస్తావించారు. ప్రపంచములో కూడ చూడండి! బాధలో వున్నప్పుడు ప్రత్యేక శ్రద్ధతో అల్లాహ్ తఆలా ఆస్థానములో మొకరిల్లును, అప్పుడు ప్రపంచములోని ప్రతి వస్తువుతో విసుగు చెందుతారు, ప్రపంచము వైపు ఏ మాత్రం శ్రద్ధ వుండదు. కష్టములో చిక్కుకొని వుంటాడు, బాధలో బంధించబడుతాడు, కనుక అల్లాహ్ తఆలా వైపు మాత్రమే మొకరిల్లుతాడు. కేవలం అల్లాహ్ తఆలా ఉనికి మాత్రమే కనిపిస్తుంది. బాధలలో అతనికి ఒక ప్రత్యేక పరిస్థితి ఏర్పడుతుంది. ఇటువంటి పరిస్థితిలో దుఆ చేయువారు దుఆ ఆమోదమును తిలకిస్తారు.

కావున మానవుడు అల్లాహ్ తఆలా దయాగుణమును ఎల్లప్పుడు గుర్తుంచుకొని అతనికి సమీపములో చేరుటకు ప్రయత్నించవలెను, ఒక పని అయిన తర్వాత, ఒక బాధ దూరమైన తర్వాత అతనికి దగ్గరయ్యే కృషిని విడిచి పెట్టకూడదు. తద్వారా అల్లాహ్ తఆలా శాశ్వతంగా దుఆ ఆమోద దృశ్యములను చూపించును. దుఆ స్వీకరించబడు దృశ్యములను చూపిస్తాడు. అల్లాహ్ తఆలా అనుగ్రహములు ఎల్లప్పుడు కలుగుటకు అల్లాహ్ తఆలాకు అత్యంత సమీపములో చేరుటకు ప్రయత్నించ వలెను. ఇటువంటి స్థితిలో మానవుడు దుఆ చేసినచో ప్రాపంచిక మార్గములను, ప్రపంచములోని వస్తువులన్నిటిని అతని అవసరాలను తీర్చు పనిలో నిమగ్నము చేస్తాడు. భూమ్యాకాశ వనరులన్నిటిని తన దాసుని సహాయమునకు నిలబెట్టును. ఒక్కోసారి అల్లాహ్ తఆలా దాసుని దుఆను ఆమోదిస్తు మేఘాల నుండి వర్షమును కురిపించును. ఒక్కోసారి తన దాసుని శాపమును వింటూ శత్రువును కరువు, ఆపదలకు గురి చేయును. ఒక విశ్వాసి హృదయములో దుఆ ఆమోదము కొరకు చక్కటి పరిస్థితి ఏర్పడవలెను, ఇటువంటి స్థితినే ప్రతి అహ్మదీ తన హృదయములో కల్పించుకోవలెను."

(ఖుత్బా జుమా: 22 సెప్టెంబర్ 2006)

మరొక చోట హుజూరె అన్వర్ ఇట్లనిరి.

"నేడు మనము కేవలం మన మనుగడ కొరకు, తమ ఉనికి మనుగడ కొరకు, తమ కుటుంబ మనుగడ కొరకు మాత్రమే కాక అహ్మదియ్య జమాఅత్ అభివృద్ధి కొరకు దుఆల వైపు శ్రద్ధ చూపవలెను. అంతేకాక ముస్లిం సమాజము, అంతకు మించి మొత్తం మానవత్వ మనుగడ కొరకు దుఆల వైపు శ్రద్ధ చూపవలెను. నేడు దీని అవసరం ఎంతో వున్నది. కావున ప్రతి అహ్మదీ ఈ రోజులలో (ఈ రోజులు అనగా నా ఉద్దేశము ఎల్లప్పుడు), పరిస్థితులు దిగజారుతున్న ఈ రోజులలో ప్రత్యేకంగా తన అల్లాహ్ ఆస్థానములో మొకరిల్లుతు దుఆలు చేయవలెను. అలమటిస్తు అతణ్ణి స్మరించండి. వ్యాకులతతో అతణ్ణి పిలవండి. నేడు ముస్లిం సమాజము ఏ స్థితిని ఎదుర్కొంటుందో, ముస్లిం దేశములు ఏ ఏ ఇబ్బందులలో చిక్కుకొని వున్నారో అందుకు పరిష్కారము దుఆ తప్ప మరొకటి లేదు. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం ప్రస్తావించిన దృఢమైన సురక్షిత కోట నేడు అహ్మదీ తప్ప మరెవరు లేరు. అల్లాహ్ తఆలా బాహ్యాంతర కుట్రల నుండి ముస్లిం సమాజమును రక్షించాలని దుఆలు చేయండి. నేటికి 14 వందల సంవత్సరముల క్రితం ముస్లిం సమాజమునకు హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇచ్చిన సందేశమును అర్థము చేసుకొనుటకు అల్లాహ్ తఆలా వీరిని కరుణించుగాక! ప్రపంచము నుండి హింసను అంతమొందించాలని కూడ దుఆ చేయండి. మానవుడు తన సృష్టికర్తను ఆశ్రయించు గాక! అతణ్ణి గుర్తించి తన మొండితనము, గర్వముతో కూడిన వల నుండి బయటికి వచ్చును గాక! దేవుని అసంతృప్తి, ఆగ్రహము నుండి తప్పించుకొనక అతని వైపు మొకరిల్లుగాక! ఈ దైవ సందేశమును అర్థము చేసుకొందురు గాక! నా వైపు రండి, స్వచ్ఛతతో నన్ను పిలవండి, నేను మీ దుఆలను విని ఈ ప్రపంచము తాత్కాలికమైనది, కొన్ని రోజులది, అయినను సర్వము ఇదే అని మీరు భావిస్తున్నారు, దీనిని నేను శాంతినిలయముగా మార్చెదను, అనంతరం మీ కర్మల వలన మిమ్ములను నా శాశ్వత స్వర్గమునకు వారసులుగా చేయుదనను ఈ సందేశమును గ్రహింతురు గాక!

ఇలాగే నేను చెప్పినట్లు ఈ ప్రపంచము కొరకు, మానవత్వము కొరకు కూడ దుఆలు చేయండి. ప్రపంచము ఎంతో వేగంగా తమ అహంకారము, మొండితనము వలన వినాశన గుండము వైపు దూసుకెళ్తుంది. తమ దేవుణ్ణి మరచిపోయినది. ఫలితముగా అల్లాహ్ తఆలా ఆగ్రహమును ఆహ్వానిస్తుంది. దౌర్జన్యము ఎంత పెరిగినదనగా దానినే న్యాయముగా నామకరణం చేశారు, అల్లాహ్‌యే వీరిని కరుణించుగాక!

ఇంతకు ముందే నేను చెప్పాను. తమ కొరకు, జమాఅత్ కొరకు కూడ చాలా దుఆలు చేయండి. అహ్మదియ్య వ్యతిరేకులను, శత్రువులను అల్లాహ్ తఆలా అసఫలము, విఫలము చేయుగాక! ఆది నుండి దైవ సంస్థలతో ఇలాగే జరుగుతూ వచ్చినది. వ్యతిరేకతలను ఎదుర్కోవలసి వస్తుంది, ఇది కొనసాగుతూనే పోవును, ఇది జరుగుతూ వుంటుంది. అప్పుడే ప్రగతి జరుగును. నిదర్శనములు లేనందున హంసకు దిగుతారు. ఈ వ్యతిరేకతలతో అహ్మదీయులు భయపడరు, భయపడరు కూడ. ఇన్‌షాఅల్లాహ్. ఇదే విషయము విశ్వాస ప్రగతి, జమాఅత్ అభివృద్ధికి కారణమవుతుంది. ఈ విరోధము ఎల్లప్పుడు ఎరువు వలె పని చేస్తుంది. కాని ఈ వ్యతిరేకత వలన విరోధులు దుష్ఫలితమును ఎదుర్కొందురు. మానవ సహకార పేరున మనము ఇటువంటి వ్యక్తుల కొరకు కూడ దుఆ చేస్తాము. అల్లాహ్ తఆలా వారికి తెలివి తేటలు ప్రసాదించుగాక! వీరు తమ దుష్టాంతము కంటే ముందే అల్లాహ్ తఆలా ఆదేశములను పాటించి దుష్టాంతము నుండి తప్పించుకొందురు గాక! మన తప్పులు, పొరపాట్ల వలన అల్లాహ్ తఆలా మనందరి కొరకు నిర్ణయించిన ఆ బహుమానముల నుండి దూరముంచకూడదని కూడ తమ కొరకు దుఆ చేయవలెను. శత్రువుని ప్రతి నష్టము, ప్రయత్నము మన విశ్వాస ప్రగతి, మేలుకు కారణమగు గాక! మనలోని ప్రతి ఒక్కరు స్థిరత్వమును ప్రదర్శించువారగుదురు గాక! మన మంచి కోరికలు అల్లాహ్ తఆలా ఆస్థానములో ఆమోదస్థాయి పొందుగాక! తద్వారా మనము అల్లాహ్ తఆలా ప్రేమను పొందువారమగుదుము గాక! అల్లాహ్ తఆలా తమ సత్య లక్షణముల శరణములో ఆశ్రమందించుగాక! మనకు తెలిసినను తెలియకపోయినను అల్లాహ్ తఆలా తన సృష్టి యొక్క ప్రతి దుష్టత్వము నుండి మనందరిని రక్షించుగాక! ఆమీన్."

(ఖుత్బా జుమా: 11 ఆగస్టు 2006)

---

(24వ పేజీ తరువాత)

ఈ క్రమంలోనే ఇలాంటి కొన్ని హదీసులను ఇక్కడ ప్రస్తావించడం జరుగుతుంది. వీటిలో ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం జమాఅతుతో ముడిపడి ఉండడం ఎంత అవసరమో తెలిపారు.

● عَنِ ابْنِ عُمَرَ رَضِىَ اللهُ عَنْهُمَا قَالَ : سَمِعْتُ رَسُوْلَ اللهِ صَلَّى اللهُ عَلَيْهِ وَسَلَّمَ يَقُوْلُ : مَنْ خَلَعَ يَدًا مِنْ طَاعَةٍ لَقِىَ اللهَ يَوْمَ الْقِيَامَةِ وَلَا حُجَّةَ لَهُ ، وَمَنْ مَاتَ وَلَيْسَ فِىْ عُنُقِهِ بَيْعَةٌ مَاتَ مِيْتَةً جَاهِلِيَّةً ، وَفِىْ رِوَايَةٍ : مَنْ مَاتَ وَهُوَ مُفَارِقٌ لِلْجَمَاعَةِ فَإِنَّهُ يَمُوْتُ مِيْتَةً جَاهِلِيَّةً۔ (مسلم كتاب الْإِمَارَةِ بَابُ الْأَمْرِ بِلُزُوْمِ الْجَمَاعَةِ عِنْدَ ظُهُوْرِ الْفِتَنِ، بحوالہ حدیقۃ الصالحین مصنفہ مکرم مولانا ملک سیف الرحمٰن صاحب مرحوم حدیث نمبر 631)

హజ్రత్ ఇబ్నే ఉమర్ రజియల్లాహ్ అన్‌హుమా ఇలా ఉల్లేఖించారు. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం తెల్పుచుండగా నేను విన్నాను. ఎవరైతే అల్లాహ్ తాలా పట్ల విధేయతను చూపకుండా తన చేతిని వెనుకకు లాగుకుంటారో వారు అల్లాహ్ తాలా ముందు (ప్రళయ దినమున) ఎలాంటి ఆధారం, కారణం లేకుండానే (నిస్సహాయ స్థితిలో) నిలబడుతారు. ఏ వ్యక్తి అయితే ఆ కాలపు ఇమాం బైఅత్ చేయకుండా మృతి చెందుతాడో అతడు మూర్ఖత్వపు మరియు దుర్మార్గపు మరణంను పొందినవాడు అవుతాడు. మరొక కథనములో ఈ విధముగా గలదు. ఎవరైతే జమాఅతు నుండి దూరంగా ఉంటూ మరణిస్తారో, వర్తమాన ఇమాం బైఅత్ చేయకుండా, జమాఅతు తో దూరంగా ఉండడం ఈ రెండు నిజానికి ఒకటే విషయం క్రిందికి వస్తాయి.

● عَنِ ابْنِ عَبَّاسٍ رضی اللہ عنہ عَنِ النَّبِيِّ صَلَّى اللهُ عَلَيْهِ وَسَلَّمَ قَالَ : مَنْ رَاٰى مِنْ اَمِيْرِهٖ شَيْئًا يَكْرَهُهٗ فَلْيَصْبِرْ عَلَيْهِ فَإِنَّهٗ مَنْ فَارَقَ الْجَمَاعَةَ شِبْرًا فَيَمُوْتُ مِيْتَةً جَاهِلِيَّةً۔ (بخاری کتاب الْفِتَنِ بَابُ قَوْلِ النَّبِيِّ سَتَرَوْنَ بَعْدِيْ اُمُوْرًا، بحوالہ حدیقۃ الصالحین حدیث نمبر 632)

హజ్రత్ ఇబ్నే అబ్బాస్ రజియల్లాహ్ అన్‌హు ఇలా ఉల్లేఖించారు. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా తెలిపారు. ఏ వ్యక్తి అయితే తన నాయకుడు లేదా అమీర్‌లో తనకు నచ్చిని ఏదేని విషయాన్ని చూసినప్పుడు ఆ వ్యక్తి సహనంను పాటించవలెను. ఎందుకనగా ఏ వ్యక్తి అయితే జమాఅతు నుండి ఒక చేతిదూరం వెనుకడుగు వేసిన అతడు మూర్ఖత్వపు మరణాన్ని పొందినవాడు అవుతాడు.

(సమాప్తం)

EDITOR
SYED RASOOL NIYAZ
Mobile. :+91 9876332272
SUB EDITOR:
MUHAMMAD AKBAR
Mobile. :+91 9948692101
e-mail:
teluguweeklybadar@gmail.com

REGISTERED WITH THE REGISTERAR OF THE NEWS PAPERS FOR INDIA AT NO: PUNTEL/2016/68817

Weekly BADAR Qadian బదర్ తెలుగు వార పత్రిక

Qadian- 143516, Distt: Gurdaspur (Pb.) INDIA

POSTAL REG NO GDP-38/2026-2028. Vol. 11. Thursday, 07 - 14 MAY 2026, Issue No 19 - 20 .

ACT.MANAGER
ATHAR AHMAD SHAMIM
Mobile. : +91 98156 39670
e-mail managerbadrqnd@gmail.com
www.alislam.org/badr

ANNUAL SUBSCRIPTION:Rs.600/- (Per Issue: 12/- ) (WEIGHT: 20-50, grms / issue)

# అహ్మదియ్య ఖిలాఫత్‌ను గూర్చిన భవిష్యవాణుల విశ్లేషణలు.

మన ప్రియతమ నాయకులు సయ్యదినా హజ్రత్ ముహమ్మద్ ముస్తఫా సల్లల్లాహు అలైహి వసల్లం ఈ ముహమ్మదియ్య సమాజంలో చివరి కాలంలో ఇమాం మహ్ది మరియు మసీహ్ మౌవూద్ అవతరించెదరు అని భవిష్యవాణి చేశారు. హజ్రత్ మిర్జా గులాం అహ్మద్ ఖాదియాని అలైహిస్సలాం ఆఁ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం భవిష్యవాణుల ప్రకారం ఈ కాలపు సంఘసంస్కర్తను, మసీహ్ మరియు మహ్దిని తానే అని వాగ్దానం చేశారు. అంతేగాకా వారు చాయ ప్రవక్తగా కూడ వాగ్దానం చేశారు. ఈ క్రమంలోనే వారు (అ) ఇందులో నా ప్రమేయం ఏమియులేదు. ఇవన్నియు హజ్రత్ ముహమ్మద్ ముస్తఫా సల్లల్లాహు అలైహి వసల్లం వలనే లభించాయి అని తెలిపారు. చాయ ప్రవక్త అర్థమేమనగా, ఇందులో తనదంటూ ఏమియు ఉండదు. సర్వం అనుసరించబడే ప్రవక్తదేఉంటుంది.

మన అహ్మదియ్యేతర ముస్లిం సోదరులు కూడ హజ్రత్ ఈసా అలైహిస్సలాం ఆకాశం నుండి అవతరించినప్పుడు వారు కూడ ఒక చాయ ప్రవక్తగానే కొనసాగుతారు అని విశ్వసించుతారు. ఈ విధముగా చూసినచో ఒక చాయ ప్రవక్త అవతరించునని వారు కూడ నమ్ముచున్నట్లుగా మనకు తెలుస్తుంది. కాని సమస్య ఏమిటనగా ఖుర్ఆన్ మజీద్ మాత్రం అనేక చోట్ల వారు మృతి చెందారు అని ప్రకటిస్తుంది. కావున ఏ ఈసా అవతరించును అని భవిష్యవాణి చేయడమైనదో ఆ ఈసా నిజానికి ఈ సమాజంలో నుండి అవతరించవలసి యున్నది. కాని ఆ అవతరించు వ్యక్తి మసీహ్ నాస్రీ గుణగణాలతో అవతరించును కావున వారికి మసీహ్ అని నామకరణం చేయడమైనది. హజ్రత్ మిర్జా గులాం అహ్మద్ ఖాదియాని మసీహ్ మౌవూద్ మరియు మహ్దియే మౌవూద్ పరమపదించిన తరువాత 1908 నుండి అహ్మదియ్య జమాఅత్‌లో ఖిలాఫత్ వ్యవస్థ ప్రారంభమైనది. ఈ ఖిలాఫత్ ను గూర్చి కూడ ఆఁ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ముందు నుండే భవిష్యవాణి చేశారు. ఈ క్రమంలోనే ఒక పెద్ద కథనములో ఆఁ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇస్లాం యొక్క వివిధ దశలను గూర్చి ప్రస్తావించిన తరువాత సుమ్మ తకూను ఖిలాఫతున్ అలా మిన్‌హాజిన్నుబువ్వతి అని తెలిపారు. అనగా మరల ప్రవక్తుత్వ విధానంలో ఖిలాఫత్ వ్యవస్థ కొనసాగుతుంది. ఆ తరువాత హుజూర్ (స) మౌనం వహించారు. ఆ తరువాత మరెలాంటి కాలంను గూర్చి ప్రస్తావించలేదు. దీని ద్వారా తెలియున దేమనగా ఈ ప్రవక్తుత్వ విధానంలో కొనసాగునట్టి ఖిలాఫత్ వ్యవస్థ ప్రళయ దినము వరకు కొనసాగుతుంది. మొత్తానికి అహ్మదియ్య జమాఅతులో ఈ ఖిలాఫత్ 115 సంవత్సరాల నుండి కొనసాగుచున్నది. ఈ ఖిలాఫతు యొక్క సత్య నిదర్శనం కోసం ఈ ఒక్క ఆధారం సరిపోతుంది. అనగా ముసల్మానుల ఖిలాఫత్ అంతరించిపోయింది. ముసల్మానులలో ఖలీఫాగా కొనసాగాలనుకున్న వారు అంతరించి పోయారు. కాని నిజమైన ఖిలాఫత్ 115 సంవత్సరాలుగా ఎలాంటి విభేదాలు లేకుండా సుస్థిరముగా కొనసాగుతూనే ఉన్నది. ఈ వైభవం రోజు రోజుకు అభివృద్ధి చెందుతూనే ఉన్నది. దీనిని అంతమొందించాలని భావించిన వారే అంతమైపోయారు. కాని దీనిని అంతం చేయలేక పోయారు. భవిష్యత్తులో కూడ అంతం కాదు.

అల్లాహ్ తాలా అన్నూర్ అధ్యాయంలో ముహమ్మదియ్య సమాజంలో ఖిలాఫత్ వ్యవస్థ స్థాపించబడును అని వాగ్దానం చేశాడు. ఈ క్రమంలోనే అల్లాహ్ ఇలా తెల్పినాడు.

وَعَدَ اللّٰهُ الَّذِيْنَ اٰمَنُوْا مِنْكُمْ وَعَمِلُوا الصّٰلِحٰتِ لَيَسْتَخْلِفَنَّهُمْ فِي الْاَرْضِ كَمَا اسْتَخْلَفَ الَّذِيْنَ مِنْ قَبْلِهِمْ ۠ وَلَيُمَكِّنَنَّ لَهُمْ دِيْنَهُمُ الَّذِي ارْتَضٰى لَهُمْ وَلَيُبَدِّلَنَّهُمْ مِّنْۢ بَعْدِ خَوْفِهِمْ اَمْنًا ۭ يَعْبُدُوْنَنِيْ لَا يُشْرِكُوْنَ بِيْ شَيْـًٔا ۭ وَمَنْ كَفَرَ بَعْدَ ذٰلِكَ فَاُولٰۗىِٕكَ هُمُ الْفٰسِقُوْنَ ۝

అనువాదం: మీలో విశ్వాసము అవలంభించి, సత్కార్యములు చేయువారితో అల్లాహ్ ఇట్లు ధృడ వాగ్దానము చేసి యున్నాడు. వారికి పూర్వమున్న వారిలో నుండి ఉత్తరాధికారులుగా (ఖలీఫా) చేసినట్లు వారిని తప్పక భూమిపై అతడు ఉత్తరాధికారులుగా చేయును. వారి కొరకు అల్లాహ్ వారి ధర్మముగా ఎన్నుకొని దానిని తప్పక వైభవము నొసంగెను. వారి భయస్థితి తరువాత తప్పక వారిని శాంతియుత స్థితిలో మార్చి వేయును. వారు నన్ను ఆరాధింతురు. నాతో ఎవడిని భాగస్వామిగా చేయరు. దీని తరువాత కూడ ఎవడేని కృతఘ్నత తెలిపినచో వీరే అవిధేయత తెలుపువారు. (అన్నూర్ :56)

ఇక్కడ మిన్‌హుం అనే పదానికి అనుచర వర్గమే అని ఎవరుకూడ భావించ కూడదు. వారిలో వాగ్దానం మేరకు ఖిలాఫత్ స్థాపించబడింది. వాస్తవమేమనగా అనుచర వర్గాన్ని ఆధారం చేసుకొని మొత్తం ముహమ్మదియ్య సమాజాన్ని ఉద్దేశించడమైనది. ముహమ్మదియ్య సమాజంలో శాశ్వితమైన ఖిలాఫత్ కొనసాగు వాగ్దానం గలదు. కావున అతడు తన వాగ్దానం ప్రకారం ముహ్మదియ్య సమాజంలో శాశ్విత ఖిలాఫత్‌ను స్థాపించాడు. పైన తెల్పిన విధముగానే. అల్ హందు లిల్లాహ్ అలా జాలిక్. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇలా తెలిపారు.

" మిన్‌కుం అనే పదంను అభివర్ణిస్తూ, ఇందులో అనుచరులను ఉద్దేశించడం జరిగింది కావున ఈ ఖిలాఫత్ వ్యవస్థ కూడ అనుచరుల వరకే పరిమితం అని వాదించడం మూర్ఖత్వం అనబడుతుంది. ఒకవేళ ఈ విధముగానే ఖుర్ఆన్‌ను విశ్లేషించు కుంటూ వెళ్ళినచో యూదులను మించి అడుగులు వేసినవారగుదురు. ఇక్కడ గమనించవలసిన విషయమేమనగా, మిన్‌కుం అనే పదం ఖుర్ఆన్ కరీంలో సుమారు 82 చోట్ల వచ్చింది. ఒకటి రెండు చోట్ల ఏదో ప్రత్యేకతగా ప్రస్తావించిన దానిని మినహాయించినచో, మిగిలిన చోట్ల మిన్‌కుం అనే పద ప్రస్తావన యొక్క అర్థం ప్రళయ కాలం వరకు వచ్చునట్టి ముసల్మానులను ఉద్దేశించి అని స్పష్టముగా తెలుస్తుంది. "

(షహాదతుల్ ఖుర్ఆన్, రూహాని ఖజాయిన్ సంపుటి 6, పుట 331)

ముహ్మదియ్య సమాజంలో శాశ్విత ఖిలాఫత్‌ను గూర్చి శుభవార్తను అందిస్తూ హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇలా తెలిపారు:

" ఏ మానవునికి కూడ శాశ్వితమైన జీవితం లేదు కావున, ప్రపంచం మొత్తం మీద అత్యున్నత మరియు ప్రాధాన్యత కల్గినటు వంటి ఉనికి ఉన్న ప్రవక్తలకు ప్రతిచాయ రూపంలో ప్రళయదినం వరకు పరంపరను కొనసాగించాలని అల్లాహ్ తాలా సంకల్పించాడు. కావున ఈ ఉద్దేశంతోనే అల్లాహ్ తాలా ఖిలాఫత్‌ను ఎంచుకున్నాడు. తద్వారా ప్రపంచం ఎన్నడు, ఏ కాలంలో కూడ ప్రవక్తుత్వ శుభముల నుండి దూరం ఉండకూడదని భావించాడు. కావున ఎవరైతే ఖిలాఫత్‌ను 30 సంవత్సరాల వరకు పరిమితముగా భావిస్తారో వారు తమ అజ్ఞానం వలన ఖిలాఫత్ స్థాపన యొక్క ముఖ్యోద్దేశాన్ని అర్థం చేసుకోలేక పోతున్నారు. రసూలే కరీం సల్లల్లాహు అలైహి వసల్లం పరమపదించిన తరువాత కేవలం 30 సంవత్సరాల వరకే ప్రవక్తుత్వ శుభములను ఖలీఫాల రూపంలో తప్పకుండా కొనసాగించాలని, ఆ తరువాత ప్రపంచం నాశనమైనా కూడ కాని, తనకు ఏమి పట్టనట్లు ఉండాలని అల్లాహ్ ఏనాడు సంకల్పించుకోలేదు. ఈ విషయాన్ని కూడ వారు గమణించలేక పోతున్నారు. "

(షహాదతుల్ ఖుర్ఆన్ , రూహాని ఖజాయిన్ సంపుటి 6, పుట 353)

పైన తెల్పినట్లుగా అహ్మదియ్య జమాఅతులో గత 115 సంవత్సరాలుగా ఖిలాఫత్ వ్వయస్థ కొనసాగుతుంది. ఈ ఖిలాఫత్‌తోనే, ఈ జమాఅత్‌తోనే ముడి పడి యుండాలని ఆఁ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గట్టిగా చెప్పారు. దీని నుండి దూరంగా ఉండడం మూర్ఖత్వపు మరణం పొందడమే అవుతుంది.

(2వ పేజీ తరువాత) రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ముసల్మానులను ఒక జమాఅతుతో ముడి పడి యుంటూ జీవనాన్ని కొనసాగించండి అని గట్టిగా చెప్పినటువంటి అహదీసులన్నింటిని వారు ఆలోచించాలి. నేడు ప్రపంచంలో జమాఅతుగా పేర్కొనబడునట్లుగా కేవలం ఒకే ఒక జమాఅతు గలదు. అది కూడ అహ్మదియ్య జమాఅతు ఒక్కటే. కావున ముసల్మానులు ఈ జమాఅతుతో ముడిపడి ఉండవలసింది. జమాఅతు నుండి వేరుగా జీవినం కొనసాగించు, ఎలాంటి పర్యవేక్షకుడు లేని, ఎల్లప్పుడు భయాందోళనలో ఉండునట్టి మందల వలే ముసల్మానులు ఉండకూడదు. (23వ పేజిలో చదువుము)

Printed & Published by: Jameel Ahmed Nasir on behalf of Nigran Board of Badar. Name of Owner: Nigran Board of Badar. And printed at Fazle-Umar Printing Press. Harchowal Road, Qadian, Distt. Gurdaspur-143516, Punjab. And published at office of Weekly Badar Mohallah - Ahmadiyya, Qadian Distt. Gsp-143516, Punjab. India. Editor:Syed Rasool Niyaz